ఈనాడు కడప

ఆదివారం 20 ఆగస్టు 2017 16 పేజీలు

వైద్యుడిపై హత్యాయత్నం కేసు

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వాసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ లక్ష్మీప్రసాద్‌పై హెచ్ఐవీ రక్తం కలిగిన సూదితో దాడి చేసిన వైద్యుడు డేవిడ్‌రాజుపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. శుక్రవారం ఆసుపత్రిలో పర్యవేక్షకుడిపై హెచ్ఐవీ సూదితో దాడికి పాల్పడిన ఘటనను ఆసుపత్రి ఔటుపోస్టు పోలీసులు సుమోటోగా స్వీకరించారు. వారి ఫిర్యాదు మేరకు వైద్యుడిపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు పట్టణ సి.ఐ. సదాశివయ్య తెలిపారు.

పక్కా ప్రగతి పడక



పునాదుల్లోనే ఇల్లు



నగదురాలే.. పునాది పడలే..

ముందుకు సాగని ఇంటి నిర్మాణాలు

లబ్ధిదారుల ఎంపికలోనూ అలసత్వం

ఉపాధి బిల్లులందక ఎదురుచూపులు

ఇదీ ఎన్టీఆర్ గృహ పథకం తీరు

న్యూస్‌టుడే- ఒంటిమిట్ట : నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వడివడిగా ముందడుగు వేశాయి. అర్హులైన వారికి మంజూరు చేస్తామని మన పాలకులు ఘనంగా ప్రకటించారు. పేదల ఇంటికల నెరవేర్చాలనే సదాశయంతో అనుమతిచ్చారు. క్షేత్రస్థాయిలో ప్రగతి చూస్తే పక్కాగా పడకేసింది. లబ్ధిదారుల ఎంపిక జాప్యం జరిగింది. నిర్మాణ పనులు చేపట్టినా బిల్లులు సకాలంలో అందట్లేదు. రోజుల తరబడి ఎదురుచూడాల్సి వస్తుంది. దాంతో చాలా చోట్ల పునాది దశ దాటలేదు. కొందరైతే మీ ఇల్లు మాకొద్దు బాబోయ్ అంటూ వెనకడుగు వేస్తున్నారు. చేసేదేమీలేక

- మిగతా 7లో



అద్దె ఇంట్లో ఉంటున్నాం. చేనేత మగ్గం కదిలితేనే పూటగడిచేది. ఎన్నోసార్లు పక్కాగృహం కావాలని దరఖాస్తు చేశాం. నిరుడు మంజూరు చేశారు. చాలా ఏళ్ల తర్వాత ఇవ్వడంతో పనులకు శ్రీకారం చుట్టాం. గోడల దశకు వచ్చాయి. ఈ పాటికే రూ.57 వేలు బిల్లు రావాలి. మాకైతే రూ.15 వేల లోపే ఇచ్చారు. మిగతా డబ్బులు ఎప్పుడిస్తారని అడిగితే నిధులు రాగానే ఇస్తామని అధికారులు చెబుతున్నారు. సకాలంలో బిల్లులివ్వకపోతే ఎట్లా. ప్రభుత్వం స్పందించి ఉపాధి ద్వారా బిల్లులను వెంటనే చెల్లించాలి.

-ఇదీ ఒంటిమిట్ట మండలం కొండ మాచుపల్లికి చెందిన భీమిశెట్టి రంగమ్మ ఆక్రోశం



అయ్యా! మాకు సొంతిల్లు లేదు. నెలకు రూ.800 బాడుగ కట్టాలి. పక్కాగృహం మంజూరు చేయడంతో పనులను ప్రారంభించాం. పైకప్పు వేశాం. గృహ నిర్మాణ శాఖ నుంచి రూ.80 వేలు వచ్చింది. ఉపాధి నుంచి రూ.45,432 రావాలి. ఎన్నడిస్తారో అర్థం కావట్లేదు. చేతిలో డబ్బుల్లేక అల్లాడిపోతున్నాం. అప్పు తీసుకొచ్చి కట్టాం. రూకల్లేక పూతలు వేయలేదు. కిటికీలు, తలుపులు పెట్టలేదు. కరెంటు పని ఆగిపోయింది. చప్పట వేయలేదయ్యా. బిల్లుల కోసం నిరీక్షణ చేస్తున్నాం.

-ఇదీ కొత్తమాధవరం శ్రీరామదాసు శ్రీదేవి ఆవేదన

ఇంట్లో విద్యుత్తు దీపం వెలిగింది ఇంటి దీపం ఆరింది

అనూహ్య ప్రమాదాలు కొన్నిసార్లు ప్రాణాలను బలి తీసుకుంటాయి. అలాంటిదే ఈ సంఘటన. సొంతింటి కల నెరవేర్చుకున్న ఓ వృద్ధురాలు ఆ ఇంటికి విద్యుత్తు మీటరు కోసం దరఖాస్తు చేసుకున్నారు. కనెక్షన్ ఇవ్వడానికి వచ్చిన లైన్‌మెన్ స్తంభం ఎక్కి కనెక్షన్ ఇస్తుండగా విద్యుదాఘాతం జరిగి కింద కూర్చున్న వృద్ధురాలిపై పడారు. దీంతో ఆమె అక్కడికక్కడే కన్నుమూశారు. ఇంట్లో దీపం వెలిగినా ఇంటి దీపం ఆరిందని బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. ఈ విషాదకర సంఘటన కడప అక్కాయపల్లెలో శనివారం రాత్రి జరిగింది.

- వివరాలు 7లో



ప్రమాదం జరిగింది ఈ స్తంభం వద్దే..

సహకార వ్యాపారం ఢమాల్

- కోట్ల రూపాయల నుంచి లక్షల్లోకి క్రయవిక్రయాలు
- జిల్లాలో వనరులున్నా దృష్టి సారించని వైనం

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే : జిల్లా సహకార సంఘాలు వ్యాపారంలో వెనుకపడిపోయాయి. అలాగని డీసీఎంఎస్ ఈ ఏడాది చేసిన వ్యాపారం రూఢీ చేస్తోంది. ఏటా ఎరువుల వ్యాపారం ద్వారా కోట్లాది రూపాయల వ్యాపారం చేసే సంఘాలు ఈ ఏడాది కేవలం లక్షలకే పరిమితమైంది. జిల్లాలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో శాశ్వత, కాలానుగుణంగా నడిచే వ్యాపార కేంద్రాలు ఉన్నాయి. అందులో శాశ్వత పరిధిలోకి వచ్చేవి ఎరువుల విక్రయ కేంద్రాలు 25 ఉన్నాయి. కాలానుగుణంగా (సీజనల్) కింద నడిచే విత్తన కేంద్రాలు 28 ఉన్నాయి. వీటికి డీసీఎంఎస్ ఎరువులు, విత్తనాలను ఇస్తుంటుంది. వాటిని రైతు వినిమయ కేంద్రాలుగా పిలిచే వ్యాపార కేంద్రాలు విక్రయిస్తుంటాయి. ఇది కొన్నేళ్లుగా జరుగుతున్న విధానం. ఎరువులను మార్క్‌ఫెడ్, ఇతర సంస్థల నుంచి డీసీఎంఎస్ తీసుకుని రైతు వినిమయ కేంద్రాలకు సరఫరా చేస్తుంటుంది. అక్కడి వారు రైతులకు ఇస్తుంటారు. విత్తనాలను కూడా ప్రభుత్వం నుంచి తీసుకుని కేంద్రాలకు ఇస్తుంటారు. ఇలా ఏటా చేస్తుంటారు. ఆ కేంద్రాల నుంచి డీసీఎంఎస్ నుంచి సెక్యూరిటీ డిపాజిట్ కింద సంబంధిత మొత్తానికి

- మిగతా 7లో



పరివర్తన వైపు.. కన్నీటి చూపు!

మట్కా నుంచి మార్పునకు పోలీసుల కృషి * కడపలో బాధ్యులు.. బాధితులతో భేటీ

మట్కాతో కూలిన కాపురాలు ఒకవైపు.. అందుకు బాధ్యులైన జూదం నిర్వాహకులు ఒకవైపు.. అందరిదీ ఒక్కటే ఆవేదన. కదిలిస్తే కన్నీళ్లు.. మార్పునకు సుముఖమని ప్రకటన.. కడప జడ్పీ సమావేశ మందిరంలో జిల్లా పోలీసులు నిర్వహించిన 'పరివర్తన' సమావేశం ఇందుకు వేదికైంది. ఎస్పీ బాబూజీ ఆలోచనల మేరకు నిర్వహించిన సదస్సులో కలెక్టరు బాబూరావు, జిల్లా జడ్జి శ్రీనివాస్ పాల్గొన్నారు. మట్కా మహమ్మారిని జిల్లా నుంచి తరిమికొట్టాలని కోరారు.

వివరాలు 11లో

'పరివర్తన' ప్రారంభోత్సవంలో జిల్లా జడ్జి శ్రీనివాస్, కలెక్టర్ బాబూరావు, ఎస్పీ బాబూజీ

16లో





గండి.. అంజన్న సన్నిధిలో ఎటుచూసినా జనమేనండి : శ్రావణమాసం చివరి శనివారం సందర్భంగా ఆలయం ముంగిట, క్యూల్లో భక్తుల కిటకిట

డెంగీ లక్షణాలతో బాలిక మృతి



మృతిచెందిన బాలిక మాధవిలత


పెద్దపసుపుల(పెద్దముడియం), న్యూస్‌టుడే: మండల పరిధిలోని పెద్దపసుపుల గ్రామానికి చెందిన ఏర్వ మాధవి లత(16) శనివారం డెంగీ లక్షణాలతో మృతి చెందింది. కుటుంబ సభ్యుల వివరాల మేరకు... బాలిక సోమవారం జమ్మలమడుగులోని కళాశాలకు వెళ్లివచ్చి ఆరోగ్యం బాగాలేదని తల్లిదండ్రులకు చెప్పింది. రాత్రి జ్వరం, తలనొప్పి, విరేచనాలు అవగా మంగళ, బుధవారాల్లో గ్రామంలోని స్థానిక వైద్యునిచే వైద్యం చేయించారు. రెండు రోజులు వైద్యం చేసినా, జ్వరం తగ్గకపోవడంతో జమ్మలమడుగుకు తీసుకుపోవల్సిందిగా సూచించారు. గురువారం పట్టణంలోని ఓ ప్రముఖ ఆస్పత్రికి తీసుకెళ్లగా అక్కడి వైద్యులు పలు రకాల పరీక్షలు చేశారు. బాలికకు కణాలు, రక్తపోటు తక్కువగా ఉందని, డెంగీవ్యాధి లక్షణాలు సోకగా మెరుగైన వైద్యం కోసం వెంటనే కర్నూలుకు తీసుకుపొమ్మని సూచించారు. రాత్రి బాలికను కర్నూలులోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకుపోగా అక్కడి వైద్యులు శుక్రవారం పలు పరీక్షలు చేసి, డెంగీ జ్వరం సోకిందని పరిస్థితి విషమంగా ఉందని చికిత్సలు నిర్వహించారు. జ్వరం తీవ్రం కావడం, రక్తపోటు, నాడి తీవ్రత తగ్గిపోయి శనివారం తెల్లవారుజామున మృతి చెందినట్లు వైద్యులు తెలిపారని కుటుంబ సభ్యులు చెప్పారు. వెంకట్రామిరెడ్డి, లక్ష్మీదేవికి ఏకైక కుమార్తె కావడంతో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. డెంగీ లక్షణాలతో మృతి చెందిన విషయం తెలుసుకున్న మేడిదిన్నె వైద్య సిబ్బంది బాలిక, ఆస్పత్రి పత్రాలను పరిశీలించారు.

విద్యార్థుల సంతాపం

బాలిక జమ్మలమడుగులోని సాయి పరమేశ్వర జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతుండగా శుక్రవారం ద్వితీయ సంవత్సర విద్యార్థులు వారికి స్వాగత కార్యక్రమం ఏర్పాటు చేశారు. స్వాగత కార్యక్రమంలో లీనమై ఉండగా మాధవిలత మృతిచెందిన విషయం తెలియడంతో కార్యక్రమాన్ని రద్దుచేసుకుని గ్రామానికి వచ్చి కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు శ్రద్ధాంజలి ఘటించారు.

రాష్ట్రంలో భాజపాను బలోపేతం చేయాలి

భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్‌రెడ్డి



మాట్లాడుతున్న భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్‌రెడ్డి

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : పేద ప్రజల సంక్షేమం కోసం ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని.. ఈ పథకాలను ప్రజలకు సక్రమంగా అందేలా చూడాల్సిన బాధ్యత భాజపా నాయకులపై ఉందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక భాజపా కార్యాలయంలో శనివారం ఉదయం భాజపా పథాధికారుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్‌రెడ్డి మాట్లాడుతూ... దేశంలో భాజపాకు తిరుగులేదన్నారు. అయితే దక్షణాదిన కొన్ని రాష్ట్రాల్లో భాజపాను బలోపేతం చేయాల్సి ఉందన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ప్రధాని మోదీ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ప్రత్యేక నిధులను అందిస్తూ రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ఈ నెల 28 నుంచి 30వ తేదీ వరకు భాజపా జాతీయ అధ్యక్షుడు అమీత్‌షా పర్యటన విజయవాడలో ఉంటుందన్నారు. ఈ పర్యటనను భాజపా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో దిగ్విజయం చేయాలని కోరారు. భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కపిలేశ్వరయ్య మాట్లాడుతూ.. జిల్లాలో భాజపాను బలోపేతం చేయాలని సూచించారు. అందులో భాగంగా పోలింగ్ బూత్ కమిటీలను వేగిరంగా పూర్తి చేయాలన్నారు. అలాగే భాజపా అనుబంధ సంఘాలను ఏర్పాటు చేసి భాజపాను బలోపేతం చేయాలన్నారు. భాజపా జిల్లా అధ్యక్షుడు శ్రీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో 2600 పోలింగ్ బూత్ కమిటీలున్నాయని... ఇప్పటి వరకు 1700 పోలింగ్ బూత్ కమిటీలను పూర్తిచేశామని చెప్పారు. మిగిలిన వాటిని కూడా వేగంగా పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో భాజపా నాయకులు సింగారెడ్డి రామచంద్రారెడ్డి, నాగోతు రమేష్, చలమారెడ్డి, అల్లపురెడ్డి హరినాథ్‌రెడ్డి, మద్దినేతి రామసుబ్బయ్య, శశిభూషణ్‌రెడ్డి, భవానిరెడ్డి, పట్నం ఎరికలప్ప, లక్ష్మణ్‌రావు పాల్గొన్నారు.

అమిత్‌షా పర్యటనను విజయవంతం చేయాలి : భాజపా జిల్లా కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం భాజపా ఓబీసీ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశం భాజపా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దుర్గం దస్తగిరి ఆధ్వర్యంలో చేపట్టారు. కార్యక్రమానికి భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్‌రెడ్డి, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కపిలేశ్వరయ్య, భాజపా జిల్లా అధ్యక్షుడు శ్రీనాథ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 28 నుంచి 30వ తేదీ వరకు విజయవాడలో జరిగే అమీత్‌షా పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ఓబీసీలు పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు. ఓబీసీల కోసం రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

దాడి చేసిన వైద్యుడు మాకొద్దు

వైద్యులు, సిబ్బంది తీర్మానం

ప్రొద్దుటూరు(పెద్దాసుపత్రి), న్యూస్‌టుడే: ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ లక్ష్మీప్రసాద్‌పై హెచ్ఐవీ రక్తం సూదితో దాడి చేసిన వైద్యుడు డేవిడ్‌రాజు మాకొద్దని ఎప్పుడైనా భయాందోళన సృష్టించే అవకాశముందని ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం జిల్లా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది సమావేశమై కమిషనర్‌కు ఫిర్యాదు చేయడానికి నిర్ణయించారు. భయం భయంగా విధులు నిర్వహించాలంటే తమతో కాదని, ఎప్పుడు ఎక్కడికి వచ్చి ఎవరిపై దాడి చేస్తారోనని వైద్యులు, వైద్య సిబ్బంది ఫిర్యాదు చేయడానికి సిద్ధమయ్యారని వైద్యుడు ఒకరు తెలిపారు. డీసీహెచ్‌ఎస్ దీర్ఘకాలిక సెలవులో వెళ్లాలని ఆదేశించినా వైద్యుడు డేవిడ్‌రాజు మళ్లీ ఆసుపత్రికి రావడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆందోళన చెందుతున్నట్లు చెప్పారు. శుక్రవారం పర్యవేక్షకుడిపై దాడి చేసిన అనంతరం మరో ఇద్దరు వైద్యులపై దాడి చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని డేవిడ్‌రాజు బహిరంగంగా అన్నారని, దీని కారణంగా తాము విధులు నిర్వహించలేకున్నామన్నారు. దాడి చేసిన వైద్యుడు మళ్లీ ఆసుపత్రికి రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని సిబ్బంది తెలిపారు. ఎప్పటికీ జిల్లా ఆసుపత్రికి రాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రభుత్వానికి అప్పజెప్పాలని లిఖిత పూర్వకంగా కోరుతామని వైద్యులు పేర్కొన్నారు. పర్యవేక్షణాధికారి మరో వైద్యుడిపై ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్లే తాను భయపెట్టేందుకు మాత్రమే దాడి చేశానని వైద్యుడు డేవిడ్‌రాజు డీసీహెచ్‌ఎస్ జయరాజన్‌తో చెప్పినా జరిగిన ఘటన మాత్రం ఆసుపత్రిలో భయానక వాతావరణం సృష్టించిందని అలాంటి వైద్యుడు మాకొద్దని ఏకగ్రీవ తీర్మాణం చేసినట్లు వైద్యులు తెలిపారు. ఈ మేరకు త్వరలో వైద్య విధాన పరిషత్ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తామని చెప్పారు.

భూ ఆక్రమణలపై రెండు వారాల్లో సమగ్ర నివేదిక

అయిదు బృందాలతో విచారణ : ఆర్డీవో వీరబ్రహ్మం

స్పందనకు వందనం



తహసీల్దారు శ్రీనివాసరెడ్డితో మాట్లాడుతున్న ఆర్డీవో వీరబ్రహ్మం.. రికార్డులను పరిశీలిస్తున్న ప్రత్యేక బృందాలు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : మండల పరిధిలో జౌకులపల్లి భూ ఆక్రమణలపై రెండు వారాల్లో సమగ్ర నివేదికను రూపొందిస్తామని రాజంపేట ఆర్డీవో వి.వీరబ్రహ్మం తెలిపారు. ఒంటిమిట్ట తహసీల్దారు కార్యాలయంలో శనివారం ప్రత్యేక బృందాల అధికారులు చేపట్టిన రికార్డుల పరిశీలన తీరును ఆయన పర్యవేక్షించారు. తహసీల్దారు పి.శ్రీనివాసరెడ్డితో చర్చించారు. భూ మాయపై 'ఈనాడు'లో ప్రచురితమైన వరుస కథనాపై కలెక్టరు స్పందించారు. ఈ మేరకు నిజాలను వెలుగులోకి తీసుకొచ్చి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే అటవీ, రాబడి శాఖలు వేర్వేరుగా బృందాల నియమించి క్షేత్రస్థాయిలో ఏం జరిగిందో తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నాయి. ఇందులో భాగంగా రెవెన్యూ శాఖ వారు అయిదు మండలాల నుంచి ఇక్కడికి అధికారులను పిలిపించి విధుల్లో నియమించారు. వారు దస్త్రాలను ఎలా పరిశీలిస్తున్నారో తనిఖీ చేసేందుకు ఆర్డీవో ఒంటిమిట్టకు వచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు భూ కబ్జాలపై క్షేత్రస్థాయిలో సమగ్రంగా శోధిస్తామని తెలిపారు. సమాచారాన్ని సమగ్రంగా సేకరించిన తరువాత క్షేత్రస్థాయిలో పరిశీలన చేపడతామన్నారు. డీకేటీ పట్టాలు, అటవీ భూముల్లో ఆక్రమణలను జరిగినట్లు ఇప్పటికే గుర్తించినట్లు చెప్పారు. వీరందరికీ గతంలో నిబంధనల ప్రకారం భూములను కేటాయించారా, అనధికారికంగా పత్రాలు పొందారా అన్నది సర్వే నంబరు వారీగా లోతుగా పరిశీలన చేయనున్నట్లు వివరించారు. రాబడిశాఖ చట్టాలు, నిబంధనలు ఉల్లంఘించి ఆక్రమణలు జరిగినట్లు తేలితే చట్ట ప్రకారం స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. ఇందులో ఎవరున్నా వెనకడుగు వేయమని చెప్పారు. త్వరలో డీకేటీ లబ్ధిదారుల నుంచి భూ ఆధారిత పత్రాలను సేకరిస్తామన్నారు. ప్రభుత్వ భూమి సెంటు దురాక్రమణ జరిగినా తమ ఆధీనంలోకి తీసుకుంటామన్నారు.


నిజాయతీ చాటుకున్న పారిశుద్ధ్య కార్మికులు



డబ్బు తిరిగి అందజేస్తున్న లలిత దంపతులు

కడప నగరపాలిక, న్యూస్‌టుడే: రహదారి పక్కన వంద రూపాయలు దొరికితే జేబులో పెట్టుకుని వెళ్లే ఈ రోజుల్లో అక్షరాల ఇరవై మూడు వేల రూపాయలు దొరికితే ఆ నగదును తిరిగి యజమానికి అప్పగించి తమ నిజాయతీని చాటుకున్నారు కడప నగరపాలక సంస్థ పారిశుద్ధ్య కార్మికులు. నగరానికి చెందిన లలిత దంపతులు 34వ డివిజన్ కుమ్మరికుంటలో ఇంటింటికీ తిరిగి చెత్తసేకరణ చేసే రిక్షా కార్మికులుగా పనిచేస్తున్నారు. రోజూలాగే గురువారం ఇంటింటి చెత్త సేకరణ చేసి చెత్త ట్రాక్టరులో వేయడానికి తిరిగి రాగా అందులో ఒక హ్యాండ్ బ్యాగులో రూ.23,500 విలువ చేసే నగదు ఉన్నట్లు గమనించారు. ఈ విషయాన్ని శానిటరీ మేస్త్రీకి సమాచారం అందించారు. ఆ డబ్బు ఎవరిది అని విచారణ చేయగా స్థానికంగా ఉండే సయ్యద్ సలీమ్ ఆ డబ్బును పోగొట్టుకున్నట్టు తెలిసింది. నగదు ఆ వ్యక్తిదే అని నిర్ధారణ చేసుకున్న అనంతరం శనివారం కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డి సమక్షంలో ఆ నగదును తిరిగి యజమానికి అప్పగించారు. ఈ సందర్భంగా కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇంటింటికీ తిరిగి చెత్త సేకరణ చేసి వారు ఇచ్చే పది, ఇరవై రూపాయలతో పొట్ట పోసుకునే రిక్షా కార్మికులు ఇంత పెద్ద మొత్తం దొరికినప్పటికీ తమకు చెందని డబ్బును తిరిగి అప్పగించడం గొప్ప విషయం అన్నారు. లలిత దంపతులు నిజాయతీ అధికారులందరికి ఆదర్శనీయం అన్నారు. కార్యక్రమంలో నగరపాలిక ఆరోగ్యాధికారి వినోద్‌కుమార్, యూనియన్ నాయకులు సుంకర రవి, కంచుపాటి శ్రీరామ్, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

సెన్సార్ షిప్ బోర్డు మెంబరుగా మధుసూదన్‌బాబు



వైఎంఆర్ కాలనీ(ప్రొద్దుటూరు), న్యూస్‌టుడే: సెంట్రల్ బోర్డు ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేట్ అడ్వైజరీ కౌన్సిల్ ప్యానెల్ మెంబరుగా ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన డాక్టరు పంజగల మధుసూదన్‌బాబు ఎంపికయ్యారు. ఈ మేరకు సీబీఎఫ్‌సీ నుంచి ఆయనకు నియామక ఉత్తర్వులు అందాయి. ప్రస్తుతం ఆయన రాయలసీమ వ్యాయామ విద్య కళాశాలలో సీనియర్ అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. నియామకాన్ని భారత రాజ పత్రం సెక్షన్-2లో నమోదు చేయనున్నారు. ప్రస్తుత భారత ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు కేంద్ర సమచార, ప్రసారశాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఆయన పేరును ఈ పదవికి సిఫార్సు చేశారని మధుసూదన్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, ఆర్‌సీపీఈ కళాశాల ఛైర్మన్ డాక్టర్ ఎంవీ రమణారెడ్డి, కళాశాల కార్యదర్శి చాపాటి రామసుధాకర్ రెడ్డి, ప్రధానాచార్యులు గోపాల్‌రెడ్డిలు ఆయన్ను అభినందించారు.

ఇరువర్గాల ఘర్షణ

తండ్రి, కొడుకులకు తీవ్ర గాయాలు

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటి మండలం వరిగ పాపిరెడ్డిగారిపల్లిలో భూ తగాదాపై ఇరువర్గాల మధ్య శనివారం జరిగిన ఘర్షణలో తండ్రీ కొడుకులు తీవ్రంగా గాయపడ్డారు. గ్రామానికి చెందిన ఆంజనేయులు(50), వీరాంజనేయులు(25) అనే తండ్రి కొడుకులు పొలంలో గట్లు వేసుకున్న సమయంలో అదే గ్రామానికి చెందిన రామచంద్రలతో పాటు మరికొందరు దాడికి దిగడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘర్షణలో ఆంజనేయులు తలపై తీవ్ర గాయం కాగా, కుమారుడు వీరాంజనేయులుకు స్వల్ప గాయమైంది. స్థానికులు క్షతగాత్రులను రాయచోటి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘర్షణపై ఇరువర్గాలను విచారించి కేసు నమోదు చేస్తామని ఎస్.ఐ మహేష్‌బాబు పేర్కొన్నారు.



ఘర్షణలో తీవ్రంగా గాయపడిన ఆంజనేయులు, వీరాంజనేయులు(తండ్రీకొడుకులు)


దోమ కాటు ఏటా రోగాల పోటు

జిల్లా వాసులను వణికిస్తున్న కీటకం

నేడు అంతర్జాతీయ దోమల దినం

'దోమ... మిల్లీ గ్రామ్ బరువు కూడా లేని ఈ కీటకం వాలితే పచ్చటి పల్లెలు వణికిపోతాయి. అటవీ ప్రాంతాల్లోని ప్రజలు జ్వరాలతో మంచం ఎక్కాల్సిందే. దోమల దండును అడ్డుకోవటానికి ఏకంగా ప్రభుత్వాలు దోమల దండయాత్రను చేయించాల్సి వస్తోంది. ప్రజలు.. వైద్య యంత్రాంగం.. ప్రభుత్వం ఎంత చేసినా సాధారణ ప్రజలకు దోమకాటు తప్పటం లేదు. లక్షల మంది మరణానికి కారణమైన దోమల గురించి రోనాల్డ్‌రాస్ అనే శాస్త్రవేత్త విస్తృతంగా పరిశోధనలు చేశారు. ఆడ ఎనాఫిలస్ దోమ- మనిషి - మలేరియా జ్వరం మధ్య గల సంబంధాన్ని ఆయన కనుగొన్నారు. దీనికి గుర్తుగా 1897 నుంచి ఏటా ఆగస్టు 20న అంతర్జాతీయ దోమల దినం నిర్వహిస్తున్నారు'

కడప వైద్యం, న్యూస్‌టుడే: దోమకాటు వల్ల భారత దేశంలో సంవత్సరానికి 20 లక్షల మంది మలేరియా జ్వరాల బారిన పడుతున్నారు. మలేరియా బారిన పడిన వారిలో ఏటా వెయ్యి మంది మరణిస్తున్నారు. జిల్లాలో సంవత్సరానికి సగటున 600 మంది మలేరియా బారిన పడతున్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అనధికారికంగా దీనికి కనీసం పది రెట్ల మంది మలేరియా జ్వరాల బారినపడతున్నట్లు అంచనా. దోమకాటు వల్ల ఒక్క మలేరియా మాత్రమే కాదు చికెన్ గున్యా, డెంగీ, ఎలిఫెంటి యాసిస్ (బోధకాలు) వంటి ప్రమాదకర వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయి. దోమకాటు వల్ల వచ్చే వ్యాధులకు చికిత్స చేయించుకోవటానికి జిల్లాలో సగటున సంవత్సరానికి కనీసం రూ.150 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు అంచనా. ప్రభుత్వం దోమకాటు నుంచి వ్యాప్తి చెందే వ్యాధులను అరికట్టటానికి జిల్లా మలేరియా నిర్మూలనా విభాగాన్ని ఏర్పాటు చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు నిధులు సమకూరుస్తోంది. పుర, నగరపాలక ప్రాంతాల్లో స్థానిక సంస్థలకు చెందిన అధికారులు ప్రత్యేకంగా దోమల నిర్మూలనా చర్యలను చేపడుతున్నారు. జిల్లాలోని అన్ని కిరాణా దుకాణాల్లో, షాపింగ్ మాల్స్, మందుల దుకాణాల్లో వివిధ కంపెనీలకు చెందిన దోమల నియంత్రణ సాధనాలను అమ్ముతున్నారు. చివరకు చైనా దోమల బ్యాట్లను కూడా వినియోగిస్తున్నారు. ఎన్ని చేసినా చినుకు పడిన తర్వాత దోమల స్వైర విహారాన్ని ఆపటం ఎవరితరం కావటం లేదు.





దోమల నిర్మూలనకు ప్రజలు చేయాల్సిన పనులు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. వినియోగంలో లేని గుంతలను, లోతట్టు ప్రదేశాలను, వాడని బావులను పూడ్చి నీరు నిల్వ లేకుండా చూడాలి. మురుగు కాల్వల్లో పూడికతొలగించి నీరు పారేలా జాగ్రత్తలు తీసుకోవాలి. కంప చెట్లను, పిచ్చి మొక్కలను తొలగించాలి. అన్ని రకాల నిల్వ నీటిలో వారానికో సారి దోమల నియంత్రణ మందులు చల్లాలి. వారానికోసారి ఫాగింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలి. చెరువులు, కాల్వలు, ఇతర నీటి మడుగుల్లో పెరిగే గుర్రపుడెక్క, తూటు కాడ ఇతర మొక్కలను తొలగించేలా జాగ్రత్తలు తీసుకోవాలి. నివాస గృహాల్లోని పనికిరాని వస్తువులను గుర్తించి వాటిలో నీరు నిల్వలేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఇండ్లలో నీరు నింపుకునే పాత్రలను వారానికోసారి ఖాళీ చేసి ఆరబెట్టి మళ్లీ నీటితో నింపుకోవాలి

దోమల నిర్మూలనకు ఏం చేస్తున్నారు

దోమల నిర్మూలనకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అబేట్ అనే ద్రావణాన్ని జిల్లా వ్యాప్తంగా పంపిణీ చేస్తోంది. దోమలు పెరుగుతున్న నీటిలో తగిన మోతాదులో ఈ ద్రావాణాన్ని నీటితో కలిపి పిచికారీ చేస్తారు. పైరిథ్రిమ్ అనే రసాయనాన్ని కిరోసిన్‌తో కలిపి పిచికారీ చేయిస్తున్నారు. డీడీటీ పౌడరును దోమలున్న ప్రాంతాల్లోని నివాస గృహాల్లో గోడలపై సున్నపు పూతలా పూస్తారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమలు పెరగకుండా లార్వా దశలోనే నిర్మూలించటానికి నూనె బంతులు, గంబూషియా చేపలను నీటిలోకి విడుదల చేస్తారు. నిర్ణీత కాల వ్యవధుల్లో ఫాగింగ్ చేపడుతున్నారు.

దోమల నియంత్రణకు మలేరియా నిర్మూలనా విభాగం తీసుకుంటున్న చర్యలు

దోమల నిర్మూలనా చర్యలు చేపట్టటానికి జిల్లాస్థాయిలో జిల్లా మలేరియా నిర్మూలనా విభాగం ఉంది. ఈ విభాగంలో జిల్లా మలేరియా నిర్మూలనాధికారితో బాటూ ఇద్దరు సహాయ మలేరియా నిర్మూలనాధికారులు ఉంటారు. ఈ విభాగం ఆధ్వర్యంలో జిల్లాలోని జమ్మలమడుగు, కమలాపురం, కడప, రాయచోటి, రాజంపేట, పులివెందుల, లక్కిరెడ్డిపల్లి, ప్రొద్దుటూర్, బద్వేల, సిద్ధవటంలలో మలేరియా నిర్మూలనకు సబ్ యూనిట్ కేంద్రాలున్నాయి. సబ్ యూనిట్ కేంద్రంలో ఒక అధికారి ఉంటారు. వారు ఆ సబ్ యూనిట్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన ప్రాంతాల్లో దోమల నిర్మూలనా చర్యలు తీసుకుంటారు. పీహెచ్‌సీల సిబ్బంది, ఆశా వర్కర్లు, పంచాయతీ సిబ్బందితో కలిసి వారు దోమల నిర్మూలనా చర్యలు చేపడతారు. పుర, నగరపాలక ప్రాంతాల్లో ప్రత్యేకంగా వైద్యాధికారిని నియమించారు. నగరపాలక పరిధిలో మలేరియా విభాగాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. నగర పంచాయతీలలో పారిశుద్ధ్య పర్యవేక్షకులు దోమల నిర్మూలనా చర్యలు తీసుకుంటారు.

జిల్లాలో దోమల వల్ల మలేరియా ఇతర జ్వరాలు వ్యాప్తి చెందిన తీరు (అధికారిక లెక్కల ప్రకారం)

సంవత్సరం	మలేరియా	డెంగీ (అనుమానిత కేసులు)
2012	668	68
2013	247	45
2014	407	61
2015	352	316
2016	866	33
2017 (ఇప్పటివరకు)	200	158

దోమల రకాలు - వ్యాప్తి చేస్తున్న వ్యాధులు

అనాఫిలిస్ : మంచినీటి నిల్వల్లో పెరిగి మలేరియా వ్యాధిని వ్యాప్తి చేస్తుంది. ప్లాస్మోడియం జాతికి చెందిన రెండు రకాల క్రిముల వల్ల మన ప్రాంతాల్లో మలేరియా వ్యాపిస్తోంది. ప్మాస్మోడియం వైవాక్స్, ప్మాస్మోడియం ఫాల్సిఫారమ్ క్రిముల వల్ల మలేరియా జ్వరాలకు గురవుతున్నారు. వీటిలో ఫాల్సిఫారమ్ వల్ల వచ్చే జ్వరాలు ప్రమాదకరం.

గర్భిణులు, చిన్న పిల్లలు ఈ వ్యాధికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. జ్వరం వచ్చిన వెంటనే రక్త పరీక్షలు చేయించుకోవాలి. మలేరియా రకాన్ని బట్టి వైద్యుల సూచనల మేరకు పూర్తి కోర్సులో మందులను వాడాలి.

క్యూలక్స్ దోమ : ఎక్కువగా మురుగు నిల్వల్లో పెరిగి బోధకాలు వ్యాధి, మెదడు వాపు వ్యాధులను కలగజేస్తుంది.

ఏడీస్ దోమ : ఇంటి పరిసరాల్లోని మంచినీటి కుండీలు, నీటి తొట్లు, పాత టైర్లు, కొబ్బరిచిప్పలు, రోళ్లు, నీళ్ల ట్యాంకుల్లో ఈ దోమ పెరుగుతుంది. ఏడిస్ దోమ కాటు వల్ల చికెన్‌గున్యా, డెంగీ జ్వరాలు వస్తాయి.

మాన్సోనియా : మొక్కలున్న నీటి నిల్వల్లో పెరిగి బోధకాలు వ్యాధిని వ్యాప్తి చేస్తుంది.

అర్మిజరిస్ దోమ: సెప్టిక్ ట్యాంకులు, పారిశ్రామిక వ్యర్థాలలో పెరుగుతాయి. వీటి వల్ల జ్వరాలు వ్యాప్తి చెందనప్పటికీ పీల్చుకునే రక్తం అధిక మోతాదులో ఉండటంతో బాటూ దురదను కలగజేస్తాయి.

పరిశుభ్రంగా ఉంటేనే రోగాలకు దూరం



ప్రజలు తమ నివాస గృహాలను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవటం ద్వారా దోమల సమస్యను ఆరంభంలోనే అరికట్టవచ్చు. పారిశుద్ధ్య నిర్వహణకు ప్రజలు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి. దోమల నిర్మూలనలో భాగంగా ప్రజలకు పారిశుద్ధ్యం - దోమలకు గల సంబంధాలపై అవగాహన కల్పిస్తున్నాం. దోమల నిర్మూలనకు వినియోగించాల్సిన రసాయనాలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయి. ఎక్కడైనా మలేరియా, డెంగీ వంటి జ్వరాలు వ్యాప్తి చెందితే అక్కడికక్కడే దోమల నిర్మూలనకు ప్రత్యేక బృందాలను పంపిస్తాం. జ్వరాల బారిన పడిన ప్రజలు స్వీయ వైద్యం చేసుకోకుండా వైద్య నిపుణులను సంప్రదించాలి. వైద్యుల సూచనల మేరకు మందులు వాడి అవసరమైతే రక్తపరీక్షలు చేయించుకోవాలి. అన్ని రకాల రక్తపరీక్షలను జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఉచితంగా చేస్తుంది.

- డాక్టర్ త్యాగరాజు, జిల్లా మలేరియా నిర్మూలనాధికారి

నవతరానికి దివ్యమైన సంబంధాలు

- వివాహ పరిచయ వేదికలు
- ఈనాడు పెళ్లిపందిరి.నెట్ క్రైస్తవ వధూవరుల వివాహపరిచయ వేదికలకు విశేషస్పందన

కడప సాంస్కృతికం, న్యూస్‌టుడే: కాలానుగుణంగా సమాజానికి అవసరమైన చైతన్యవంత కార్యక్రమం ఇది. సమాజం పట్ల అవగాహన ఉండడమే కాదు ఇతరులకు ఉపయోగకరమైన కార్యక్రమాలకు నాంది పలకడంలో ఈనాడు ఎప్పుడూ ముందు ఉంటుందని ఈనాడు యూనిట్ బాధ్యులు చంద్రశేఖర్ అన్నారు. శనివారం స్థానిక హరిత పర్యటక హోటల్‌లో క్రైస్తవ వధూవరుల వివాహ పరిచయ వేదిక కార్యక్రమానికి ఆయన స్వాగతం పలికి ప్రారంభోపన్యాసం చేశారు. మారుతున్న కాలంలో వివాహ సంబంధాలకు సంబంధించి కచ్చితమైన సమాచారం అందని స్థితి ఉంది. పెళ్లి పందిరిలో నమోదు చేసుకున్న తర్వాత పూర్తి వివరాలు ఒకరిద్దరికి కాక పదుల సంఖ్యలో తెలుసుకునే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఈనాడు చేపట్టిన పెళ్లిపందిరి కార్యక్రమం ఒక యజ్ఞం వంటిదని పలువురు తల్లిదండ్రులు వేదిక నుంచి అభిప్రాయపడడం గమనార్హం. కార్యక్రమంలో భాగస్వాములైన వారు తమ వివరాలు స్వతహాగా వెల్లడిస్తూ అరమరిక లేకుండా తమకు ఎలాంటి అల్లుడు కావాలో, ఎలాంటి కోడలు కావాలో వేదిక నుంచి చెప్పారు. కొడుకు లాంటి అల్లుడు కావాలని కూతురు వంటి కోడలు కావాలని తల్లిదండ్రులు ఆకాంక్షించడం ముదాహం. జిల్లా నుంచే కాక ఇతర జిల్లాల నుంచి సైతం వధూవరులు, వారి సంబంధీకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి 75 మంది యువతీ యువకులు, వారి తల్లిదండ్రులు, బంధువులు కార్యక్రమంలో పాల్గొనడం వేదిక అవసరాన్ని తెలుపుతోంది. కార్యక్రమంలో పాల్గొన్న వారి వివరాలే కాక అంతర్జాలంలో పెళ్లిపందిరి నుంచి అదనపు సమాచారాన్ని ఎలా తెలుపుకోవాలో పెళ్లిపందిరి సిబ్బంది వివరించారు. వ్యాఖ్యాతగా వ్యవహరించిన దివ్యశ్రీ ఆసాంతం తన చిరునవ్వులతో నవవధూవరుల వివరాలు తెలిపారు



అమ్మాయి వివరాలు చెబుతున్న ఓ తల్లి

నేటి తరానికి అవసరమైన వేదిక



ఈనాడు యాజమాన్యం, సిబ్బంది సుశిక్షమైంది. పెద్ద సంస్థ.. సామాజిక అవసరాలపై ఎలా స్పందించాలో యాజమాన్యానికి తెలుసు. అందుకే ఆ సంస్థపై ఉన్న నమ్మకంతో కార్యక్రమానికి నంద్యాల నుంచి వచ్చాను. ఇది చైతన్యవంతమైన కార్యక్రమం అనడంలో సందేహం లేదు. ప్రజల్లో అవగాహనతో పాటు కచ్చితమైన సమాచారం ఇందు ద్వారా అందుతుంది. ప్రత్యక్షంగా ఒకరితో ఒకరు చర్చించుకోవడం వలన పరస్పర అవగాహన కలుగుతుంది.

- జయప్రకాష్, నంద్యాల

దళారుల వ్యవస్థకు భరతవాఖ్యం



దళారులు వధూవరుల ప్రయోజనం పెద్దగా పట్టించుకోరు. ఎంతసేపు తమకు అందే కమిషన్‌పై దృష్టి పెడతారు. అంతే కాక ఏదో ఒక సంబంధానికి సంబంధించిన ఫోటో తెచ్చి ఖర్చులు అంటూ ఇబ్బంది పెడతారు. ఇలాంటి పరిచయ వేదికల వల్ల వధూవరులకు, వారి తల్లిదండ్రులకు చాలా మేలు. ఇలాంటి కార్యక్రమాలు ఎక్కువగా జరగాలి. ఇలాంటి వేదికలను ఉపయోగించుకోవడానికి యువతీ యువకులు అధిక సంఖ్యలో భాగస్వాములు కావాలని నా సూచన.

- స్వర్ణలత, ఉపాధ్యాయురాలు, కడప.

పోలీసు సేవల కొరకు 100

రైల్వేకోడూరు

శాంతియుతంగా పండుగలు చేసుకోండి



సిబ్బందితో సమావేశమైన తహసీల్దార్, ఎంపీడీవో

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే : ఈ నెల 25న వినాయక చవితి, సెప్టెంబర్ 2న బక్రీద్ పండుగలను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని తహసీల్దార్ నరసింహులు, ఎంపీడీవో వెంకటసుబ్బయ్య శనివారం వీఆర్వోలు, కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశామన్నారు. వినాయక చవితికి గ్రామాలలో విగ్రహాలు ఏర్పాటు చేయాలంటే పోలీసులు, విద్యుత్తుశాఖాధికారుల నుంచి అనుమతి తీసుకోవాలన్నారు. అంతేకాకుండా సమస్యాత్మక గ్రామాలను గుర్తించాలని, గతంలో ఎక్కడైనా గొడవలు జరిగి ఉంటే అలాంటి గ్రామాల వివరాలు సేకరించాలని సిబ్బందికి సూచించారు. సమస్యాత్మక గ్రామాలలో పోలీసులు బందోబస్తు నిర్వహిస్తారన్నారు.

చిరుద్యోగులపై నిర్లక్ష్యం తగదు


◆ ఐదో రోజుకు చేరిన తపాలా ఉద్యోగుల నిరసన



నిరసన తెలుపుతున్న గ్రామీణప్రాంత తపాలాశాఖ ఉద్యోగులు


రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: పల్లె ప్రాంతాల్లో ఇంటింటికీ తిరిగి ఉత్తరాలు అందించడం, అక్కడి ప్రజలకు పొదుపు పథకాలను, ప్రభుత్వ పథకాలను వివరించడం వంటి సేవలందిస్తున్న తమపై పాలకులు నిర్లక్ష్యం వహించడం తగదని శనివారం అఖిలభారత గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ సభ్యులు మహేష్‌చంద్ర, శ్రీనివాసులు, వెంకటరత్నమ్మ, లక్ష్మీనారాయణ, మురళి తదితరులు పేర్కొన్నారు. తమ డిమాండ్ల సాధనకోసం స్థానిక తపాలా కార్యాలయం వద్ద పాతికమంది గ్రామీణ ప్రాంత ఉద్యోగులు ఈనెల 16 నుంచి నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడవ పే కమిషన్ సిఫారసులను వెంటనే అమలు చేయాలన్నారు. ఎనిమిదిగంటల పని కల్పించి ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలన్నారు. తమకు పదేపదే లక్ష్యాలను విధిస్తూ మానసిక వేదనకు గురిచేయడం సమంజసం కాదన్నారు. తమ డిమాండ్ల పరిష్కారానికి కేంద్ర ఆర్థికశాఖమంత్రి వెంటనే స్పందించాలని కోరారు.

రైల్వేకోడూరులో మార్కెట్ ధరలు (నిన్నటివి)



రకాలు	కిలో (రూ)
బెండకాయలు	40
మటిక్కాయలు	50
వంకాయలు	40
బీట్‌రూట్	40
బంగాళదుంప	30
కాకర	50
టమోటాలు	40
పచ్చిమిరప	60
క్యాలీఫ్లవర్	40
అల్లం	80
చిక్కుడు	70
క్యారెట్	60
ఎర్రగడ్డలు	40
క్యాబేజీ	30
మునక్కాయలు	50
బీన్స్	80
దొండ	40
ముల్లంగి	40

మాంసం ధరలు



	కిలో (రూ)
మటన్	480
చికెన్	140
చికెన్ (స్కిన్‌లెస్)	160
100 గుడ్లు	380
డజను గుడ్లు	50
చేపలు	100

తెరపై ఈనాడు

శ్రీ లక్ష్మీ ప్యారడైజ్ : నక్షత్రం **శ్రీ కృష్ణా :** గౌతమ్‌నంద, **లవ :** నేనేరాజు నేనేమంత్రి **సిద్ధేశ్వర :** జయ జానకీ నాయకా. **ఎంఎస్‌ఆర్ :** లై

అప్పయ్యరాజుపేటలో పారిశుద్ధ్య పనులు

అప్పయ్యరాజుపేట(పుల్లంపేట): మండల పరిధిలోని అప్పయ్యరాజుపేట పంచాయతీలో సర్పంచి నాగేశ్వరి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు నిర్వహించినట్లు కార్యదర్శి భ్రమరాంబికాదేవి పేర్కొన్నారు. శనివారం పంచాయతీలోని పెరియవరం ఎస్సీ కాలనీ, ఒంటిళ్లు, అప్పయ్యరాజుపేట గ్రామంలో పనులు చేపట్టామన్నారు.

పిల్లలు దండి.. గురువులు లేరండి..



ఉప్పరపల్లెలో ఉపాధ్యాయులకోసం ఎదురుచూస్తున్న విద్యార్థులు...



చెర్లోపల్లెలో విద్యార్థుల ఎదురుచూపులు

చిట్వేలి, న్యూస్‌టుడే: సమాజాభివృద్ధి... దేశాభివృదాద్ధికి కొలమానం అక్షరాస్యతా శాతం అంటారు విజ్ఞులు. సమాజంలో ఎంత ఎక్కువ మంది విద్యావంతులుంటే అక్కడ అభివృద్ధికి అంతగా వారు దోహదం చేస్తారు. ప్రపంచంలోని ప్రతి దేశమూ విద్యకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. స్థూల జాతీయ ఆదాయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇతోధికంగా కేటాయింపులు చేస్తూ సమాజంలో విద్యావంతుల శాతాన్ని పెంచుతున్నాయి. అయితే పరిపాలనాపరమైన ఇబ్బందులు, వ్యక్తిగత ఇబ్బందులవల్ల నేడు బాల ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత వేధిస్తోంది. ఈ మధ్యనే ముగిసిన ఉపాధ్యాయుల కౌన్సెలింగ్ ఎంత గందరగోళంగా జరిగిందో... ప్రణాళిక రహిత కార్యక్రమాలకు ఉదాహరణగా మిగిలిపోయింది. 24 గంటలు పనిచేయడం అంటే ఇదే కాబోలు అనేలా జరిగినా ఇప్పటికీ చాలా పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేకపోవడం ఆశ్చర్యంగా ఉంది.

చిట్వేలి మండలంలో 13 పాఠశాలల్లో చదువుతున్న 622 మంది విద్యార్థులకు ఉపాధ్యాయులు లేరంటే సమస్య ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. వీటిలో ఎక్కువ భాగం 1 ఉపాధ్యాయులతోనే నెట్టుకొస్తున్నారు. మారుతున్న ప్రపంచంలో విద్యాప్రమాణాలు పెరగాల్సిన సమయంలో ఇలా వెనుకబడిపోవడం వెనుకబాటుతనం కాదా.... అని మండలంలోని విద్యావంతులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హతా ప్రమాణాల స్థాయి తగ్గుతోందన్న వాదన పెరుగుతున్న రోజుల్లో అసలు ఉపాధ్యాయుడే లేకుండా పాఠశాలలు నిర్వహించడం ఎంతమేర సమంజసమో విద్యాశాఖాధికారులు సమాధానం చెప్పాలి. దేవరాయపల్లె, కేఎస్ అగ్రహారం, వెంకట్రాజుపల్లె, ఎన్. ఉప్పరపల్లెలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు విద్యాసెలవుల్లో వెళ్లడంతో అక్కడ విద్యార్థులు చంద్రుని కోసం ఎదురుచూస్తూ... కేవలం ఆటలు మాత్రమే ఆడుకుంటున్నారు. ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నచోట ఒక్కరే పనిచేయాల్సి రావడం ఉపాధ్యాయులకు భారంగా మారుతోంది. అత్యవసర పనులు వచ్చినప్పుడు సెలవులపై వెళ్లాల్సిన సమయంలో విద్యార్థులు ఖాళీగా ఉండిపోతున్నారు. వీటన్నింటికీ ప్రత్యామ్నాయాలు వెదకాల్సిన అవసరం ఉంది. డీఈవో పూల్‌లో ఉన్నట్లే ప్రతి మండలానికి ఒకరో ఇద్దరో ఉపాధ్యాయులు ఎక్కువగా ఉంటే అవసరమైన సమయంలో వారి సేవలను వినియోగించుకోవచ్చు.

ప్రస్తుతం మండలంలో 13 పాఠశాలల్లో 13 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటిని డీఈవో పూల్‌లో ఉన్న ఉపాధ్యాయులతో వెంటనే పూరించి 622 మంది విద్యార్థుల విద్యపై శ్రద్ధ తీసుకోవాలని 13 గ్రామాల ప్రజలు కోరుతున్నారు. జిల్లా విద్యాశాఖాధికారులు తక్షణమే స్పందించి నియామకాలను పూర్తిచేస్తారని ప్రజలు ఆశిస్తున్నారు.

మండల పరిధిలోని ఉపాధ్యాయుల ఖాళీల వివరాలు:

పాఠశాల పేరు	విద్యార్థుల సంఖ్య	ఉపాధ్యాయుల స్థానాలు	పనిచేస్తున్న వారు	ఖాళీలు
ఎంపీపీఎస్ చిట్వేలి మెయిన్	99	05	04	01
ఎంపీపీఎస్ చిట్వేలి ఉర్దూ	16	02	01	01
ఎంపీయూపీఎస్, చెర్లోపల్లె	57	02	01	01
ఎంపీపీఎస్ మన్నూరువారిపల్లె	23	03	02	01
ఎంపీపీఎస్ మల్లెంపల్లె	61	02	01	01
ఎంపీపీఎస్ ఎన్ ఉప్పరపల్లె	24	02	01	01
ఎంపీపీఎస్ వెంకట్రాజుపల్లె	43	03	02	01
ఎంపీపీఎస్ టీకే అగ్రహారం	86	05	04	01
ఎంపీపీఎస్ దొగ్గలపాడు	25	02	01	01
ఎంపీపీఎస్ దేవరాయపల్లె	07	01	01	విద్యాసెలవు
ఎంపీపీఎస్ కేఎస్ అగ్రహారం	116	05	04	విద్యాసెలవు
ఎంపీపీఎస్ వెంకట్రాజుపల్లె	43	03	02	విద్యాసెలవు
ఎంపీపీఎస్ ఎన్ ఉప్పరపల్లె	22	02	01	విద్యాసెలవు
మొత్తం	622	37	26	13

ఉపాధ్యాయులు లేకుంటే విద్య ఎలా...?



పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేకుండా పిల్లలకు విద్యాబోధన ఎలాసాగుతుందో ప్రభుత్వమే చెప్పాలి. ప్రాథమిక స్థాయిలో సరైన మార్గదర్శకం లేకుంటే పిల్లల భావి విద్యాజీవితం అస్తవ్యస్తమవుతోంది. వెంటనే ఉపాధ్యాయులను కేటాయించి పిల్లల చదువుపై శ్రద్ధ చూపండి.

- కోడూరు పెంచలయ్య ఎన్.ఉప్పరపల్లె

ఉన్నతాధికారులకు నివేదించాం



మండలంలో 13 పాఠశాలల్లో 13 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇందులో నలుగురు విద్యాసెలవుపై వెళ్లారు. విద్యార్థుల విలువైన సమయం వృథా అయిపోతోందని తల్లిదండ్రులు చెబుతున్నారు. ఈ పరిస్థితిని ఉన్నతాధికారులకు నివేదించాం. డీఈవో పూల్ నుంచి కేటాయింపులు జరిగేలా చర్యలు తీసుకుంటాం. **- జయవేలు ఎంఈవో చిట్వేలి**

ఎదురుచూస్తున్నాం



ప్రతిరోజూ ఉపాధ్యాయుని కోసం ఎదురు చూస్తున్నాం. రోజూ బడికి వస్తున్నాం వెళ్లిపోతున్నాం. రోజులు గడిచిపోతున్నా ఉపాధ్యాయులు రాకపోవడంతో పాఠాలు జరగడం లేదు. ఇంత వరకు మేము నేర్చుకున్న పాఠాలను మర్చిపోతున్నాం. **- శివాజీ, 5వతరగతి, చెర్లోపల్లె**

పుల్లంపేట వాసికి డాక్టరేట్



చాపాటి ప్రకాషరావు

పుల్లంపేట, న్యూస్‌టుడే: పుల్లంపేటకు చెందిన చాపాటి ప్రకాషరావుకు శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం వారు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు శనివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. వస్తువు నాణ్యత ప్రమాణాలను పరిక్షించే పరికరంపై పరిశోధనలు చేపట్టి విజయం సాధించానన్నారు. దీనికి సంబంధించిన నివేదికలను వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి సమర్పించానని చెప్పారు. ఇందుకుగాను విశ్వవిద్యాలయం వారు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ ఇన్ కంప్యూటర్ సైన్సు పట్టాను ప్రదానం చేశారని తెలిపారు. ప్రొఫసర్ గోవిందరాజు ఆధ్వర్యంలో ఈ పరిశోధన నిర్వహించినట్లు పేర్కొన్నారు.

గృహాలు త్వరగా పూర్తిచేయాలి

నారాయణనెల్లూరు(పెనగలూరు), న్యూస్‌టుడే: ప్రభుత్వం మంజూరు చేసిన ఎన్టీఆర్ గృహాల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని డీఈ కుప్పుస్వామి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని కోమంతరాజపురం, నారాయణనెల్లూరు, వెలగచర్ల గ్రామాలలో ఇళ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. పనులు పూర్తి చేసిన వెంటనే బిల్లులు లబ్ధిదారుల ఖాతాలలో జమవుతున్నట్లు చెప్పారు. గోడలు నిర్మాణం, పైకప్పు పనులు వేగంగా చేయాలన్నారు. ఇళ్లు నిర్మించుడంలో కొంత మంది ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారోనని లబ్ధిదారులతో మాట్లాడారు. వివిధ దశలలో ఉన్న నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఈ కృష్ణయ్య పాల్గొన్నారు.



లబ్ధిదారులతో మాట్లాడుతున్న డీఈ కుప్పుస్వామి

అభివృద్ధికి ఆమడదూరంలో ఎస్టీ కాలనీ



కొండ ప్రాంతంలో ఉన్న ఎస్టీ కాలనీ వీధులో రోడ్లు కరవే

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే : ఎస్టీ, ఎస్సీ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయిస్తున్నా ప్రగతి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. ఎస్టీ కాలనీలలో సమస్యలు తిష్టవేశాయి. ఏ ఒక ఎస్టీ కాలనీ కూడా సంపూర్ణ వసతులతో కనిపించడంలేదని స్థానికులు వాపోతున్నారు. మండల పరిధిలోని బి.పి.రాచపల్లె ఎస్టీ కాలనీ కొండ ప్రాంతంలో మండలానికి చివరిన ఉంది. ఆ గ్రామంలో చుట్టూ కంపచెట్లే కనిపిస్తున్నాయి. పంచాయతీరాజ్ శాఖాధికారులు, ఎస్టీ కార్పొరేషన్ అధికారులు ఆ గ్రామాన్ని పరిశీలించి కనీస వసతులు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. వీధిరోడ్లు కూడా లేక గుళకరాళ్లపై ప్రజలు నడుస్తున్నారు. ఈ విషయంపై ఎంపీడీవోను వివరణ కోరగా ప్రజాప్రతినిధులతో చర్చించి ఆ గ్రామానికి మౌలిక వసతులు సమకూర్చేందుకు కృషి చేస్తామన్నారు.

రైల్వేకోడూరు

సమైక్యతో ఆలోచిస్తే సమస్య పరిష్కారం

పుల్లంపేట, న్యూస్‌టుడే: గ్రామీణులు సమైక్యతో ఆలోచిస్తే సమస్య పరిష్కారమవుతుందని తహసీల్దారు గౌరీశంకరరావు పేర్కొన్నారు. శనివారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో పీవీజీపల్లె గ్రామస్థుల సమస్యను ఆయన పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోటితో పోయేదానిని గొడ్డలి వరకు తెచ్చుకొని ఇబ్బందులు పడుతున్నారన్నారు.

చుక్కల భూములు చక్కదిద్దుకుందాం

✷ అవకాశం కల్పించిన ప్రభుత్వం ✷ అవగాహనతో మెలగాల్సింది రైతులే
✷ ఇప్పటివరకు దరఖాస్తు చేసుకుంది కేవలం పదిమందే

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: మండలానికి చెందిన రామయ్య సన్నకారు రైతు. ఆయనకు తన తండ్రి హయాం నుంచి నాలుగెకరాల భూమి వారసత్వంగా వస్తోంది. రాను రాను చోటుచేసుకుంటున్న వాతావరణ మార్పులతో వ్యవసాయం కలసిరావడం లేదు. అయినా ఆయనకు భూమిని వదులుకోవడం ఇష్టంలేదు. పిల్లలు ఎదిగివస్తున్నారు. భూమి కరుణిస్తేనే కుటుంబం గడిచేలాఉంది. పంటలకు పెట్టుబడి పెట్టడానికి కొంత నగదు అవసరమవుతోంది. ఊళ్లో అడిగితే నూటికి రూ. 10 వడ్డీ అంటున్నారు. అందుకని ఆయన తన పొలంతాలూకు కాగితాలను పట్టుకుని బ్యాంకుకు వెళ్లారు. ఆ పత్రాలను తనఖా పెట్టుకుని తనకు రూ.50,000 రుణం ఇస్తే.. తిరిగి కంతులవారీగా చెల్లిస్తానని చెప్పారు. బ్యాంకు అధికారులు ఇందుకు సమ్మతించి తగిన పత్రాలను తీసుకురమ్మన్నారు. 1బీ, అడంగల్, ఈసీ తదితర పత్రాలు అవసరమవుతున్నాయి. తీరా రెవెన్యూ కార్యాలయంలో పరిశీలించగా ఆర్ఎస్ఆర్ రికార్డుల్లో ఆ భూమి చుక్కల భూమి(డాట్టెడ్ ల్యాండ్)కింద చూపుతోంది. దాన్ని క్రమబద్ధీకరించుకుంటేనే రుణం మంజూరు చేస్తామన్నారు బ్యాంకర్లు. దీంతో ఆయన కొన్నాళ్లు కార్యాలయాల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో దిగాలుపడ్డాడు. భూమిని, కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలో తెలియక ఆవేదన చెందుతున్నాడు. ఇలాంటి రామయ్యలు రాష్ట్రవ్యాప్తంగా లక్షల సంఖ్యలో ఉంటున్నారు. వీరి పరిస్థితిని ప్రభుత్వం గమనించింది. అందుకే ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రెవెన్యూశాఖ పరిధిలోఉన్న చుక్కల భూములన్నింటిని క్రమబద్ధీకరించేందుకు ఆదేశాలు జారీచేశారు. ఆ భూములు కలిగిఉన్న రైతులు మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకుంటే చాలు. రెవెన్యూ అధికారులు పరిశీలించి వాటిని క్రమబద్ధీకరించడం, ఆన్‌లైన్‌చేయడం, కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలను అందజేస్తారు. ఈ విధానంతో రైతులకు ఎంతో ఉపయోగం ఉంటుందని అధికారులుకూడా చెబుతున్నారు. తాము అనుభవిస్తున్న భూములపై పూర్తిస్థాయి హక్కులను పొందగలుగుతారు.

ఇప్పటికీ బ్రిటిష్ పద్ధతులే..

ఒకప్పటి బ్రిటిష్ పాలకులు పాటించిన పద్ధతులే ఇప్పటికీ అమలవుతున్నాయి. 1912 ప్రాంతంలో అప్పటి అధికారులు ఎవరికీ చెందని భూములను రికార్డు చేసేటప్పుడు ఆ స్థానంలో చుక్కలు పెట్టేశారు. ఆ రికార్డులు అలాగే ఉండిపోయాయి. స్వాతంత్ర్యానంతరం మన పాలనలోకూడా సదరు భూములను మార్చలేదు. చుక్కలు కలిగిఉన్న భూములను అనేకమంది నిరుపేదలకు, సంస్థలకు కేటాయించారు. దశాబ్దాల తరబడి అవి అలాగే కొనసాగుతున్నాయి. భూములు పొందినవారికి డీకేటీ పట్టాలు, పాసుపుస్తకాలు అందజేసినా ఆర్ఎస్ఆర్‌లో మాత్రం అవి చుక్కలుగానే మిగిలిపోతున్నాయి. ఈ విధానంవల్ల రైతులకు పెద్దగా సమస్య లేకపోయినా వాటిపై తదుపరి లావాదేవీలు నిర్వహించాలంటేమాత్రం భారంగా మారుతోంది.

ఇదీ రైల్వేకోడూరు పరిస్థితి


రైల్వేకోడూరు మండలంలోనే 6,155.89 ఎకరాల ఇలాంటి చుక్కల భూములు ఉన్నాయి

మండల పరిధిలో 14 రెవెన్యూ గ్రామాలున్నాయి. అనంతరాజుపేటలో 678 సర్వేసంఖ్యల్లో 907.70 ఎకరాల చుక్కల భూములున్నాయి. అదేవిధంగా ఓబనపల్లెలో 417 సర్వేసంఖ్యల్లో 345.91 ఎకరాలు, చియ్యవరం పంచాయతీలో 601 సర్వేసంఖ్యల్లో 879.60 ఎకరాలు, కోడూరు తూర్పుభాగంలో 361 సర్వేసంఖ్యలకుగాను 483.94 ఎకరాలు, ఎస్. ఉప్పరపల్లెలో 580 సర్వేసంఖ్యల్లో 1465.23 ఎకరాలు, శెట్టిగుంటలో 204 సర్వేసంఖ్యలకుగాను 558.29 ఎకరాలు, రైల్వేకోడూరు మేజర్ పంచాయతీ పరిధిలో 205 సర్వేసంఖ్యల్లో 1515.22 ఎకరాలు చుక్కల భూమిగా నమోదైంది. ఈ మొత్తం 6,155.89 ఎకరాలను క్రమబద్ధీకరించుకోవడానికి అధికారులు దరఖాస్తులు కోరుతున్నారు. అయితే ఈ విషయంపై రైతుల్లో పెద్దగా స్పందన కనిపించడంలేదు. ఇప్పటివరకు కేవలం పదిమంది రైతులు మాత్రమే తమ భూములను క్రమబద్ధీకరించాలని దరఖాస్తు చేసినట్లు తహసీల్దారు చెంద్రాయుడు చెబుతున్నారు.

క్రమబద్ధీకరించుకుంటేనే మేలు



మా పంచాయతీలో కూడా చాలా మంది రైతులకు చుక్కల భూముల్లో పట్టాలు ఇచ్చారు. వాటిని సాగుచేసుకోవడానికి కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు సరిగా రావడం లేదు. వాటికోసం అనేకమంది కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఇలాంటి భూములను క్రమబద్ధీకరించుకునే అవకాశం కల్పించింది. ఇది మంచివిషయం. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోమని రైతులకు చెబుతున్నాం. భూములను క్రమబద్ధీకరించుకుంటే భవిష్యత్తులో ఇబ్బందులు ఉండవు.

- కనుపర్తి ఈశ్వరయ్య, మాజీ ఎంపీపీ, ఓబనపల్లె

దరఖాస్తు సులభం



రైతులు తమ భూములకు సంబంధించిన రికార్డులు, ఈసీ, సబ్ రిజిస్ట్రారు కార్యాలయంలో అందజేసే ఆర్‌హెచ్ రికార్డు, లింకు డాక్యుమెంట్లను మీసేవ కేంద్రాల్లో అందజేయాలి. అక్కడ దరఖాస్తు నింపితే చాలు. ఆన్‌లైన్‌ద్వారా వారి దరఖాస్తులు రెవెన్యూ కార్యాలయానికి చేరతాయి. వాటిని, ఇక్కడి రికార్డులను పరిశీలించి సక్రమంగాఉంటే ఆ భూములను క్రమబద్ధీకరిస్తాం. దీనివల్ల భూములపై రైతులకు పూర్తి హక్కులు లభిస్తాయి. గతంలో ఎప్పుడూ ఇలాంటి అవకాశం రాలేదు. రైతులందరు ఈ అవకాశాన్ని వినియోగించుకుని చుక్కల భూములను క్రమబద్ధీకరించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

- పి.చెంద్రాయుడు, తహసీల్దారు, రైల్వేకోడూరు

పొదుపు జీవితానికి మలుపు

పుల్లంపేట, న్యూస్‌టుడే: పొదుపు జీవితానికి మలుపు లాంటిదని రాజంపేట ఐపీవో హమ్మద్ హుస్సేన్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎస్‌బీవీడీ సభా జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు పొదుపు, ప్రధానమంత్రి పొదుపు ఖాతాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పొదుపుపై దృష్టి సారించాలన్నారు. నేటి పొదుపు భవిష్యత్తు ఆదరువుగా మారుతుందన్నారు. ఇప్పుడు వృథా చేసుకుంటే భవిష్యత్తు కష్టాలు పడాల్సి వస్తుందన్నారు. ఇప్పటి నుంచే పొదుపు చేస్తే భవిత పూలబాటగా మారుతుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రేణుకాప్రసాద్, స్థానిక పోస్టుమాస్టర్ మల్లికార్జున, ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి వెంకటేశ్వర్లు, కరీం, ఏజెంట్ లక్ష్మి నరసింహ పాల్గొన్నారు.


పొదుపుపై అవగాహన కల్పిస్తున్న ఐపీవో హమ్మద్‌హుస్సేన్

గొలుసు దుకాణాలపై ఎక్సైజ్ శాఖ దాడులు

రైల్వేకోడూరు గ్రామీణ, న్యూస్‌టుడే : నియోజకవర్గంలో శనివారం ఎక్సైజ్ శాఖ అధికారులు మద్యం గొలుసు దుకాణాలపై దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగా ఓబులవారిపల్లె మండలం గోవిందంపల్లె మలుపు వద్ద గొలుసు దుకాణాం నడుపుతున్న నాగూరు నరసింహులును అదుపులోకి తీసుకుని అక్కడున్న 20 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ శివసాగర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసింహులుది చిట్వేలి మండలం కేఎస్ అగ్రహారమని, గోవిందంపల్లె మలుపు వద్ద గొలుసు దుకాణం నడుపుతున్నట్లు చెప్పారు. ముద్దాయిని రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. ఎస్సైలు జహీర్ అహ్మద్, సుధాకర్ పాల్గొన్నారు.


పట్టుబడిన మద్యం సీసాలు, నిందితుడితో ఎక్సైజ్ అధికారులు

అదుపుతప్పి వాహనం బోల్తా

రైల్వేకోడూరు గ్రామీణ, న్యూస్‌టుడే : మైసూరువారిపల్లె పంచాయతీలోని ప్రైవేటు మామిడికాయల యార్డు సమీపంలో అదుపుతప్పి ప్రధాన రహదారికి పక్కనే పడిపోయింది. ఏపీ03 టీఎఫ్ 0823 అనే నంబర్ గల వాహనం తిరుపతి నుంచి రైల్వేకోడూరు వైపు వస్తుండగా అదుపుతప్పి బోల్తా పడిపోయింది. ఈ ఘటనలో డ్రైవర్ స్వల్పగాయాలతో బయటపడినట్లు వారు పేర్కొన్నారు.


బోల్తాపడిన వాహనం

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ

పెనగలూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని పెనగలూరు వడ్డికాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం ఉదయం నుంచి వేదపండితులు సాంప్రదాయ పద్ధతిలో వేద మంత్రోచ్ఛరణల మధ్య విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు నిర్వహించారు. వడ్డికాలనీలోని మహిళలు స్వామికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ వేంకటేశ్వర స్వామి మూలవిరాట్‌ను ప్రతిష్ఠించిన పండితులు ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. సాయంత్ర శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణం వేద పండితులు, గ్రామ పురోహితుడు పమిడి కాల్వ చెంచు సుబ్బ నరసయ్య మంత్రోచ్ఛరణల మధ్య వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు, ప్రజలు కల్యాణ వేడుకలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మూడు రోజుల పాటు ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెనగలూరు ఉప సర్పంచి దేపూరు చిన్న వెంగల్ రెడ్డి ఆలయ అభివృద్ధికి రూ. 50116 విరాళంగా ఇచ్చారు. నూతన ఆలయంలో ఉప సర్పంచి, ఎంపీటీసీ కొత్త బాలకృష్ణ, నాగినేని మురళీ కృష్ణ నాయుడు, ప్రత్యేక పూజలు చేశారు.


ప్రతిష్ఠించిన శ్రీ వేంకటేశ్వర స్వామి మూలవిరాట్

ఉరుసు ప్రారంభం

ఓబిలి(పెనగలూరు), న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఓబిలిలో పీర్ పాపాబీ ఉరుసు ఘనంగా ప్రారంభమయింది. శనివారం సాయంత్రం ఓబిలి చెయ్యేరు నది ఒడ్డుపై వెలసిన పాపాబి దర్గాలో పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎంపీపీ ఇర్షాద్ బేగం పాపాబీ దర్గాలో ప్రత్యేక ప్రార్థన నిర్వహించి పూలచాదర్ సమర్పించారు. రాత్రికి గంధం ఊరేగింపు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. నెల్లూరు నుంచి వచ్చిన ముస్లిం పెద్దలు మిలాథ్ చదివి ప్రజలకు, భక్తులకు వినిపించారు. ఈ వేడుకల్లో పక్కీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉత్సవాల్లో తమ వద్ద ఉన్న తప్పెట్లతో ప్రత్యేక కీర్తనలు పాడారు. మతాలతో సంబంధం లేకుండా అన్ని మతాల ప్రజలు పాపాబీ దర్గాలో ప్రార్థనలు చేశారు. మతంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు ఈ వేడుకల్లో పాల్గొంటారని దర్గా ఛైర్మన్ సలీమ్ తెలిపారు. కార్యక్రమంలో యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


పూలచాధర్ సమర్పిస్తున్న ఎంపీపీ ఇర్షాద్ బేగం

EENADU THE WAY CLASSIFIEDS

AGRIBUSINESS

POULTRY

Poultry కోళ్ళలో వచ్చే C.R.D. వ్యాధికి 3-5 రోజులలో ఆయుర్వేద నివారణ. హోమ్ డెలివరి, డా॥ శర్మ, గోమాత ఆర్గనిక్స్, వైజాగ్. 8978494227 / 7306219696.

MUSHROOMS

ఫ్రెష్ పుట్టగొడుగుల డీలర్‌షిప్. మష్రూమ్స్ పెంపకం ద్వారా రోజూ ఇంట్లో పనిచేస్తూ 10 వేలు ఆపై ఆదాయం. శిక్షణ ఇచ్చి మష్రూమ్స్ కొంటాం. విత్తనాలు లభించును. ✆ 9966158007.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

తక్కువ పెట్టుబడితో టీ ప్యాకెట్లు అమ్మడం ద్వారా ఎక్కువ లాభం ఆర్జించండి. MSK Tea Co. 33B, Tvakoilst, Thiruvanmiyvr, Chennai-41, Near RTO Park. 09840072722/ 09003020592

అల్కలైన్ వాటర్ ప్యూరిఫైడ్ డిస్ట్రిబ్యూటర్స్ AP లో కావలెను. జిల్లా స్థాయి డిస్ట్రిబ్యూటర్స్ ఎంపిక ఈ నెల 20న విజయవాడలో జరుగును. ఆసక్తి కల్గిన వారు సంప్ర॥ 7331125333

BUSINESS OFFER

Setup your Own Soft Skills Franchise with Min Investment & Earn Regular Income. perfectsoftskills.in ✆ 8639637042/ 9848741400

Learn & Earn in Commodity, Stocks, Forx Trading with Low Brokerage Charges with Free online Technical Analysis Training. Ph: 97038 88872, www.mydemat.com

Goodnews For Internet Users Learn Affiliate & Youtube Earn 30K (PM) WWW.w3cashflow.com ✆ 9966322278/ 8374601125.

అతితక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్‌లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. కుమార్ ఎంటర్‌ప్రైజెస్, Rjy, ✆ 93933 32227, (నో ఛార్జెస్).

శ్రీవారి క్యాండిల్స్: మైనపు వత్తులు తయారుచేసి రోజుకు 1,000/- దాకా సంపాదించుకోవచ్చు. అచ్చు, మైనము మేమే ఇచ్చెదము. క్యాండిల్స్ మేమే కొంటాము. TPT. ✆ 83743 75503, 97005 78299.

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి: ✆ 91339 39828 & 91339 44327.

కంచి, ఆరణి, ఉప్పాడ, ఇక్కత్, గద్వాల్, కలకత్తా వర్క్స్, నైటిస్, పెట్టికోట్స్, లెగ్గిన్స్, చున్నీస్, రేమండ్స్, లెనిన్స్, e.t.c. మ్యానుఫ్యాక్చరింగ్ కాస్ట్‌కు. మహంకాళి టెంపుల్ Sec-Bad. ✆ 8498900930.

మీ ఇంట్లోనే ఉంటూ రో॥ 1000/- to 1500/- సెటప్, ఎల్.ఈ.డి, మొబైల్ బాడి, పేపర్‌ప్లేట్స్, క్యాండిల్, వివరాల కొరకు మీ పేరు, అడ్రస్ SMS చేయండి. కల్పన ఎంటర్ ప్రైజర్స్. 8510998157/ 315

పేపర్ ప్లేట్, పేపర్‌గ్లాస్, మిషన్స్ ద్వారా నెలకు 30,000 సంపాదించే అవకాశం. తాయారయిన వస్తువును మేమే కొంటాం. కోర్టుద్వారా ఎగ్రిమెంట్ చేయబడును. ✆ 99511 33331, భీమవరం.

"లాభదాయక పరిశ్రమలు" అనే పుస్తకంలో డిమాండ్ ఉన్న వందకు పైగా సరికొత్త పరిశ్రమల వివరాలు కావలసిన అనుమతులు, బ్యాంక్‌లోన్ పొందే విధానం, ప్రభుత్వ సబ్సిడిలు, ముద్రయోజన ధర: 299 ✆ 9908703866

WANTED

కడప జిల్లాలో GST సువిధా ప్రొవైడర్ కొరకు జిల్లా వారీగా బిజినెస్ పార్ట్‌నర్స్ కావలెను. ✆ 9866622688, 9849627009, 9866106844.

PERSONAL CLASSIFIEDS

LOST

Syed Imran s/o Syed Abdulla D.No. 3/420, Rajareddy Street, Kadapa YSR District AP Passport No : K6420759 I lost my passport ✆ 9686781192, 9949841662.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ఉచితం లక్కీస్టోన్ - పేరులో స్పెల్లింగ్ కరెక్షన్, సరిచేసిన పేరు DTP ప్రింట్, 19 అదృష్టఅంశాలతో సక్సెస్ సాధించగలరు. ఫీజు: 500. పోస్ట్‌మ్యాన్‌కు చెల్లించి తీసుకోండి. ✆ 9700938014

ప్రముఖ జ్యోతిష్యులు గుంటూరు శర్మ గారిచే ఉద్యోగ, వివాహ, సంతాన, ఆర్థిక సమస్యలకు మీ ఇంటివద్దే పరిష్కారం. సమస్య ఉన్నవారికి మాత్రమే. సంప్ర॥ 96188 53326.

REAL ESTATE

FLAT FOR SALE

950 SFt 2 BHK 5th Flr W/F at Built up Circle @ 2,300/ per SFt with Lift/ Car Parking/ Generator & Wood Work. ✆ 7569397533/ 7842473219.

రాజధానికి ఏరియాలో N.H.5 ప్రక్కన I.T.HUB, హ్యాయ్‌లాండ్‌కి అతి సమీపంలో 2BHK, 3BHK అన్ని వసతులతో కలిగిన డీలక్స్ ప్లాట్స్ కలవు. ✆ 93930 64363

HOUSE FOR SALE

కడప హౌసింగ్‌బోర్డు కాలనీలో డి సెంట్ లొకాలిటిలో 266 గజాలలో MIGH59 ఇల్లు అమ్మబడును. డైరెక్టు సంప్ర॥ 9030718317 / 9493841391.

PLOT FOR SALE

హైద్రాబాద్ హయత్‌నగర్ (మం॥)లో జనచైతన్య, శ్రీమిత్ర, మైత్రివనం, సైబర్‌సిటి, స్టార్‌సిటి, తొర్రూర్, కొహెడ, రామదాస్‌పల్లిలో ప్లాట్లు కొనబడును. ✆ 9951021049/ 9394897637.

శ్రీ సత్యాగ్రూప్స్ నందు 50 నెలల సులభ వాయిదాలతో అతి తక్కువ ధరలో విలువైన ప్లాట్లను మీ సొంతం చేసుకోండి. ✆ 98853 10367.

TOLET

కడప కో-ఆపరేటివ్ కాలనీలో కాలేజీలకు, కోచింగ్ సెంటర్లకు అనువైన బిల్డింగ్ బాడుగకు కలదు. వెంటనే సంప్రదించగలరు. ✆ 9182966706.

ప్రొద్దుటూరు గాంధీరోడ్డు పెట్రోల్‌బంకు ఎదురుగా 1st ఫ్లోర్ వెయ్యిచ॥అడుగుల ఒకేహాల్ ఉన్నది. ఆఫీసులకు వేటికైన ఉపయోగపడును. 9441112096.

SECONDS SALE

కడప NGO కాలనీలోని ప్రెస్టైజ్ స్టోర్డ్ కిచెన్ షోరూమ్ స్టాకుతో కలిపి అమ్మబడును. 98669 40783.

JOBS

Bangalore Car Driver Reqd. 12 Yrs. Experience. Free Stay. Salary 12,000 Plus. Overtime. Call: 09740098064.

Bangalore Guest house Cook 7 Yrs. Experience free stay food Salary 10,000. Call 097400 98064.

తేజ ఆటోషోరూం నందు అనుభవంగల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, సూ॥వైజర్స్, మెకానిక్స్ కడప, ప్రొద్దుటూరులో పనిచేయుటకు కావలెను. 9133308111, 77299 99528.

కడప టౌన్‌లోని హిమాలయ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో పనిచేయుటకు క్వాలిఫైడ్ నర్సులు అనగా B.Sc మరియు GNM సిస్టర్స్ కావలెను. 9440348948.

కడప ప్రముఖ స్కూల్‌లో పనిచేయుటకు టీచర్, అటెండర్, డ్రైవర్ తొందరగా కావలెను. 9502639212, 81793 75021.

ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు గైనిక్ అనుభవం ఉన్న A.N.M, B.Sc & GNM సిస్టర్స్ కావలెను. ✆ 9849284000.

మీరు House wifes, Rtd, Pvt, Govt, Bank, Busines మాసపోర్ట్‌తో SBI నందు 25 నుండి 50 వేల సంపాదన. ✆ 7675044331.

ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు X to PG అర్హత గల అభ్యర్థులు కావలెను. ఆకర్షణీయమైన జీతం, ఉచిత భోజన వసతి కలదు. Cell. 85109 73559, 85109 73845

రాష్ట్రవ్యాప్తంగా GST ప్రాంఛైజీ/ ఉద్యోగ తరహాలో పనిచేయుటకు పురుష అభ్యర్థులు కావలెను. B.Com తో కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి. ప్రాంఛైజీ & సాఫ్ట్‌వేర్ ఫ్రీ. ✆ 9866222633

ప్రముఖ కం॥లో పనిచేయుటకు సూ॥వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీ॥ 17 వేలు. OTతో ఆపైన. రూం+భో॥ ఫ్రీ. Q:5th ఆపైన. 7097123055, 7097422984.

ప్రముఖ Ltd. కం॥లో పనిచేయుటకు IT ఆల్‌ట్రేడ్స్, సూపర్‌వైజర్స్, హెల్పర్స్ కావలెను. రూం + భో. ఫ్రీ. జీ॥ 16 వేలు OTతో ఆపైన. Q: 5th - ఆపైన. సంప్ర॥ 9866192534.

బజాజ్‌అలియాజ్‌లైఫ్ కడప నందు ఉద్యోగాలు కలవు. అర్హత: డిగ్రీ, 25 సం॥ నుండి 40 సం॥లోపు. ఏదైనా 2-4 సం॥ అనుభవం M/F జీతం: 25000. ✆ 7306812727.

తిరుపతి నారాయణాద్రి హాస్పిటల్ నందు పనిచేయుటకు HR Exe, IP Billing Exe, Telecaller, ఎలక్ట్రీషియన్స్, ప్లంబర్లు కావలెను. కాంటాక్ట్. ✆ 70329 97522.

శ్రీరామ్ ఆటోమాల్, కడప నందు పనిచేయుటకు సేల్స్‌మేనేజర్స్ కావలెను. అర్హత ఏదైన డిగ్రీ ఏదైన ఫోర్‌వీలర్, త్రీవీలర్ ఆపైన నందు అనుభవం కల్గిన వారికి ప్రాదాన్యత. Cont : 96666 46122, 98499 81342.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం హైదరాబాద్‌కు సూపర్‌వైజర్లు, అకౌంటెంట్లు, మేనేజర్లు OC, BCలు కావలెను. భోజనం+ వసతి+ మంచి జీతం కలదు. వయస్సు: 30 సం. - 50 సం., చదువు: 10th - డిగ్రీ, నాగోలు. ✆ 95051 24000, 95051 25000.

వంటమనిషి కావలెను. నెల్లూరు ప్రకాశ్‌నగర్‌లో పనిచేయుటకు 35 సం॥ల లోపు వయస్సుగల బ్రాహ్మణ, ఆర్యవైశ్య వంటమనిషి కావలెను. జీతం: రూ. 8వేలు నుండి 10వేల వరకు ఇవ్వబడును. తమ కుటుంబం ఉండుటకు వసతి కలదు. బ్రాహ్మణ ఆర్యవైశ్యులు మాత్రమే. సంప్ర॥ ✆ 99495 56556

ఐఐటి ఫౌండేషన్ కెమిస్ట్రీ బోధించుటకు అనుభవం గల ఉపాధ్యాయులు మరియు 1 నుండి 5 వరకు బోధించుటకు ఉపాధ్యాయులు (లేడిస్) కావలెను. చిన్న పిల్లలను చూసుకుంటూ ఇంట్లో పని చేయుటకు ఇంట్లోనే ఉండే పని మనిషి కావలెను. వెంటనే సం॥ ✆ 9885801061, 7732062689.

తిరుపతిలోని ప్రముఖ వ్యాపార సంస్థ యందు జాబ్స్ కలవు. 1. అకౌంటెంట్ (B.Com/ M.Com. with Tally) 2. రిసెప్షనిస్ట్ (Degree). 3. మిషన్ ఆపరేటర్ (Diploma/ ITI with Electrical/ Electronics). 4. Office Boy (8th to Inter) ఆసక్తిగల వారు మీ పూర్తి బయోడేటాను ఫోను నెంబరు తప్పనిసరిగా వ్రాసి Post Box No.126, S.V.University Post Office, Tirupati Address నకు పంపగలరు

భూమి బజార్ E-కామర్స్ ఆఫీస్‌లో ఫీల్డ్ నందు పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: డిగ్రీ, B-Tech, MBA, జీతం: 12 వేలు + ఇన్‌సెంటివ్స్. ఆసక్తి గల వారు తమ పూర్తి బయోడేటాతో నేరుగా సంప్రదించగలరు. సెల్: 99498 81884, bhumiopportunities@gmail.com

MARKETING / SALES

Wanted Sales Representative with Good Experience for Gold Medal Vermicelli Company. Contact 9543006157

FACULTY / TEACHERS

రాయచోటి Annoor ఫౌండేషన్ స్కూల్: Wanted లేడీ టీచర్స్ for ప్రైమరీ క్లాసెస్. B.Ed & TTC experienced & freshers.✆ 7207506400.

Wanted Teachers for teaching Firstclass and English, Hindi and Science for 3rd to 8th class English medium please contact immediately 8341146096, 9059820426, Kadapa.

MEDICAL

Medical Job Fair Wanted BHMS Doctors for Croporate Homeopathy Clinic Best Salary with Accomodation ✆ 9052542325

HEALTH CARE — A Special Feature on ఆరోగ్యమే మహాభాగ్యం

GENERAL

డా॥మహబూబ్‌భాషా, MS, DNB, FAIS, FAGES. కడుపు నొప్పి, లివర్ అల్సర్ వ్యాధుల స్పెషలిస్ట్. ఎండోస్కోపిక్ - కొలనోస్కోపిక్, ల్యాప్రోస్కోపిక్ సర్జన్. NTR సర్కిల్, కడప. Ph: 08562-274459.

శ్రీ రమాదేవి హాస్పిటల్ తిరుపతి
APSRTC ఉద్యోగులు, విశ్రాంతి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులకు నగదు రహిత వైద్యం
కార్మిక రాజ్య బీమా సంస్థ ESI చే గుర్తింపు ESI లబ్ధిదారులకు నగదు రహిత వైద్యం
BSNL ఉద్యోగులకు నగదు రహిత వైద్యం
హెల్త్ ఇన్సూరెన్స్ కలిగిన పాలసీదారులకు నగదు రహిత వైద్య చిత్సలు
EHS పథకం ద్వారా ఫ్రీగా మోకాళ్ళు, తుంటి, కీళ్ల మార్పిడి ఆపరేషన్లు చేయబడును.
ఎముకలు - మెదడు శస్త్రచికిత్సలు
98496 77970

ENT

డా॥ కలికిరి అశోక్‌రెడ్డి, M.S. (ENT): చెవి, ముక్కు, గొంతు వైద్యనిపుణులు. శ్రీ సురక్ష హాస్పిటల్, 490 'ఎ', రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. ✆ 91602 38669.

EYE

సప్తగిరి ఐ కేర్ సెంటర్, 746-F, తిరుమల బైపాస్ రోడ్, తిరుపతి. డా॥ పి.ఎ.ఎస్.చలపతిరెడ్డి, M.S. (Opth), కంటి వైద్య నిపుణులచే కంటిపరీక్షల ఆపరేషన్లు మరియు జర్మన్ టెక్నాలజీతో పవర్ అద్దాలు వాడుచున్నవారికి లాసిక్ లేజర్ చికిత్స చేయబడును. వీరు Madurai, Banglore, Chennai, ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి, హైదరాబాద్‌లలో ప్రత్యేక శిక్షణ పొందినారు. గవర్నమెంటు ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సం॥ ✆ 98490 12366, 0877-2280488. సం॥ వేళలు: సా॥ 3 to 9 P.M.

PLASTIC SURGERY

డా॥ ఎస్.శిరీషా, M.S. (G.S.), M.Ch. (Plastic Surgery) ప్లాస్టిక్, కాస్మటిక్, బర్న్‌కి ఆపరేషన్లు చేయబడును. శిరీషా ప్లాస్టిక్ & కాస్మటిక్ సర్జరి క్లినిక్ ✆ 0877-2227444, 94902 08144.

CHEST PHYSICIAN

డా॥ గండికోట గురుప్రసాద్, M.D. (చెస్ట్), ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు. శ్రీ సన్‌షైన్ హాస్పిటల్, #18-1-50, (రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన), K.T.రోడ్డు, తిరుపతి. ✆ 0877 2223070, 80999 37397.

S.V. కంప్యూటరైజ్డ్ అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి. డా॥ ఎస్.సుబ్బారావు, M.D. Chest శ్వాసకోశ వ్యాధుల నిపుణులు- వీడియో బ్రాంకోస్కోపి Sleep Study (గురకవ్యాధి), RICU 24 గంటలు అత్యవసర కేసులు చూడబడును. రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. ✆ 0877- 2254208, Cell: 94414 86168.

డా॥ ఎస్.సూర్యప్రకాష్
DNB, DTCD, FCCP
ఊపిరితిత్తులు, ఆస్తమా, నెమ్ము స్పెషలిస్ట్
రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు ఫీజు రీ ఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు.
సూర్య మల్టీస్పెషాలిటీ & ఎమర్జెన్సీ హాస్పిటల్
10-13-516, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి. ✆ 0877-2280567

CARDIOLOGY

డా॥ సి.వెంకటరమణ, M.D., D.M. (కార్డియాలజి), ప్రముఖ గుండె వైద్యనిపుణులు. సంపూర్ణ గుండె చికిత్స, 2D ఇకో, చిన్నపిల్లల గుండె స్కానింగ్, అంజియోగ్రామ్, అంజియోప్లాస్టి, వెంటిలేటర్ సదుపాయం, 24 గం॥ ఇంటెన్సివ్ కేర్ సదుపాయం, APSPDCL, గవర్నమెంటు ఉద్యోగస్తులకు రీఇంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. గుండెకు సంబంధించిన ఏ సమస్యకైనా సంప్ర॥ వెంకటరమణ హార్ట్ & మెటర్నిటీ హాస్పిటల్, 10-3-206/A3/A, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి. ✆ 94901 09100, 0877-2258183.

NUERO

Dr. T.M.NAGESH, M.D. D.M. (Neuro) 24 Hrs. స్ట్రోక్ కేర్ సెంటర్, న్యూరో ఎమర్జెన్సీ, ఐ.సి.యు., పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి వంటి సమస్యలకై APSPDCL, గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సం॥ పద్మావతి మల్టీ స్పెషాలిటీ క్లినిక్, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్, తిరుపతి. ✆ 0877 2230331, 2231599.

డా॥ మహేశ్వర్‌రెడ్డి, న్యూరోసర్జన్‌గారిచే NTR వైద్యసేవ ఆరోగ్యశ్రీ EHS సౌకర్యముగల పేషెంట్లకు తలలో, మెదడులో గడ్డలకు Brain Tumour, తలలో నీరు Hydrocephalus కు నారాయణాద్రి హాస్పిటల్, తిరుపతినందు ఉచితంగా ఆపరేషన్ చేయబడును. ✆ 90008 74270.

రవి న్యూరో & ఎమర్జెన్సీ హాస్పిటల్
24 గం॥ స్ట్రోక్ కేర్ సెంటర్
పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి వంటి సమస్యలకై సంప్రదించండి.
డా॥ రవిశేఖర్‌రెడ్డి, MD, DM (న్యూరో)
576, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి.
✆ 0877-2226668, 9394831151

సుధాకర్ న్యూరో క్యూర్
- పక్షవాతం, మూర్ఛ వ్యాధి
- తలనొప్పి, మెడనొప్పి, నడుము నొప్పి
- నరముల కండరముల జబ్బులు
- మెదడు మరియు వెన్నెముక ఇన్‌ఫెక్షన్లు
- తల, కాళ్లు, చేతులు వణుకు
- మతిమరుపు
- నిద్ర మరియు మానసిక సమస్యలు

డా॥ ఎం.సుధాకర్ రావు
M.D.(Gold Medalist), DM-Neurology
Ex- Assistant Professor , SVIMS,TPT
10-13-559/ఎ,ప్రమీలా హాస్పిటల్ ఎదురుగా కొట్టకొమ్మల వీధి, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి.
ఫోన్: 0877-2250600, 9246770603

JOINT REPLACEMENT

డా॥ వి.సునందకుమార్‌రెడ్డి, M.S. Ortho గారిచే EHS, APSPDCL, ESI మరియు ఇతర CGHS సౌకర్యము గల ఉద్యోగస్తులకు, పెన్షనర్లకు, వారి కుటుంబసభ్యులకు అత్యాధునిక పరికరమును ఉపయోగిస్తూ కీళ్లమార్పిడి ఆపరేషన్లు ఇప్పుడు నారాయణాద్రి హాస్పిటల్ నందు ఉచితంగా చేయబడును. ✆ 77998 10108.

RHEUMATALOGY

డా॥ పి.దామోదరం, MDDM (NIMS), రుమటాలజిస్ట్, కీళ్ళవాతం నిపుణులు. శుభోదయ రుమటాలజి హాస్పిటల్, Opp. SBH, రామానుజం సర్కిల్ దగ్గర, తిరుచానూరు రోడ్డు, తిరుపతి. ✆ 77023 22499.

GYNOCOLOGY

డా॥ ఐ.ఇందిర, M.D., D.G.O. స్త్రీల వైద్య నిపుణులు: సాధారణ కాన్పులు, గర్భిణీ స్త్రీల సమస్యలు, పిల్లలు లేనివారికి ప్రత్యేక చికిత్స. శ్రీ సన్‌షైన్ హాస్పిటల్, #18-1-50, రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన, K.T.రోడ్డు, తిరుపతి. ✆ 0877 2223070, 93936 23070.

TOURS & TRAVELS

2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారక, 5/9 & 22/9 చార్‌ధామ్, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ పుష్కర యాత్రలు. 22/9 శ్రీలంక. సాయిచరణ్ ✆ 93983 36779.

ముంబై & గుజరాత్. 14/9 ట్రైన్ రూ. 5500 గేట్ వే ఇండియా, సిద్ధి వినాయక, ద్వారక, సోమ్‌నాద్, నాగేశ్వర్, పోర్‌బందర్, భావ్‌నగర్ - సముద్రంలో శివలింగాలు. రవి టూర్స్ ✆ 8096513988

Singapore & Malaysia @ 49,999/- Dubai & Abudhabi @ 49,999/- Bangkok, Pattaya & Phuket @ 39,999/- Kakani Holidays P.Ltd. ✆ 97016 95555.

శ్రీలంక రామాయణ యాత్ర & శాంకరీదేవితో @ 33,999/- శోభన, ద్వారక, ఉజ్జయిని & ఓంకాళేశ్వరితో @ 14,999/- కాకాని హాలిడేస్ ప్రై॥ లిమిటెడ్. ✆ 91779 42424.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ముగిసిన ఫుట్‌బాల్ శిక్షణ

కడప క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ అండర్-14 ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ జిల్లా జట్టుకు ఎంపికై శిక్షణ ముగించుకున్న విద్యార్థులందరూ అనంతపురంలోని ఆర్డీటీ గ్రౌండ్స్‌లో ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు టోర్నీలో పాల్గొనాల్సి ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. శనివారం సాయంత్రం జరిగిన ఫుట్‌బాల్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ అసోషియేషన్ ఛైర్మన్ తోటక్రిష్ణ, క్రీడా పాఠశాల ప్రత్యేక అధికారి నటరాజరావ్, ఛీఫ్ కోచ్ ప్రసాద్‌రెడ్డి, ఫుట్‌బాల్ అసోషియేషన్ అధ్యక్షుడు మహ్మద్ హుస్సేన్, కోచ్ శ్రీహరి, ఆర్గనైజింగ్ కార్యదర్శి డానియల్ ప్రదీప్ అనిల్ పాల్గొన్నారు. క్రీడాకారులను అభినందించారు.

మనవడి చేతిలో తాత హతం

తాళ్లపల్లె(వేంపల్లె), న్యూస్‌టుడే: మనవడి చేతిలో తాత హతమైన ఘటన వేంపల్లె మండలం తాళ్లపల్లెలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన పెద్దగంగన్న(70)ను అతని మనవడు మైఖేల్ మదన కామరాజు కట్టెతో తలపై కొట్టి హతమార్చాడు. పోలీసుల కథనం మేరకు.. పెద్దగంగన్నకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె. జీవితాంతం కష్టపడి పనిచేసిన ఆయన ముగ్గురు కుమారులకు ఆస్తి పంపకాలు చేసి తన జీవనానికి ఒక ఇళ్లు, రెండు ఎకరాల పొలం కేటాయించుకున్నారు. పెద్దకుమారుడు వెంకటసుబ్బయ్య భార్య గంగాదేవి మృతి చెందడంతో అతని కుమారులు గంగయ్య, మైఖేల్ మదన కామరాజులను తనవద్దే ఉంచుకొని వారిని పోషిస్తూ ఉండేవాడు. ఈ క్రమంలో ఒక్కగానొక్క కూతురి భర్త అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో తన కుమార్తె సుధావతి, మనవరాళ్లను కూడా ఆయనే పోషిస్తున్నాడు. ఈ నేపథ్యంలో తనవద్ద ఉన్న రూ.లక్ష నగదుతో పాటు రెండెకరాల పొలాన్ని విక్రయించి మనవరాళ్లకు పెళ్లిళ్లు చేయాలని నిశ్చయించుకున్నాడు. ఈ విషయమై మనవడు మైఖేల్ మదన కామరాజు అడ్డు తగిలాడు. శుక్రవారం రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న పెద్దగంగన్నపై అతడు కట్టెతో దాడి చేసి పరారయ్యాడు. తీవ్రంగా గాయపడిన వృద్ధుణ్ని చికిత్స నిమిత్తం వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మనవడిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసులు తెలిపారు.

ఆస్తి తగాదాలే కారణం



మనవడి చేతిలో హత్యకు గురైన పెద్ద గంగన్న

వృద్ధురాలి మీదపడ్డ మృత్యువు

☆ స్తంభం ఎక్కిన లైన్‌మెన్.. విద్యుదాఘాతం

☆ వృద్ధురాలిపై పడడంతో ఆమె అక్కడికక్కడే మృతి

కడప నేరవార్తలు, గ్రామీణ, న్యూస్‌టుడే: కడప అక్కాయపల్లెలోని శాస్త్రినగర్‌కు చెందిన ఎస్.నారాయణమ్మ (78) తన కొత్త ఇంటికి విద్యుత్తు మీటరు బిగించాలని విద్యుత్తు అధికారులు దరఖాస్తు పెట్టుకోగా శనివారం సంబంధిత జూనియర్ లైన్‌మెన్ మల్లికార్జున్ విద్యుత్తు మీటర్ బిగించేందుకు వచ్చాడు. విద్యుత్తు నియంత్రిక వద్ద అతను విద్యుత్తు సరఫరాను సరిగా ఆఫ్ చేయలేదు. పైగా అక్కడ ఓ మనిషి పెట్టాలి. కానీ మల్లికార్జున్ విద్యుత్తు నియంత్రిక వద్ద ఎవరినీ పెట్టకుండా.. సరఫరా నిలిపి వేయకుండానే స్తంభం ఎక్కాడు. మీటరుకు విద్యుత్తు తీగలను సర్వీసు తీగను అతికిస్తుండగా విద్యుదాఘాతం సంభవించడంతో అతను విద్యుత్తు స్తంభానికి అయిదారడుగుల దూరంలో పడ్డాడు. కానీ ఆ ప్రాంతంలో ఇంటి యాజమానురాలు నారాయణమ్మ కూర్చొని ఉండగా సరిగ్గా ఆమెపై పడడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ప్రమాదంలో గాయపడిన మల్లికార్జున్‌ను నగరంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి వెన్నుముక, ఊపిరితిత్తులు దెబ్బతిన్నాయని చెప్పడంతో హుటాహుటిన వేలూరులోని సీఎంసీ ఆసుపత్రికి తరలించారు. అకారణంగా నారాయణమ్మ చనిపోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఈ విషయంపై 'న్యూస్‌టుడే' విద్యుత్తు ఎస్ఈ శివప్రసాద్‌రెడ్డిని వివరణ కోరగా అక్కడ ఏమి జరిగిందో విచారిస్తామన్నారు. విద్యుత్తు ఆఫ్ చేశాడా లేదా.. ఒక మనిషి విద్యుత్తు నియంత్రిక వద్ద ఉంచాడా లేదా అనే కోణంలో విచారిస్తామని చెప్పారు.



మృతి చెందిన ఎస్.నారాయణమ్మ

పాలకొండల్లో శ్రావణ మాసోత్సవాలు



ప్రత్యేక అలంకరణలో పాల కొండ్రాయ స్వామి

కడప ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: శ్రావణ మాస ఆఖరి శనివారం సందర్భంగా పాలకొండ్రాయుని సన్నిధిలో లక్ష్మీ నారాయణ హవణం (హోమం) ఘనంగా జరిగింది. స్వామి వారి దర్శనానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కొండలో ఎక్కడ చూసినా భక్తుల కోలాహలమే కనిపించింది. ఉదయం నుంచే భక్తులు కొండకు పెద్ద ఎత్తున చేరుకున్నారు. మొక్కుబడి ఉన్న భక్తులు కొండ ప్రారంభం నుంచి స్వామి వారి ఆలయం వరకు దారి పొడవునా పాలు పోసుకుంటూ స్వామి వారి సన్నిధికి చేరి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా దర్శించుకున్నారు. చివరి వారం కావడంతో ఇతర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున హాజరై పాలకొండకు చేరుకుని స్వామి సన్నిధిలో తలనీలాలు సమర్పించారు. ఆలయ ఈవో శ్రీధర్ భక్తుల సౌకర్యార్థం కొండపై అన్ని ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీధర్, ఆలయ అర్చకులు యోగేష్ శర్మ, ఆయల కమిటీ సభ్యులు, అన్నదాతలు పాల్గొన్నారు.



స్వామి వారి సన్నిధిలోని బలిపీఠం వద్ద ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు



మెట్లదారి పొడవునా పాలు పోస్తున్న భక్తులు

బస్సును ఢీకొన్న లారీ

10 మందికి గాయాలు

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటి పట్టణ సమీపంలోని లక్కిరెడ్డిపల్లె-రాయచోటి ప్రధాన రహదారిపై ఉన్న రింగు రోడ్డు కూడలిలో శనివారం సాయంత్రం జరిగిన రహదారి ప్రమాదంలో 10 మంది ప్రయాణికులు స్వల్పంగా గాయపడ్డారని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. రాయచోటి వైపు నుంచి గండి ఉత్సవాలకు ప్రయాణికులతో వెళ్తున్న ప్రత్యేక బస్సు రింగు రోడ్డు కూడలి వద్దకు రాగానే కడప వైపు నుంచి వస్తున్న లారీ ప్రమాదవశాత్తు బస్సును ఢీకొందన్నారు. ప్రమాదంలో రాయచోటికి చెందిన లోహిత(19), దూదేకులపల్లికి చెందిన మానస్వతి(4), చిన్నమండెంకు చెందిన భార్గవి(5)లతో పాటు మరో 7 మందికి స్వల్ప గాయాలైనట్లు వారు పేర్కొన్నారు. కూడలి వద్ద అప్రమత్తత లేకపోవడంతోనే ఈ వాహనాలు ప్రమాదానికి గురైనట్లు ప్రాథమిక సమాచారం ద్వారా వెల్లడైందన్నారు. గాయపడిన వారిని రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ట్రాఫిక్ ఎస్.ఐ రవి పేర్కొన్నారు.



రాయచోటి-లక్కిరెడ్డిపల్లె ప్రధాన రహదారిలోని రింగు రోడ్డు కూడలిలో ప్రమాదానికి గురైన లారీ, బస్సు

బీజేవైఎం రాష్ట్ర క్రీడా కన్వీనరుగా సమరనాథ్‌రెడ్డి

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) రాష్ట్ర క్రీడ కన్వీనరుగా కె.సమరనాథ్‌రెడిని నియమించారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి ఈ ఉత్తర్వులను ఇచ్చారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో యువత ఎదుర్కొంటున్న అనేక సమస్యలు, సవాళ్లను అన్వేషించి పార్టీ దృష్టికి, ప్రభుత్వం దృష్టికి, స్థానిక అధికారుల దృష్టికి సమస్యలను తీసుకు రావాలన్నారు. అలాగే ఆ సమస్యల పరిష్కరించి భాజపాను రాష్ట్రంలో విస్తరింపజేయాలన్నారు. ఈ ఉత్తర్వులను భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్‌రెడ్డి చేతుల మీదుగా శనివారం స్థానిక భాజపా కార్యాలయంలో సమర్‌నాథ్‌రెడ్డి అందుకున్నారు. కార్యక్రమంలో భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కపిలేశ్వరయ్య, బీజేవైఎం జాతీయ కార్యవర్గ సభ్యుడు నాగోతు రమేష్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగారెడ్డి శ్రీరామచంద్రారెడ్డి, బీజేపీ సీనియర్ నాయకుడు అల్లపురెడ్డి హరినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిజాయతీ చాటుకున్న ఆటో డ్రైవర్

ఎనిమిది తులాల బంగారు నగల అప్పగింత

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆటోలో మరచిపోయిన 8 తులాల బంగారు నగలను ఆటో డ్రైవర్ తిరిగి పోలీసులకు అప్పగించి తన నిజాయతీని చాటుకున్నారు. పోలీసులు ఆటో డ్రైవర్ దంపతులను సన్మానించారు. రెండో పట్టణ ఎస్సై రుషేంద్ర బాబు వివరాల మేరకు.. వేంపల్లెకు చెందిన సయ్యద్‌బాషా శుక్రవారం వేంపల్లె నుంచి కడపకు వచ్చి బిల్టప్ వద్ద దిగి అక్కడ ఆటో ఎక్కి ఆల్మాస్‌పేట పాఠశాల వద్ద దిగాడు. అతను దిదిగేటప్పుడు 8 తులాల బంగారు నగలున్న బ్యాగును ఆటోలో మరచి పోయాడు. శనివారం ఆంజినాయక్ ఆటోను శుభ్రం చేస్తుండగా బ్యాగును గమనించాడు. అందులో బంగారు నగలున్నాయి. వాటిని ఇంట్లో పెట్టి గండికి వెళ్లాడు. అనంతరం వచ్చి బంగారు నగలను పోలీసులకు ఇచ్చారు. డీఎస్పీ మాసూంబాషా చేతుల మీదుగా బంగారు నగలను బాధితులకు అప్పగించి, ఆటోడ్రైవర్ దంపతులను డీఎస్పీ అభినందించారు. కార్యక్రమంలో అర్బన్ సీఐ భాస్కర్‌రెడ్డి, తాలూకా ఎస్సై రాజ రాజేశ్వరరెడ్డిలున్నారు.



ఆటోడ్రైవర్ దంపతులను సన్మానిస్తున్న డీఎస్పీ, పోలీసులు

'పక్కా' ప్రగతి పడక

(మొదటిపేజీ తరువాయి) రద్దు చేసి మళ్లీ కొత్తవారికి అవకాశం కల్పిస్తున్నారు. దాంతో ప్రగతి జోరందుకోలేదు.

◆ జిల్లాలో పక్కాగృహాల పురోగతి చూస్తే మూడడుగులు ముందుకు.. ఆరడుగులు వెనక్కి అన్నట్లు సాగుతున్నాయి. ఇంటి జాగా కొరత కారణంగా కొంతమంది చేపట్టలేదు. పేదరికంతో చేతిలో డబ్బులేక, ఆర్థిక సమస్యలతో మరికొందరు నిర్మించుకోలేదు. జిల్లాలో 2014-15 నుంచి ఇప్పటి వరకు 43,085 పక్కాగృహాలు మంజూరు చేశారు. 33,530 మంది ముందుకొచ్చారు. 13,817 మంది నుంచి ధనాగారాల ఖాతాలను సేకరించాల్సి ఉంది. 1,348 మంది అసలు నిర్మాణాలు మొదలు పెట్టలేదు. గుంత దశలో 2,850, పునాదుల్లో 2,621, కిటికీ స్థాయిలో 300, పైకప్పు దశలో 5,737, పైకప్పు వేసినవి 6,528, మరుగుదొడ్లు నిర్మించుకున్నవి 299 ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకు బిల్లుల రూపంలో రూ.96.49 కోట్లు చెల్లించారు. రూ.4.79 కోట్ల విలువ చేసే 2,12,351 సిమెంటు బస్తాలను లబ్ధిదారులకు ఇచ్చారు. నిర్మాణ సామగ్రికి రూ.1,53,83,083, పరిపాలన రుసుం, లబ్ధిదారుల వాటా రూ.5,02,99,530 ఖర్చు చేశారు. మూడున్నరేళ్లలో గృహనిర్మాణ శాఖ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కలిపి రూ.106.68 కోట్లు వెచ్చించారు.

ఏమిస్తారంటే.. : ఎన్టీఆర్ గ్రామీణ గృహ పథకంలో 200 చదరపు అడుగులు నిర్మించుకునే ఇంటికి రూ.1.50 లక్షలు చెల్లిస్తారు. అందులో రాష్ట్ర ప్రభుత్వం రూ.95 వేలు ఇస్తుంది. ఉపాధి హామీ పథకంలో రూ.55 వేలు ఇవ్వనున్నారు. రోజుకి వేతనం రూ.194 లెక్కన 90 రోజులకు రూ.17,460, ఇటుకలు కొనుగోలుకు రూ.25,540, మరుగుదొడ్డికి రూ.12 వేలు ఇస్తారు. పునాది దశకు రూ.20,432, గోడల దాకా వస్తే రూ.57,136, పైకప్పు వేస్తే రూ.45,432, పూర్తైయితే రూ.12 వేలు, మరుగుదొడ్డి నిర్మించుకుంటే రూ.15 వేలు వంతున దశలవారీగా చెల్లిస్తారు. ఎన్టీఆర్ గ్రామీణ్ (పీఎంఏవై)లో ఒక ఇంటికి రూ.2 లక్షలు చెల్లించాలని నిర్ణయించారు. 275 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించుకోవాలి. కేంద్రం రూ.72 వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.48 వేలు, ఉపాధిలో రూ.58,260, మరుగుదొడ్డికి అదనంగా మన ప్రభుత్వం రూ.3 వేలు, ధనాగారం రుణం రూ.18,740 ఇస్తారు. ఈ పథకంలో పునాది వేసుకుంటే రూ.25,432, ఆ తర్వాత కిటికీ వరకు వస్తే రూ.75,396, పైకప్పు వేస్తే 65,342, పూర్తి కాగానే రూ.18,740, మరుగుదొడ్డికి రూ.15 వేలు ఇవ్వాలని ప్రభుత్వాలు అనుమతిచ్చాయి.

నిర్మాణం మందగమనం : నందలూరు మండలంలో నిరుడు 322 మంజూరు చేయగా 216 మంది నిర్మించుకుంటామని అంగీకరించారు. ఇంకా 79 మంది చేపట్టలేదు. ఒంటిమిట్టలో 107 రాగా ఇంకా 16 మంది మొదలు పెట్టలేదు. ఇక్కడ 15 మంది పూర్తి చేశారంతే. రాజంపేట మండలంలో 353 మందికి అనుమతిచ్చారు. 239 మంది ముందుకొస్తే ఇప్పటికీ 44 మంది పునాది రాళ్లు వేయలేదు. వీరబల్లిలో 166 కేటాయించగా 44 మంది ముహూర్తం కుదరలేదని కొబ్బరికాయ కొట్టలేదు. ఇక్కడే కాదు సుమా జిల్లా వ్యాప్తంగా పనుల్లో మందగమనం కనిపిస్తుంది.

ఎంపిక పూర్తయ్యేదెన్నడు : 2017-18 సంవత్సరానికి 12,100 పక్కాగృహాలను మంజూరు చేశారు. 7,590 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. 375 మంది చేపట్టారు. ఈ పథకంలో రూ.7,05,140 ఖర్చు చేశారు. 2018-19 కోటాలో 9,250 రాగా 4,621 మందికి పరిపాలనామోదం లభించింది. 150 మంది మొదలు పెట్టగా రూ.45,072 వెచ్చించారు.

పనుల్లో వేగం పెంచుతాం

నిరుడు నిరుపేదలకు పక్కాగృహాలు మంజూరు చేయగా 75 శాతం మంది ముందుకొచ్చారు. ఇంకా 25 శాతం మంది చేపట్టని మాట వాస్తవమే. ఎవరైతే చేపట్టలేదో గుర్తించి వారిలో అవగాహన కల్పిస్తాం. 2017-18గాను 12,100 రాగా 7,590 మందికి, 2018-19 సంవత్సరానికి 9,250 కేటాయించగా 4,621 మంది అర్హులను గుర్తించి మంజూరు చేశాం. ఈ నెలాఖరుకు ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తాం. ఉపాధి బిల్లుల చెల్లింపునకు ప్రత్యేక వ్యవస్థ అందుబాటులోకి వచ్చింది. ఇదివరకు డ్వామా పర్యవేక్షణలో చెల్లింపులు జరిగేవి. రెండు నెలల క్రితం ఆ బాధ్యతను గృహ నిర్మాణ శాఖకు అప్పగించారు. దీనిపై ఇప్పటికే క్షేత్రస్థాయిలో పని చేసే సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చాం. ఎక్కడా కూడా అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నాం. బిల్లుల చెల్లింపులపై దృష్టి సారించాం.

-ఎస్వీఆర్ ప్రసాద్, పథక సంచాలకుడు, గృహ నిర్మాణ శాఖ, కడప

సహకార వ్యాపారం ఢమాల్

(మొదటిపేజీ తరువాయి) ఖాళీ చెక్కులను, అగ్రిమెంట్, బ్యాంక్ ఖాతా పుస్తకాలను తీసుకుంటారు. వ్యాపారానంతరం లావాదేవీలను సరిచూసుకుంటుంటారు.

పడిపోయిన వ్యాపారం : డీసీఎంఎస్ పరిధిలో నడిచే రైతు వినిమయ కేంద్రాల నుంచి చేసే ఎరువులు, విత్తన వ్యాపారం పడిపోతూ వస్తోంది. అందుకు కేంద్రాలు సరిగ్గా దృష్టి సారించలేదనేది సుస్పష్టం. గత ఏడాది రమారమి రూ.3 కోట్ల వ్యాపారం జరిగింది. అదే ఈ ఏడాది కేవలం రూ.15 లక్షలతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఎరువులు, విత్తనాలు కలిపి 2016-17లో సుమారు రూ.70 కోట్ల వ్యాపారం చేశారు. ఈ రెండు రకాల వ్యాపారంలో ఈ సారి ఇప్పటి వరకు కేవలం రూ.15 కోట్లతోనే ముగించాల్సి వచ్చింది. జిల్లావ్యాప్తంగా తన 13 గోదాముల్లో ఎరువులు, విత్తనాలను నిల్వ ఉంచి అవసరమైన మేరకు కేంద్రాలకు సరకును డీసీఎంఎస్ అందిస్తుంటుంది. వ్యాపారం తగ్గడానికి అందుబాటులో ఉన్న వనరులను కేంద్రాలు అందిపుచ్చుకోలేకపోవడం ఒక కారణమైతే ఈ సారి ఖరీఫ్ కాలం దెబ్బతినడం మరో కారణమైంది.


వ్యాపారం పెంచుతాం : గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది వ్యాపారం తగ్గిన మాట వాస్తవమేనని డీసీఎంఎస్ జిల్లా అధికారి మహబూబ్‌పీర్ అన్నారు. 'న్యూస్‌టుడే'తో ఆయన మాట్లాడుతూ.. వ్యాపారం చేసుకుంటే అన్ని వనరులు జిల్లాలో అందుబాటులో ఉన్నాయన్నారు. రైతు వినిమయ కేంద్రాల నుంచి రైతులకు ఎరువులు, విత్తనాలను అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చేవి కొన్నైతే నేరుగా ఎరువుల సంస్థల నుంచి కొన్ని రకాలు వస్తుంటాయన్నారు. అన్ని కలిపి కేంద్రాలకు పంపిస్తుంటామన్నారు. వ్యాపారాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు.

అప్రమత్తతే ఆయుధం



సమయస్ఫూర్తి ప్రదర్శిస్తే ఆటకట్టించొచ్చు

బంగారు శుద్ధి మోసం.. నమ్మితే తప్పదు నష్టం



కడప నగర పరిధిలోని మాజీ మంత్రి సాయిప్రతాప్ ఇంటి సమీపం లోని జేవీనగర్‌లో గత నెల 30వ తేదీ బంగారు నగలకు మెరుగు పెడతామని మూడు తులాల బంగారు నగలతో దొంగలు ఉడాయించారు. జేవీ.నగర్‌కు వచ్చిన ఇద్దరు వ్యక్తులు అయిదుగురు మహిళలకు చెందిన బంగారు, వెండి నగలకు మెరుగులు పెట్టించారు. వెండి పరికరాలకు రూ.25, బంగారుకు రూ.50 చొప్పున ఇస్తే మెరుగు పెడతామని చెప్పారు. మరో మహిళ ఇంట్లోని మూడు తులాల బంగారు నగలకు కూడా మెరుగుపెట్టి చల్లార్చడానికి నీటిలో వేశారు. అనంతరం కొబ్బరినూనె తెమ్మని చెప్పారు. ఆమె ఇంట్లోకి వెళ్లిన వెంటనే మూడు తులాల బంగారు నగతో ఉడాయించారు. దీంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటన జరిగి 20 రోజులైనా నిందితుల జాడ లేదు.

ఎన్జీవో కాలనీ, (కడప, న్యూస్‌టుడే): బంగారు శుద్ధి చేస్తామని గుర్తు తెలియని వ్యక్తులు రావడం ముందుగా వెండి వస్తువులను కడిగి తళతళ మెరిపిస్తారు. ఆ తరువాత బంగారు వస్తువులతో ఉడాయిస్తారు. ఇది చాలా ఏళ్లుగా జరుగుతున్న తతంగమే. అయినా మహిళలు ఇంకా అలాంటి వారినే నమ్ముతున్నారు. విలువైన బంగారు నగలను దొంగలకు అప్పనంగా అప్పగిస్తున్నారు. జిల్లాలో ఇప్పటికే చాలా మంది ఇలాంటి శుద్ధి మోసానికి బలయ్యారు.. బలవుతున్నారు. తాజాగా నగరంలోని రాజారెడ్డి వీధికి చెందిన ఒక మహిళ మోసగాళ్లను నమ్మి ఐదు తులాల బంగారాన్ని పోగొట్టుకుంది. ఈ తరహా దొంగల మోసాల బారిన పడి తీవ్రంగా నష్టపోతున్నారు. అయినా గానీ మహిళల్లో ఎంత మాత్రం చైతన్యం రావడంలేదు. బంగారం శుద్ధి దొంగలు తమ పనిని ఇంకా కొనసాగిస్తూనే ఉన్నారు. ఇలాంటి వారి ఆట కట్టించాలంటే అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది.



బంగారం శుద్ధి చేసే విధానం

బంగారం కడగే వాళ్లు వీధుల్లో ఉంటారా..?

ఉండరనే చెప్పాలి.. ఎందుకంటే నగలను తరచూ కడిగించే అవసరం ఉండదు. ఒకవేళ ఆ అవసరమే ఉంటే తెలిసిన బంగారు దుకాణానికి వెళ్లి శుద్ధి చేయించుకుంటే సరిపోతుంది. కానీ బంగారు ఆభరణాలను కడిగే వారు వీధుల్లో తిరగరన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలి. ఒక వేళ ఎవరైన శుద్ధి చేస్తామని వస్తే మాత్రం ఖచ్చితంగా వాళ్లు దొంగలని నిర్ధారించుకోవాలి. కాదని ఇంట్లో దాచిన నగలు వారి చేతిలో పెడితే మాత్రం మోసపోయినట్టే లెక్క. ఇప్పటి దాకా వందలో సంఖ్యలో ఇలాంటి మోసాలు జరిగాయి.

వీరు స్పందిస్తే అందరికీ చేరుతుంది

అన్ని చోట్ల ఇలాంటి దొంగతనాలు జరుగుతున్నా ఇంకా మహిళలు తమ నగలను తీసి దొంగల చేతిలో పెడుతున్నారంటే విషయం అందరికీ తెలిసి ఉండకపోవచ్చు. పత్రికలో పుంఖాను పుంఖాలుగా వార్తలు వస్తున్నా నిరక్షరాస్యులైన మహిళలకు చేరట్లేదు. అందరికీ తెలవాలంటే సర్పంచులు, మహిళా సంఘాలు ముందుకు రావాలి. యువకులు కూడా స్పందించాలి. కొంత శ్రద్ధ తీసుకుంటే శుద్ధి మోసాలు అరికట్టవచ్చు.


శుద్ధిపేరిట ఇలా మోసం చేస్తారు..

సర్పంచులు దండోరా వేయించండి

గ్రామాల్లో దండోరా వేస్తే ప్రతి ఒక్కరూ విషయం ఏంటోనని ఆసక్తి చూపుతారు. చక్కగా వినిపించకుంటే విషయం ఏంటీ అని అడిగిమరి తెలుసుకుంటారు. అయితే ఇప్పుడు సర్పంచులు ఈ బంగారు శుద్ధి చేసే దొంగలు వస్తుంటారని ఎవ్వరొచ్చిన నమ్మొద్దని దండోర వేస్తే గ్రామల్లోని ప్రతి ఇంటికి ప్రతి మనిషికి తెలిసిపోతుంది. జిల్లాలో ఉన్న 790 పంచాయతీల్లో ఇలా దండోరా వేస్తే దాదాపుగా ప్రతి ఒక్కరు అప్రమత్తమవుతారు.

మహిళా సంఘాలు గుర్తు చేయాలి

పల్లెల్లోనూ, పట్టణాల్లోనూ దాదాపుగా నూటికి 90 శాతం మంది స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్నారు. ప్రతి నెలా వీరి సమావేశాలు జరుగుతాయి. ప్రతి సమావేశంలో ముందుగా ఈ విషయంపై సభ్యులను అప్రమత్తం చేసే చర్చ జరగాలి. ఫలానా చోట ఇలా జరిగింది మన దగ్గరికి ఇలాంటి వారు రావొచ్చన్న కోణంలో సిబ్బంది మహిళల్లో చైతన్యం తెస్తే ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. జిల్లాలో ముప్పై వేలకు పైగా స్వయం సహాయక సంఘాలు ఉంటే అందులో నాలుగు లక్షల మందికి పైగా సభ్యులు ఉన్నారు. వీరందరికీ ఈ విషయం తెలిస్తే దాదాపుగా ఈ బంగారు దొంగల ఆటలు సాగకుండా చేయవచ్చు.

యువకులు ఓ కన్నేయాలి.

అన్ని గ్రామాల్లో యువత ఉంటుంది. జిల్లాలో బంగారు శుద్ధి చేసే దొంగతనాలన్నీ ఒకే పద్ధతిలో జరుగుతున్నాయి. ఇలా ఎవరైనా వచ్చినట్లు కనిపిస్తే యువకులు వారి ఇంట్లోని మహిళలకు సమాచారం అందించాలి.

పురాతన వైద్యానికి పునరుజ్జీవం



రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విభిన్న రంగాల్లో ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నారు. అందులో భాగంగా రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసింది. ఈ మేరకు కడప జిల్లాలో యోగా, పంచకర్మ, ఆయుర్వేద థెరపీలో ఉచిత శిక్షణ ఇచ్చేందుకు పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసింది. కడప నగరంలోని జిల్లా కోర్టు ఎదురుగా ఉన్న నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ సంస్థకు ఈ శిక్షణ బాధ్యతను అప్పగించింది. సుమారు 30 మంది యువతీ యువకులను ఎంపిక చేసి వారికి ఉచిత భోజన, వసతితోపాటుగా ప్రత్యేక శిక్షణా తరగతులు, ఉపాధి అవకాశాలు కల్పించే ఏర్పాట్లు చేస్తున్నారు. సమాజంలో యోగా టీచర్ల అవసరం పెరిగింది. ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో ఉద్యోగ అవకాశాలు పెరిగాయి. ప్రధానంగా విద్యాలయాల్లో వీటి అవసరం చాలా ఉంది.


యోగా చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం
ముందుకొస్తున్న యువత

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వరకు యోగాకు ప్రత్యేక ప్రాధాన్యం కల్పిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ముఖ్య కార్యనిర్వాహణాధికారి కేవీ సత్యనారాయణ యోగా, పంచకర్మ, ఆయుర్వేద థెరపీలో ఉచిత శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.


తరగతులు బోధిస్తున్న శిక్షకురాలు

మన సాంప్రదాయ విలువలు, వైద్య విధానానికి జై కొట్టేందుకు యువతకు ప్రత్యేక అవకాశం కల్పిస్తున్నారు. అందులో భాగంగా ప్రథమ చికిత్స, ఆయుర్వేదం, పంచకర్మ వైద్య విధానంలో అడుగు పెట్టేలా ప్రోత్సహించి వారికి స్వయం ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఆయుష్ వైద్యశాఖ సంయుక్త ఆధ్వర్యంలో పురాతన వైద్యంపై శిక్షణ కోర్సులను ఇస్తోంది. మూడు నెలల పాటు యువతకు యోగా, ఆయుర్వేదం, పంచకర్మ తదితర చికిత్సలను నేర్పిస్తున్నారు. ప్రతి రోజు ఉదయం 5 గంటల నుంచి 7.30 గంటల వరకు యోగా నేర్పిస్తున్నారు. 9.30 గంటల నుంచి యోగా గురించి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తారు. తిరిగి మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5 గంటల వరకు పంచకర్మ, ఆయుర్వేద థెరపీ గురించి తరగతులు నిర్వహిస్తారు. రక్తపోటు, మధుమేహం అదుపులో ఉండటమే కాకుండా మనసు ఎలా ప్రశాంతంగా ఉంచుకోవాలో వివరిస్తారు. నడుము, మెడనొప్పి నివారణకు ఎలాంటి వ్యాయామాలు చేయాలో వివరిస్తారు. కొన్ని ప్రత్యేక సమయాల్లో ప్రత్యక్షంగా చికిత్సలు చేయిస్తున్నారు. శిక్షణ పూర్తి చేసిన వారికి ప్రభుత్వం నుంచి ధ్రువీకరణ పత్రాలు అందిస్తారు.


మహిళకు పంచకర్మ చేస్తున్న విద్యార్థులు


థెరపీ చేస్తున్న విద్యార్థులు

నిరుద్యోగులకు చక్కటి అవకాశం

- డాక్టర్ ఎన్.శైలజ, ప్రిన్సిపల్ కన్సల్టెంట్, ఏపీఎస్ఎస్‌డీసీ



జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా సుమారు 30 మందికి శిక్షణ ఇస్తున్నాం. ఉచిత భోజన వసతితో పాటుగా ప్రభుత్వం నుంచి ధ్రువీకరణ పత్రం కూడా అందిస్తాం. ఇది స్వయం ఉపాధి కోసం ఉపయోగపడుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఈ చికిత్సలతో పాటుగా ఆయుర్వేద దుకాణాలుగా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. విజయవాడలో ఈ విధానం ఫలితాన్ని ఇచ్చింది. ఈ ప్రాజెక్టు విజయం సాధిస్తే రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేస్తాం.

గ్రామీణ ప్రాంతాలకు తీసుకెళ్తాం

- భార్గవి, రాయచోటి



యువతకు మంచి అవకాశమిది. వాస్తవానికి గ్రామాల్లో యోగాపై పెద్దగా అవగాహన లేదు. అందుకోసమే శిక్షణ తీసుకుంటున్నాం. మంచి శిక్షణ అందుతోంది. ఇప్పటికే చాలా అంశాలు నేర్చుకున్నారు. దీని ద్వారానే ప్రజలను చైతన్యం చేసి తాను కూడా స్వయం ఉపాధి పొందాలనుకుంటున్నా. అందు కోసమే పూర్తి ధ్యాస కేంద్రీకరించాం.

స్వయం ఉపాధి కోసం

- శివకుమార్, బద్వేలు



ఆసక్తితో డిప్లమో కోర్సులో చేరా. ఎవరిపై ఆధారపడకుండా స్వయం ఉపాధి సాధించేందు కోసం ఈ కోర్సులో చేరా. భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందన్న ఆశతో శిక్షణ ఎంచుకున్నా. దీని ఫలితాలు ముందుంటాయనడంలో సందేహం లేదు. సొంతూరిలోనే ఉపాధి లభించేది ఈ కోర్సులోనే. అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటా.


యోగా చేస్తున్న విద్యార్థులు

మంచి ఆలోచనకు శ్రీకారం


- డాక్టర్ కల్యాణి, శిక్షకురాలు

ప్రస్తుత కాలంలో యోగా, ఆయుర్వేదం, పంచకర్మకు మంచి డిమాండ్ ఉంది. నిరుద్యోగులకు చక్కటి అవకాశం కల్పించేందుకు ప్రభుత్వం మూడు నెలల శిక్షణ ఇవ్వడం శుభపరిణామం. మంచికి మరో మారు మంచి రోజులు వచ్చినట్లున్నాయి. ఆయుర్వేదం పూర్వకాలం నుంచే ఉన్నందున గ్రామీణ ప్రాంత ప్రజలకు మేలు చేకూరుతుంది. వాస్తవానికి మన రాష్ట్రంలో యోగ, పంచకర్మ, ఆయుర్వేదానికి మంచి సహాయకులు లేరు. ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. ఇక్కడ శిక్షణ ఇక్కడి నిరుద్యోగ యువతకు మంచి అవకాశంగా ఇది మారింది.



బాహుబలి: పట్టుతప్పితే బాలలే బలి


పాచి పట్టిన రాళ్లపై ఎక్కుతూ..


కొండల్లో జలపాత హొయలు


ఇలా దూకేటప్పుడు కాలు జారితే ఇక అంతే సంగతులు

ధీవర.. అంటూ బాహుబలిలో జలపాత కొండలను అధిరోహించే కథనాయకుడే వారికి ఆదర్శంగా ఉన్నట్లుంది.. ఎంచక్కా కొండలెక్కుతూ.. జలపాత ఝురులను అధిరోహిస్తూ.. పైనుంచి దూకుతూ సాహసాలు చేస్తున్నారు. కడప-రాయచోటి దారిలో గువ్వలచెరువు ఘాట్ రోడ్డుకు సమీపంలో ఇటీవల కురిసిన వర్షానికి చిన్నపాటి జలపాతం జాలువారుతోంది. దీంతో వివిధ ప్రాంతాలకు చెందిన బాలలు అక్కడికి చేరుకుని పాచి పట్టిన కొండ చరియలు ఎక్కుతూ పైనుంచి దూసుకుతున్నారు. కింద కొలనులాంటి ప్రదేశం మొత్తం మొనదేలిన రాళ్లతో ఉండగా ఏ మాత్రం పట్టుతప్పినా ప్రాణాలు గాల్లో కలవాల్సిందే. పెద్దవర్షం పడితే ఈ జలపాతం ఒక్కసారి ఉగ్రరూపం దాలుస్తుందని స్థానికులు చెబుతున్నారు. అందుకే తస్మాత్ జాగ్రత్త.

చిత్రాలు : శ్రీనివాస పట్నాయక్

తమ బరువు, ఎత్తును దృష్టిలో ఉంచుకుని ద్విచక్ర వాహనాలను కొనుగోలు చేస్తే వారికి ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా సురక్షితంగా గమ్యాలను చేరుకుంటారు. అంతే కాదు ఇలా శరీర ఆకృతికి తగిన విధంగా వాహనాలను ఎంచుకుంటే హుందాగా, ఆకర్షణీయంగానూ ఉంటుందని మెకానికల్ ఇంజినీరింగ్ నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుత సమాజంలో రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా ద్విచక్ర వాహనాలు అదీ ఆ ద్విచక్ర వాహనాన్ని నియంత్రించడానికి సామర్థ్యం సరిపోకనే ప్రమాదాలు జరుగుతున్నాయని నిపుణులు చెబుతున్నారు.

ఆరడుగుల బుల్లెట్టు అతివేగంతో బలిపెట్టు

యోవేవి (కడప, న్యూస్‌టుడే)

జిల్లావ్యాప్తంగా సగటున ప్రతిరోజూ ఓ రోడ్డు ప్రమాదం సంభవిస్తుండగా ఏటా దాదాపు 600 మంది మృత్యువాత పడుతున్నారు. ఇందులో మృత్యువాత పడుతున్న వారి సగటు వయస్సు 35కు లోపే ఉండగా ఎక్కువ శాతం ద్విచక్ర వాహన చోదకులే బలవుతున్నారు. అందులోనూ కనీసం 18 ఏళ్లు కూడా నిండని వారే అధికంగా ఉండడం ప్రమాదాల తీవ్రతను అంచనా వేయవచ్చు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడపడం.. అతివేగంతో దూసుకెళ్తుండడమే ప్రమాదాలకు ప్రధాన కారణాలని తెలుస్తోంది. జిల్లా జనాభా దాదాపు 30 లక్షలు కాగా అందులో 35 శాతం విద్యార్థులే. జిల్లా వ్యాప్తంగా ఉన్న 165 జూనియర్ కళాశాల్లో సుమారుగా 60 వేలకు పైగా విద్యార్థులున్నారు. వీరిలో 40 వేల మంది యువకులే. వీరంతా 18 సంవత్సరాలలోపు వయస్సు ఉన్న వారే వీరిలో చాలా మందికి సొంత ద్విచక్ర వాహనాలున్నాయి. వాటిలో అధిక శాతం అత్యాధునిక సాంకేతికతతో కూడి రహదారులపై రివ్వున దూసుకెళ్లే వాహనాలే. పదో తరగతి పూర్తవ్వడమే ఆలస్యం విద్యార్థులంతా ద్విచక్ర వాహనాలకు ఎక్కువగా ఆకర్షితులవుతున్నారు. ఫలితంగా జూనియర్ ఇంటర్‌తో మొదలుపెట్టి డిగ్రీ లేదా బీటెక్ చేరేలోపు అత్యాధునిక వాహనాలు ఎక్కుతున్నారు. సొంత వాహనాలు కొనివ్వాల్సిందేనని తల్లిదండ్రులపై ఒత్తిడి తెస్తున్నారు. తల్లిదండ్రుల సైతం పిల్లలకు నచ్చచెప్పలేక.. వారిని ఒప్పించలేక చివరికి వారు అడిగిన వాహనాలను కొనిస్తున్నారు. అలాంటి తల్లిదండ్రులు, విద్యార్థుల కోసం ఎవరికి ఎలాంటి బైక్‌లు సరిపోతాయో సరిచూసుకోకపోతే ప్రమాదం తప్పదు మరి.

సరైన వాహనాన్నే ఎంచుకోండి

ఎత్తు, బరువు, శారీరక దృఢత్వం

పాటించాల్సిన జాగ్రత్తలు

వాహనాన్ని నడిపేటప్పుడు శిరస్త్రాణం ధరించాలి

వేగాన్ని నియంత్రించుకుని 40 లేదా 50 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించాలి.

ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చు.

నిబంధనల ప్రకారం మలుపు తీసుకుంటున్నప్పుడు తప్పనిసరిగా సిగ్నల్స్ వేయాలి.

రాత్రి సమయాల్లో ప్రయాణాలు చేస్తున్నప్పుడు లైట్‌తో పాటు ఫోకస్ లైట్ కూడా ఉపయోగిస్తూ ఉండాలి.

100 సీసీ ద్విచక్ర వాహనం



బరువు : 110 కిలోలు **వేగం :** గంటకు 100 కిలో మీటర్లు

ఎలాంటి వారికి సరిపోతుంది : నాలుగున్నర అడుగుల నుంచి ఐదున్నర అడుగుల ఎత్తు, 50 నుంచి 70 కిలోల బరువు ఉన్న వ్యక్తులకు ఉపయోగకరంగా ఉంటుంది. ఆ వ్యక్తి బరువు, ఎత్తును బట్టి వాహనాన్ని నియంత్రించుకోగలుగుతారు. గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగం మించకుండా వెళితే మంచిది.

150 సీసీ



దీని బరువు : సుమారు 130 కిలోలు **వేగం :** గంటకు 125 కిలో మీటర్లు

ఎలాంటి వారికి సరిపోతుంది : ఐదున్నర అడుగుల నుంచి ఆరు అడుగుల ఎత్తు, 70 నుంచి 80 కిలోల బరువు ఉన్న వారికి ఇవి సరిపోతాయి. హుందాగా ఉంటాయి. వాహనంపై గంటకు 45 నుంచి 55 కిలో మీటర్లు వేగానికి దాటకుండా ఉంటే మంచిది.

200 సీసీ



దీని బరువు : సుమారు 140 కిలోలు **వేగం :** గంటకు 130 కిలో మీటర్లు

ఎలాంటి వారికి సరిపోతుంది : ఐదున్నర అడుగుల నుంచి ఆరున్నర అడుగుల ఎత్తు, 75 నుంచి 85 కిలోల బరువు ఉన్న వ్యక్తులకు ఉపయోగకరంగా ఉంటుంది. వాహనంపై గంటకు 55 నుంచి 64 కిలో మీటర్ల వేగం మించకూడదు.

350 సీసీ (బుల్లెట్)



దీని బరువు : సుమారు 150 కిలోలు

వేగం : గంటకు 100 కిలో మీటర్లు పైగా వెళుతుంది

ఎలాంటి వారికి సరిపోతుంది : ఆరున్నర అడుగుల నుంచి ఏడు అడుగుల ఎత్తు, 90 నుంచి 100కిలోల బరువున్న వ్యక్తులకు సరైనది. ఇలాంటి వారే దానిని నియంత్రించుకోగలుతారు. కానీ గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగందాటకుండా ఉంటే మంచిది.

వాహన సామర్థ్యం :

450 సీసీ నుంచి 750 సీసీ వరకు క్రీడా వాహనం (స్పోర్ట్స్ బైక్)



దీని బరువు : సుమారు 250 కిలోల నుంచి 350 కిలోల వరకు

వేగం : గంటకు 240 కిలో మీటర్లు పైగా వెళుతుంది.

ఎలాంటి వారికి సరిపోతుంది : ఆరున్నర అడుగుల నుంచి 7 అడుగుల ఎత్తు, 90 నుంచి 110 కిలోల బరువున్న వ్యక్తులే వాడితే మంచిది.

నాలుగో రోజుకు చేరిన తపాలా సేవకుల సమ్మె

రవీంద్రనగర్, (కడప) న్యూస్‌టుడే: ఏడో వేతన సంఘం నివేదికను అమలు చేసేంత వరకు తపాలా సేవకులు చేస్తున్న సమ్మెను విరమించే ప్రసక్తి లేదని కడప డివిజన్ తపాలా సేవకుల సంఘం కార్యదర్శి పి.రాము తెలిపారు. ఏడో వేతన సంఘం సిఫారసులను అమలు చేయాలని కోరుతూ దేశ వ్యాప్తంగా తపాలా సేవకులు చేపట్టిన నిరవధిక సమ్మె నాలుగో రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా శనివారం కడప డివిజన్ ప్రధాన కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న తపాలా సేవకులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గ్రామీణ డాక్ సేవకులను డిపార్ట్‌మెంట్ ఉద్యోగులుగా గుర్తించి, ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకుంటే సోమవారం నుంచి ఆందోళనల ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. నిరవధిక సమ్మెలో గ్రామీణ డాక్ సేవక్ సభ్యులు సుదర్శన్‌రెడ్డి, అభిషేకం, శ్రీనివాసులు, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.



సమ్మె చేస్తున్న తపాలా సేవకులు

నేడు సెలంబమ్ జిల్లాస్థాయి ఎంపికలు

కడప క్రీడలు, న్యూస్‌టుడే: కడప నగరంలోని స్థానిక శంకరాపురంలోగల మదర్ ఇండియా స్కూల్‌లో ఆదివారం ఉదయం నుంచి సెలంబమ్ జిల్లా ఎంపికలు నిర్వహిస్తున్నట్లు సెలంబమ్ క్రీడ జిల్లా అధ్యక్షులు రెడ్డిబాబు తెలిపారు. ఈ ఎంపికలను సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాలలో ఎంపికలు నిర్వహిస్తున్నారు. ఎంపికలకు హాజరయ్యే విద్యార్థులు వారి వయస్సుకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను తీసుకొని రావలెను. ఈ పోటీలను రాష్ట్ర ఛైర్మన్ వై.శివరామకృష్ణమూర్తి, జిల్లా అధ్యక్షులు రెడ్డిబాబు, వెంకటేష్ నిర్వహిస్తున్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: **అన్నదాత,** 07-00: ఈటీవీ న్యూస్, 07-30: **శుభమస్తు:** ఈ వారం గ్రహఫలం... కుటుంబ శ్రేయస్సుకు గృహయజమాని చేయవలసిన దానాలు?, 08-30: **టాలీవుడ్ టైమ్,** 09-00: **పాడుతా తీయగా** (రిపీట్), 10-30: **జబర్దస్త్** (కామెడీ షో) (రిపీట్), 11-30: **జబర్దస్త్ జల్సా టైం** (రిపీట్).

మధ్యాహ్నం

12-00: **ఆలీతో సరదాగా:** హీరోయిన్ రకుల్ ప్రీత్‌సింగ్‌తో.. (రిపీట్), 01-00: **ఢీ-10** (డాన్స్ షో) (రిపీట్), 02-30: **సండే సూపర్‌హిట్ సినిమా: లక్ష్యం** (గోపీచంద్, అనుష్క).

సాయంత్రం

05-00: **పుష్పక విమానం:** (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...), 05-30: **ఎక్స్‌ట్రా జబర్దస్త్** (రిపీట్), 6-30: **ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం** (రిపీట్)07-00: **స్వరాభిషేకం:** సుమధుర కవులకు రమణీయ రాగాంజలి

రాత్రి

09-00: **ఈటీవీ న్యూస్,** 9-30: **పాడుతా తీయగా:** (చిరుగళాల స్వర సమరం), 10-30: **స్పెషల్ ఫిల్మ్‌బేస్డ్ ప్రోగ్రాం: జయహో జానకీ నాయకా..** హీరో శ్రీనివాస్, హీరోయిన్ రకుల్‌ప్రీత్‌సింగ్, దర్శకుడు బోయపాటి శ్రీను చెప్పిన సరదా సంగతులు... 11-00: **స్పెషల్ మూవీ: ఇష్టం** (చరణ్, శ్రేయ).

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'రెండు రెళ్ళు ఆరు'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ యోగమంత్ర (ఉ.6:00)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.06:30, 07:00, 07:30, సా 05:00, 05:30,06:00)
- ★ అమృతం - (ఉ.8:00, 12:30, రా.8:00, 10:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.08:30, 10:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, 10:30, సా.4:00, రా.7:00)
- ★ డా.ఈటీవీ - (ఉ.9:30, 11:00, మ. 3:30, సా.6:30)
- ★ మానస (ఉ.10:00, మ.12:00, 1:30, రా. 7:30)
- ★ హోమియో (మ.2:00)
- ★ ఆయుష్ (మ.2:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ.3:00)
- ★ బాడీ మైండ్ & సోల్ – అంతరంగం (రా.9:00, 11:00)
- ★ బాడీ మైండ్ & సోల్ – సుఖజీవనం (రా.9:30,11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు 7-00: సన్‌రైజ్ సినిమా: **లేడీస్ డాక్టర్** (రాజేంద్రప్రసాద్, కీర్తన), 10-00: **మార్నింగ్ షో: పవిత్రప్రేమ** (సుధాకర్, జయమాలిని), **మధ్యాహ్నం:** 1-00: మాట్నీ: **తొలివలపు** (గోపీచంద్, స్నేహ), సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో: **ఇండియన్ సోల్జర్** (అరుణ్ పాండ్యన్, వినీత), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: **భక్తజయదేవ** (ఏఎన్నార్, భానుమతి), 10-00: **అపురూపచిత్రాలు:** నటసామ్రాట్ ఏఎన్నార్, కృష్ణకుమారి నటించిన కమనీయకుటుంబ కథా చిత్రం **'వాగ్దానం'** విశేషాలు....

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - గోధుమరవ్వ గారెలు & పచ్చిజొన్న ఓట్స్ టిక్కిస్, **ఉ.8.00 : వంటచేయతరమా** – బ్రెడ్ కబాబ్స్, **ఉ.9.30: గోరుముద్దలు** – మంగుళూర్ బన్స్, **ఉ.11.00 : బాబాయ్ హోటల్** – సగ్గుబియ్యం పెరుగు వడలు & టొమాటో రోటి పచ్చడి, **ఉ.11.30, రా.10:00: సూపర్ చెఫ్** - పొట్లకాయ వడ కర్రీ, **మ.12.00, రా.8:30: సూపర్ భీమ్** - గేమ్‌షో, **మ.1.00:** ఇంటింటి నేస్తంలా వచ్చేస్తుంది మీ **అతిథి, మ.1.30, రా.08.30:** ప్రముఖ రెస్టారెంట్‌లో **ఆహారవీధిలో, మ.2.00: చోటా చెఫ్** - ఎగ్ పకోడి, **మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు** - గుళ్ళ శనగపప్పు జంతికలు & అవల్ పుట్టు, **మ.2.45: పదండి విందుకు** – ప్రముఖ రెస్టారెంట్‌లో, **మ.3.15, రా.7.30: డిజైనర్ డిష్** – తెరియాకు చికెన్, **సా.5.00: స్నాక్స్** – టొమాటో పాస్తా, **రా.7.00: మమ్మీస్ కిచెన్** – మ్యాకోరోని చీజీ బాల్స్, **రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో** – ఓట్స్ & వెజిటబుల్ బ్రాత్ & ఓట్స్ లీఫి ఆలూ పరోట, **రా.10.15: చోటా చెఫ్** – ఎగ్ పకోడి.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 **లక్ష్యం,** 11-00 ఘంటారావం, 11-30 **తెలుగు వెలుగు, మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **శ్రీ మహాగణపతి,** 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **హెపటైటిస్ బి, సి... సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: **శ్రీ చింతామణి గణేశ్ స్వామి ఆలయం, ఉజ్జయిని, మధ్యప్రదేశ్,** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: **హరీష్ హండే,** 09-30 **యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 **లక్ష్యం,** 11-00 ఘంటారావం, 11-30 **తెలుగు వెలుగు, మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **శ్రీ మహాగణపతి,** 01-00 ఈటీవీ 360⁰, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర: **శ్రీ వేంకటరమణ దేవస్థానం, మంజుగుని, కర్ణాటక, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **హెపటైటిస్ బి, సి...** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: **హరీష్ హండే,** 09-30 **యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 20-08-2017

(SVBC) **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వెంకటేశ్వర వైభవం, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 అరసవెల్లి - డాక్యుమెంటరీ, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భావయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 భరతోత్సవం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV **ఉదయం:** 06-00 శ్రీగణేశసహస్రం, 06-30 శ్రీలక్ష్మీసహస్రం, 07-00 అర్చన, 07-30 మంత్రపుష్పం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 వారఫలం, 09-30 ధర్మక్షేత్రం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం..జీవననాదం, **సాయంత్రం:** 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీలక్ష్మీసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 వేదం.. జీవననాదం, 08-00 వారఫలం, 09-00 ధర్మక్షేత్రం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

(జీ తెలుగు) ఉదయం: 06-30 టెలీ షాపింగ్, 07-30 శ్రీకరం శుభకరం, 08-00 డా.సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: **పూజ,** మధ్యాహ్నం: 12-00 శ్రావణ లక్ష్మీ ఈవెంట్ రిపీట్, 03-00 సినిమా: పండగచేస్కో, సాయంత్రం: 06-00 సినిమా: విన్నర్, 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 పెళ్లిపుస్తకం, 10-30 పోలీస్ డైరీ, 11-30 చిత్రపురి.

(మా) **ఉదయం:** 07-00 ఫిల్మ్‌బేస్డ్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: 24, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: జనతా గ్యారేజ్, 03-00 సినిమా: సర్దార్ గబ్బర్‌సింగ్, **సాయంత్రం:** 06-00 62వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్, 09-00 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ (రిపీట్).

(జెమిని) **ఉదయం:** 06-00 నిత్యారాధన, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 సినిమా: కితకితలు, 10-20 సినిమా: నరసింహ, **మధ్యాహ్నం:** 02-10 సినిమా : కరెంట్ తీగ, **సాయంత్రం:** 04-50 సినిమా: రేస్ గుర్రం, **రాత్రి:** 08-30 నం.1 యారి విత్ రానా, 10-30 సినిమా: శ్రీఆంజనేయం.

(HBO) ఉదయం: 06-00 ఆల్‌మోస్ట్ హీరోస్, 07-35 మిషన్: ఇంపాజిబుల్ రోగ్ నేషన్, 09-49 కుంగ్ ఫూ పాండా , 11-25 స్పై కిడ్స్ 2 ఐస్‌ల్యాండ్ ఆఫ్ లాస్ట్ డ్రీమ్స్, 01-21 13 అవర్స్, మధ్యాహ్నం: 03-55 స్టార్ ట్రెక్ ఇన్‌టు డార్క్‌నెస్, **సాయంత్రం:** 06-17 ది డార్క్‌నైట్, **రాత్రి:** 09-00 పాన్, 11-00 ఘోస్ట్ రైడర్ : స్పిరిట్ ఆఫ్ వెంగెన్స్

(WB) ఉదయం: 06-00 మార్స్ అటాక్, 07-35 లెతల్ వెపన్,

(స్టార్ మూవీస్) ఉదయం: 06-15 బ్యాటిల్ ఎర్త్, 07-39 టామ్ యుమ్ గూంగ్ 2, 09-45 ది ఇన్‌క్రెడిబుల్స్, **మధ్యాహ్నం:** 12-04 ఐస్ ఏజ్: కొలిజన్ కోర్స్, 01-57 మేజ్ రన్నర్: ది స్కార్చ్ ట్రయల్స్, **సాయంత్రం:**04-36 హోమ్ ఎలోన్ 3, 06-51 కుంగ్ ఫూ హస్టిల్, **రాత్రి:** 09-00 ది అమేజింగ్ స్పైడర్ మ్యాన్ 2, 11-59 పెర్సి జాక్సన్& ది ఒలంపియన్స్: ది లైటింగ్ థీఫ్.

09-21 గ్రోన్ అప్స్, 11-03 మ్యాడ్ మ్యాక్స్ 2 : ది రోడ్ వారియర్, **మధ్యాహ్నం:** 12-40 బిసమ్‌బడి, 02-16 ఎంటరేజ్, 03-52 రెడ్ 2, **సాయంత్రం:** 05-49 సీడన్ రెక్స్, **రాత్రి:** 07-00 అరౌండ్ ది వరల్డ్ ఇన్ 90 డేస్, 09-00 మిస్టర్ గో, 11-18 స్ట్రీట్ ఫైటర్: ఏసియన్స్ ఫిస్ట్.

(StarGOLD) ఉదయం: 06-45 జిడ్డి, 09-50 సింగం రిటర్న్స్, మధ్యాహ్నం: 12-55 ది ఘాజీ అటాక్, 03-35 షోలే, **రాత్రి:** 08-00 ధ్రువ, 11-20 దబంగ్.



ప్రత్యామ్నాయ వర్షాధార పంటల సాగు

ఖరీఫ్ పంటల సాగు ఆశాజనకంగా లేకపోవడం వల్ల వ్యవసాయాధికారులు ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించేందుకు చర్యలు చేపడుతున్నారు. ఈ పంటల సాగు వివరాలను ఊటుకూరు ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ కె.అంకయ్యకుమార్ తెలిపారు.

కాసులనిచ్చే కంది

ఈ పంట వర్షాధార పరిస్థితులను తట్టుకోగలదు. ఎర్రరేగడి గరప నేలలు, మురుగునీరు నిల్వని నల్లరేగడి భూములు సాగుకు అనుకూలం. ఎర్ర నేలల్లో సాళ్లమధ్య 90 సెం.మీ., మొక్కల నడుమ 20 సెం.మీ. ఎడంగా విత్తుకోవాలి. నల్ల భూముల్లో 90×20 సెం.మీ. ఎడం పాటించాలి. టీఆర్‌జీ-59, పీఆర్‌జీ-176, ఎల్ఆర్‌జీ-52, డబ్ల్యూఆర్‌జీ-65, ఐసీపీఎల్-87119 రకాలను ఎంపిక చేసుకోవాలి. వార్షిక వర్షపాతం 350-450 మి.మీ. ఉంటే సరిపోతుంది. ఆలస్యంగా విత్తే కందిలో విత్తన మోతాదును పెంచి వరుసలు, మొక్కల మధ్య దూరాన్ని బాగా తగ్గించి విత్తుకుంటే మంచి దిగుబడి వస్తుంది.



మొగ్గ, కాయ దశలో ఒకసారి నీటి తడులిస్తే అధిక ఉత్పత్తి పొందవచ్చు. దుర్భిక్షాన్ని తట్టుకుని కాసులు తీసుకొచ్చే పైరు ఇదే.

కలుపు నివారణ: పెండిమిథాలిన్ 1-1.5 లీటర్ల లేదా అలాక్లోర్ 1 లీటరు ఎకరాకు పిచికారి చేస్తే కలుపు మొక్కలను నివారించవచ్చు. గడ్డి జాతి, వెడల్పాకు కలుపు మొక్కలు ఉంటే ఇమాజితపిర్ ద్రావణాన్ని 300 మి.లీ., 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి.

అంతర పంటలు: తక్కువ కాల పరిమితి కలిగిన మినుము, పెసర తృణధాన్యాలు, వేరుసెనగ, కొర్రలను అంతర పంటలుగా వేసుకోవచ్చు. ఈ విధానం పాటిస్తే రెండు పైర్ల నుంచి ఆదాయం పొందవచ్చు. భూసారం పెరుగుతుంది. మిత్ర పురుగుల సంతతి పెరిగి, ప్రధాన పంటలో వచ్చే చీడలను నియంత్రించవచ్చు.

ఎరువులు: రెండు టన్నుల పశువుల ఎరువు, 25 కిలోల యూరియా, 100 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ వాడాలి. భాస్వరం ఎరువును ఆఖరి దుక్కిలో వేస్తే మంచి దిగుబడి వస్తుంది.

జొన్నతో లాభాలు: ప్రత్యామ్నాయ పంటల





సాగు ప్రణాళికలో భాగంగా జొన్న విత్తనాలను తెప్పించాలని అధికారులు ప్రతిపాదించారు. ఇందుకు అనుమతి వచ్చింది. పీఎస్‌వీ-1, పాలెం-2, పీఎస్‌వీ-56 రకాలు వేసుకోవాలి.

సజ్జలో పోషకాలు మెండు: వేరుసెనగ వేయని రైతులను ఈ పంట వైపు దృష్టి మళ్లించాలని అధికారులు నిర్ణయించారు. ఆర్‌హెచ్‌బీ-121, పీహెచ్‌బీ-3, హెచ్‌హెచ్‌బీ-67తోపాటు ప్రైవేటు సంస్థల సంకర రకాలు అందుబాటులో ఉన్నాయి. ఎకరాలో విత్తేందుకు 6 కిలోల విత్తనం కావాలి. 45×12 సెం.మీ. ఎడంలో విత్తుకోవాలి. 75-85 రోజుల్లో పంట చేతికి వస్తుంది. ఎకరాకు 8-10 క్వింటాళ్ల దిగుబడి పొందవచ్చు.

అలసంద: పప్పుధాన్యాల పంటల్లో అలసంద ఒకటి. టీపీటీసీ-29, మేఘన రకాలు మేలైవి. 80-100 రోజుల్లో దిగుబడి వస్తుంది. ఎకరాకు 4-6 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది.

ఉలవలతో ఊరట: మెట్ట ప్రాంతంలో వర్షాధారంగా ఏ పంటలు వేయడానికి అనుకూల వాతావరణం లేనప్పుడు ఉలవ పంట సాగే మంచిది. సీఆర్‌హెచ్‌జీ-4, సీఆర్‌హెచ్‌జీ-8 రకాలను సాగుకు సిఫార్సు చేశారు. ఎకరాకు 8-10 కిలోలు విత్తనాలు కావాల్సి ఉంటుంది. 30×10 సెం.మీ. ఎడంతో విత్తాలి. ఎకరాకు 4-6 క్వింటాళ్ల దిగుబడి పొందవచ్చు.

కొర్రతో ఆరోగ్యం: బెట్ట పరిస్థితులు ఉన్న నేపథ్యంలో కొర్ర సాగు ఉత్తమైంది. కొర్రన్నం ఆరోగ్యానికి రక్షగా వైద్యులు చెబుతున్నారు. ఎకరాకు రెండు కిలోల విత్తనం కావాలి. ఎస్ఐఏ-3085, ఎస్ఐఏ-3156, కృష్ణదేవరాయలు అనుకూలం.

– న్యూస్‌టుడే, ఒంటిమిట్ట

అన్ని శాఖల సమన్వయంతో

కేసుల పరిష్కారం



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్, పక్కన కలెక్టరు, ఎస్పీ, ఇతర న్యాయమూర్తులు

చిన్నచౌకు (కడప, న్యూస్‌టుడే): సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 2012 కంటే ముందు ఉన్న అన్ని రకాల పెండింగ్ కేసులను 2018 మార్చి 31లోపు పరిష్కరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ అన్నారు. జిల్లా కోర్టు ఆవరణంలోని న్యాయసేవా సదన్ భవనంలో శనివారం సాయంత్రం జిల్లా అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆబ్కారీ, అటవీశాఖ, జైలు తదితర శాఖల్లో కేసులు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. అన్ని పెండింగ్ కేసులను పరిష్కరించే విధంగా ప్రతి ఒక్క అధికారి కృషి చేయాలన్నారు. మార్చి 31 తరువాత 2012కు ముందు సంబంధించి ఏ ఒక్క కేసు పెండింగ్‌లో లేకుండా చూడాలన్నారు. కలెక్టరు మాట్లాడుతూ.. చాలా మంచి నిర్ణయం, రెవెన్యూశాఖ పరిధిలో ఉన్న పెండింగ్ కేసులన్నింటినీ పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. ఎస్పీ బాబూజీ మాట్లాడుతూ.. పోలీసుశాఖలో 2012 ముందు పెండింగ్‌లో ఉన్న కేసులన్నింటినీ పరిష్కరించే విధంగా పోలీసు అధికారులను ఆదేశిస్తామన్నారు. అనంతరం ఆయా శాఖల అధికారులతో ఎన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో న్యాయమూర్తి శ్రీనివాసమూర్తి, శాశ్వత లోక్ అదాలత్ ఛైర్మన్ విష్ణుప్రసాద్‌రెడ్డి, జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి యుయు.ప్రసాద్‌తో పాటు జిల్లాలోని న్యాయమూర్తులు, మేజిస్ట్రేట్లు, డీఎస్పీలు, సీఐలతో పాటు జైలు, అటవీశాఖ, ఆబ్కారీ శాఖ అధికారులు హాజరయ్యారు.

కోర్టుల సిబ్బందితో సమీక్ష

జిల్లాలోని పెండింగ్ కేసులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ అన్నారు. జిల్లా కోర్టు ఆవరణంలోని న్యాయసేవా సదన్ భవనంలో శనివారం జిల్లాలోని జ్యుడిషియల్ అధికారులతో మూడు నెలల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న పెండింగ్ కేసులన్నింటిని 2018 మార్చి 31లోపు పరిష్కరించాలని కోరారు. ఆయా కోర్టుల పరిధిలో పెండింగ్ కేసులు ఎన్ని ఉన్నాయో వాటన్నింటిని పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు. సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. కేంద్ర కారాగారంలో రిమాండు ఖైదీలకు సంబంధించి కేసులను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో న్యాయమూర్తి శ్రీనివాసరావు, శాశ్వత లోక్ అదాలత్ ఛైర్మన్ విష్ణుప్రసాద్‌రెడ్డితో పాటు జిల్లాలోని జ్యుడిషియల్ అధికారులు హాజరయ్యారు.


సర్వం.. సమర్పయామి



జేబులో రూ.300 డబ్బులు పెట్టుకుని బయటికి వెళ్లాను. అప్పుడు ఓ స్నేహితుడు కనిపించి ఎంత డబ్బులున్నాయని అడిగాడు. రూ.300 ఉన్నాయని చెప్పాను, అయితే నా వద్ద రూ.1500 డబ్బులున్నాయి. ఇద్దరం తాడిపత్రికి వెళ్లి మట్కాలో పెడుదామని చెప్పాడు. నేను రాను మా అమ్మ సంగటి, మాంసం కావాలని అడిగింది, ఇంటికి తీసుకెళ్లాలని చెప్పాను. గెలుచుకుని వచ్చిన తరువాత ఇంత కన్నా ఎక్కువగా పెట్టొచ్చని చెప్పి తాడిపత్రికి తీసుకెళ్లాడు. అక్కడ హోటల్‌లో దిగి డబ్బులను మట్కాపై పెట్టాం. తరువాత బిర్యానీ తిన్నాం. అప్పుడు వెక్కిళ్లు వచ్చాయి. అమ్మ అనుకుందనుకున్నాను. తెల్లవారే సరికి అమ్మ లేదు చనిపోయింది.. మట్కా మహమ్మారి అనే ఊబిలో పడి స్వరం కోల్పోయాను.. నా కుటుంబం చిన్నాభిన్నమైంది. బిడ్డ పేరిట బ్యాంకులో ఉన్న రూ.12 వేలు మట్కాలో పెట్టాను.. తల్లిని పోగొట్టుకున్నా. బీటరుగా అవతారమెత్తా. పోయిన డబ్బులన్నింటినీ ఎలాగైనా సంపాదించాలనుకున్నాను. కానీ మట్కా వల్ల బాగుపడిన వారెవరూ లేరు. అయినప్పటికీ మట్కా మానలేదు. అప్పుడు ఎస్సై శ్రీనివాసులురెడ్డి పిలిచి నీవు మట్కా మానుకోవాలన్నాడు. మట్కా మానుకుంటే ఎలా బతకాలని చెప్పాను. అయితే ఉద్యోగం ఇప్పిస్తా చేరతావాఅని అన్నారు. చేరుతానని చెప్పడంతో ఓ పెద్దాయన వద్ద గుమస్తాగా పని ఇప్పించాడు. నెలకు రూ.4 వేలు జీతం సంతోషంగా జీవిస్తున్నాను. ఇప్పుడు ఏడు వేల రూపాయలు ఇస్తున్నారు. మద్యం తాగితే మత్తు వస్తుంది.. మట్కా ఆడితే మత్తు రాదు.. జీవితం గుల్లవుతుంది'

- వేణు, ఎర్రగుంట్ల

మట్కాకు జీవితాలే బలి



నా పేరు మచ్చస్వామి.. మాది ప్రొద్దుటూరు. నేను మట్కా ఆడేవాన్ని.. దాని వల్ల ఇప్పటి వరకు బాగుపడిన దాఖలాలు లేవు. సమాజంలో అందరూ మంచివారే. కానీ తోటి వ్యక్తుల వల్ల చాలా మంది మట్కా భూతానికి బలి అవుతున్నారు. మనిషికి ఆశ, కోరిక ఉండాలి, ఈ రెండూ లేకుంటే ఎవరు బతకలేరు. కాకపోతే అత్యాశ ఉండరాదు. కష్టపడకుండా రూపాయి పెడితే పది రూపాయలు, పది రూపాయలు పెడితే వంద రూపాయలు వస్తుందనే ఆశతో మట్కా ఊబిలో చిక్కుకున్నాను. కష్టపడకుండా వచ్చే డబ్బులు అదే విధంగా పోతాయి. కష్టాన్ని నమ్ముకుంటే ఫలితం దక్కుతుంది. మట్కా మానుకున్న తరువాత నా బిడ్డలను ఉన్నత చదువులు చదివించాను. బిడ్డలందరూ ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారు. ఎంతో సంతోషంగా ఉంది. పరివర్తన పేరిట ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం సంతోషం. ప్రతి ఒక్కరిలో మార్పు రావాలి.

కడపలో 'పరివర్తన'కు నాంది

- మట్కా జూదరుల్లో మార్పునకు పోలీసుల ప్రయత్నం
- ఎస్పీ, కలెక్టర్లను సన్మానించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: అనుకున్న లక్ష్యం మూడు వేలు.. కానీ అంతకన్నా ఎక్కువ మంది వచ్చారు. వారి జీవితాల్లో కొత్త వెలుగు చూడాలనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం ఎంతో కష్టపడింది. వారు పడ్డ కష్టానికి ప్రతిఫలం దక్కింది. ఇసుక వేస్తే రాలనంతగా ప్రజలు జిల్లా అధికారులు, ఎన్జీవోలు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు భారీ ఎత్తున హాజరయ్యారు. మట్కా నిర్వాహకుల్లో మార్పు తీసుకొచ్చేందుకు జిల్లా పోలీసు అధికారి బాబూజీ పరివర్తన అనే వినూత్న కార్యక్రమానికి శనివారం జడ్పీ సమావేశ మందిరంలో నాంది పలికారు. జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో వచ్చారు. జడ్పీ సమావేశ మందిరం మొత్తం నిండిపోయింది. మట్కా వల్ల ఇకపై ఏ ఒక్కరి జీవితాలు నాశనం కాకుడదనే ఉద్దేశంతో గతంలో ఏ ఎస్పీ చేయని విధంగా ఇప్పుడున్న ఎస్పీ బాబూజీ ముందడుగు వేశారు. రాష్ట్రంలో ఎవరూ చేయని విధంగా ఎస్పీ ప్రత్యేక చొరవ తీసుకుని కార్యక్రమాన్ని నిర్వహించారు. నెల రోజుల నుంచి ఈ కార్యక్రమం గురించి కసరత్తు చేశారు. ఎంతో మందితో చర్చించారు. అందరితో చర్చించిన తరువాత పరివర్తన అని పేరిట రంగంలోకి దిగారు. ఎస్పీతో పాటు జిల్లా కలెక్టరు బాబూరావునాయుడు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్‌లు కూడా సహాయ సహకారాలు అందించారు. దీంతో కార్యక్రమంలో విజయవంతమైంది. నిజంగా జిల్లాలో ఇంత మంది మట్కా నిర్వాహకులు, మట్కా మానేసిన వారు ఉన్నారా..? అని అనుమానం వేస్తోంది. మట్కా ఇంత మందిపై ప్రభావం చూపుతోందా అనిపిస్తోంది. కార్యక్రమానికి వచ్చిన వారందరి కోసం



పరివర్తన సభలో ప్రసంగిస్తున్న జిల్లా ఎస్పీ బాబూజీ

భోజనం ఏర్పాటు చేశారు. మట్కా వల్ల జీవితాలు ఎలా నాశనమవుతాయో వీడియో ద్వారా చూపించారు. ఆ వీడియో అందరినీ ఆకట్టుకుంది. అలానే మట్కా బాధితులు చెప్పిన మాటలు అందరి హృదయాలను ద్రవింపజేశాయి. జిల్లా నలుమూలల నుంచి వచ్చి వారందరికీ జడ్పీ సమావేశ మందిరంలోనే భోజనాలు తయారు చేసి అందరికీ వడ్డించారు. తిరిగి వారిని బస్సుల్లో వారి వారి ఊళ్లకు పంపించారు. చాలా మంది ఈ కార్యక్రమం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. నిజంగా మట్కా నిర్వాహకుల్లో మార్పు వస్తే ముందుగా సంతోషించే వారిలో తొలుత జిల్లా ఎస్పీ బాబూజీ, ఆ తరువాత మిగిలిన అధికారులు. దీని ఫలితం త్వరలో తెలుస్తుంది. విజయవంతమైతే రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలో పరివర్తన కార్యక్రమాన్ని అమలు పరుస్తారు.

కడప రైల్వేస్టేషన్‌లో పారిశుద్ధ్యం భేష్

కడప రైల్వే, న్యూస్‌టుడే : కడప రైల్వేస్టేషన్ పారిశుద్ధ్యం భేషుగ్గా ఉందని దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ చీఫ్ విజిలెన్స్ అధికారి కరమతుల్లాఖాన్ మెచ్చుకున్నారు. స్వచ్ఛ రైలువారోత్సవాల్లో భాగంగా ఆయన శనివారం కడప రైల్వేస్టేషన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైల్వేస్టేషన్లోని తాగునీటి కుళాయిలను, మరుగుదొడ్లను, కార్యాలయానికి సంబంధించిన గదులను పరిశీలించారు. స్టేషన్లో పారిశుధ్యంపై సంతృప్తి వ్యక్తం చేసి స్టేషన్ మేనేజర్ నాజిరుద్దీన్‌ను, ఇతర సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో కడప రైల్వే స్టేషన్ ముఖ్య ఆరోగ్యాధికారి డాక్టర్ నాగరాజు, వాణిజ్య అధికారి మోహన్‌దాస్, టికెట్ తనికీ విభాగం ముఖ్య అధికారి ఆనంద్, రైల్వే రక్షకదళం ఎస్ఐ నార్నారం, ఎడిఎంఇ కె.శ్రీనివాస్, ఎడిఎస్ఇ విజయ్‌కుమార్ , ఎడిఎం స్టాన్లీ తదితరులు పాల్గొన్నారు.



రైల్వేస్టేషన్లో పారిశుద్ధ్యాన్ని పరిశీలిస్తున్న కరమతుల్లా ఖాన్

జనరల్ స్టడీస్

భారతదేశ చరిత్ర

భారత జాతీయోద్యమం

1. భారతదేశంలో ఏర్పడిన తొలి రాజకీయ సంస్థ ఏది?
1) అకడెమిక్ అసోసియేషన్
2) బెంగాల్ భూస్వాముల సంఘం
3) బెంగాల్ బ్రిటిష్ ఇండియా సంఘం
4) బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్

2. అకడెమిక్ అసోసియేషన్‌ను స్థాపించింది ఎవరు?
1) హెన్రీ డిరోజియో 2) చార్లెస్ డికెన్స్
3) థియోడర్ డికెన్స్ 4) సురేంద్రనాథ్ బెనర్జీ

3. కింది సంస్థలను, వాటి స్థాపక సంవత్సరాలతో జత చేయండి.
I) బెంగాల్ బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్ A) 1870
II) బొంబాయి అసోసియేషన్ B) 1853
III) మద్రాస్ నేటివ్ అసోసియేషన్ C) 1852
IV) పూనా సార్వజనిక సభ D) 1851
1) I-A, II-B, III-C, IV-D
2) I-B, II-A, III-D, IV-C
3) I-C, II-B, III-D, IV-A
4) I-D, II-C, III-B, IV-A

4. లండన్ ఇండియన్ అసోసియేషన్‌ను స్థాపించింది ఎవరు?
1) సురేంద్రనాథ్ బెనర్జీ 2) దాదాభాయ్ నౌరోజీ
3) ఎం.జి. రనడే 4) విలియం వెడ్డర్‌బర్న్

5. 1876 లో సురేంద్రనాథ్ బెనర్జీ ఎవరితో కలిసి ఇండియన్ అసోసియేషన్‌ను స్థాపించారు?
1) జి.వి. జోషి 2) ఆనందమోహన్ బోస్
3) శిశిర్‌కుమార్ ఘోష్ 4) కె.టి. తెలాంగ్

6. 1884 లో మద్రాస్ మహాజన సభను స్థాపించింది ఎవరు?
1) సుబ్రహ్మణ్య అయ్యర్ 2) సుబ్రహ్మణ్య భారతి
3) వాంఛి అయ్యర్ 4) గాజుల లక్ష్మీనరసు

7. ఆధునిక జాతీయతాభావ పితామహుడిగా ప్రసిద్ధిగాంచిన వ్యక్తి ఎవరు?
1) గాంధీజీ 2) స్వామి దయానంద
3) స్వామి వివేకానంద 4) దాదాభాయ్ నౌరోజీ

8. 'ఇల్బర్ట్ బిల్లు భారతీయులకు నేర్పిన గుణపాఠాన్ని విద్యావంతులైన భారతీయులెవరూ మర్చిపోరు' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) క్రిస్టోదాస్ పాల్ 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) దాదాభాయ్ నౌరోజీ 4) థాంప్సన్ గారెట్

9. 1883 లో కలకత్తాలో ఇండియన్ నేషనల్ కాన్ఫరెన్స్ నిర్వహించింది ఎవరు?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) గోపాలకృష్ణ గోఖలే
3) సురేంద్రనాథ్ బెనర్జీ 4) పండిత అయోధ్యానాథ్

10. భారత జాతీయ కాంగ్రెస్‌కు సంబంధించి సరికానిది?
1) రక్షక కవాట సిద్ధాంతాన్ని అమలు చేయడానికి హ్యూమ్ కాంగ్రెస్‌ను స్థాపించారు.
2) కాంగ్రెస్‌ను అల్ప సంఖ్యాక వర్గాల సంస్థగా విలియం వెడ్డర్‌బర్న్ వ్యాఖ్యానించారు.
3) కాంగ్రెస్ అంతాన్ని చూడటమే తన ధ్యేయం అని లార్డ్ కర్జన్ వ్యాఖ్యానించారు.
4) భారత జాతీయ కాంగ్రెస్ తొలి కార్యదర్శిగా ఎ.ఒ. హ్యూమ్ వ్యవహరించారు.

11. తొలి జాతీయ కాంగ్రెస్ సమావేశానికి హాజరైన సభ్యుల సంఖ్య?
1) 76 2) 78 3) 72 4) 79

12. భారత జాతీయ కాంగ్రెస్ చరిత్ర పుస్తక రచయిత?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) డబ్ల్యు.సి. బెనర్జీ
3) భోగరాజు పట్టాభి సీతారామయ్య
4) విలియం వెడ్డర్‌బర్న్

13. కింది అంశాలను జతపరచండి.
I) జార్జి యూలె A) మద్రాస్
II) బద్రుద్దీన్ త్యాబ్జీ B) అలహాబాద్
III) సరోజినీ నాయుడు C) నాగ్‌పూర్
IV) పి. ఆనందాచార్యులు D) కాన్పూర్
1) I-A, II-B, III-C, IV-D
2) I-B, II-A, III-D, IV-C
3) I-B, II-A, III-C, IV-D
4) I-D, II-B, III-A, IV-C

✪ వందేమాతర ఉద్యమానికి సంబంధించి కిందివాటిలో సరైన అంశం ఏది?
ఎ) ఆంధ్రాలో కాకినాడ బాంబు కేసు సంఘటన జరిగింది.
బి) తమిళనాడులో చిదంబరం పిళ్లై స్వదేశీ స్టీమ్ నావిగేషన్ కంపెనీని స్థాపించారు.
సి) ఆంధ్రాలో బిపిన్ చంద్రపాల్ ఉద్యమాన్ని ప్రచారం చేశారు.
డి) పి.సి. రే బెంగాల్ స్వదేశీ కెమికల్ స్టోర్స్ స్థాపించారు.
1) ఎ, బి సరైనవి 2) బి, సి సరైనవి
3) బి, సి, డి సరైనవి 4) అన్నీ సరైనవి
జవాబు: 3

ప్రతిభ

'దేశ భక్తుల్లో రాజు'గా పేరుగాంచింది...?



- రచయిత
బి. నాగరాజు
అసిస్టెంట్ ప్రొఫెసర్

14. 'ఇండియా' అనే పత్రికను ప్రారంభించింది ఎవరు?
1) విలియం వెడ్డర్‌బర్న్ 2) జార్జి యూలె
3) దాదాభాయ్ నౌరోజీ 4) చార్లెస్ బ్రాడ్లా

15. 1924 లో గాంధీజీ అధ్యక్షత వహించిన కాంగ్రెస్ సమావేశం ఏది?
1) వార్ధా 2) గయ 3) కలకత్తా 4) బెల్గాం

16. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్నదెవరు?
1) గాంధీజీ 2) నెహ్రూ
3) జె.బి. కృపలానీ
4) భోగరాజు పట్టాభి సీతారామయ్య

17. మితవాద యుగానికి సంబంధించి కిందివాటిలో సరైన అంశం?
1) గోపాలకృష్ణ గోఖలే మితవాద నాయకుడు.
2) ప్రార్థన, విజ్ఞప్తి, నిరసన విధానాలు అనుసరించారు.
3) వెల్బీ కమిషన్‌ను నియమించారు.
4) రొట్టె కోసం పోరాడిన మితవాదులు రాళ్లు కూడా సంపాదించ లేకపోయారని తిలక్ విమర్శించారు.

18. బ్రిటిష్ పాలనను భారతదేశం మీద నిరంతరం సాగుతున్న విదేశీ దండయాత్రగా వ్యాఖ్యానించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) బాలగంగాధర తిలక్
3) లాలాలజపతిరాయ్ 4) బిపిన్ చంద్రపాల్

19. వాయిస్ ఆఫ్ ఇండియా పత్రికను, భారత తంతి సమాచార సంఘాన్ని స్థాపించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) ఎ.ఒ. హ్యూమ్
3) గోపాలకృష్ణ గోఖలే 4) ఆర్.సి. దత్

20. భారత జాతీయ కాంగ్రెస్‌కు ఆ పేరు సూచించింది ఎవరు?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) డబ్ల్యు.సి. బెనర్జీ
3) దాదాభాయ్ నౌరోజీ 4) గోపాలకృష్ణ గోఖలే

21. బ్రిటన్ పార్లమెంటుకు ఎన్నికైన తొలి భారతీయుడిగా పేరొందిన దాదాభాయ్ నౌరోజీ ఏ నియోజకవర్గం నుంచి గెలిచారు?
1) సెంట్రల్ ప్రావిన్సెస్ 2) సెంట్రల్ ప్రిన్స్‌బరి
3) సెంట్రల్ బ్రిస్టల్ 4) ఏదీకాదు

22. 'స్వదేశీ' అనే పదాన్ని తొలిసారిగా తీర్మానించింది, ప్రతిపాదించింది ఎవరు?
1) అరవిందో ఘోష్ 2) స్వామి వివేకానంద
3) దాదాభాయ్ నౌరోజీ
4) స్వామి దయానంద సరస్వతి

23. 1892 భారత కౌన్సిళ్ల చట్టాన్ని 'బిక్షగాడి జీవితం లాంటిది' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) గోపాలకృష్ణ గోఖలే 4) ఫిరోజ్ షా మెహతా

24. 'ఎ నేషన్ ఇన్ మేకింగ్' అనే గ్రంథ రచయిత ఎవరు?
1) సురేంద్రనాథ్ బెనర్జీ 2) బిపిన్ చంద్రపాల్
3) లాలాలజపతిరాయ్ 4) దాదాభాయ్ నౌరోజీ

25. మహారాష్ట్ర సోక్రటీస్‌గా బిరుదు పొందిన వ్యక్తి ఎవరు?
1) నానా ఫడ్నవీస్ 2) తిలక్
3) ఫిరోజ్ షా మెహతా 4) గోపాలకృష్ణ గోఖలే

26. రాజద్రోహ నేరంపై అరెస్ట్ అయిన తొలి భారతీయుడు ఎవరు?
1) తిలక్ 2) లాలాలజపతిరాయ్
3) భగత్‌సింగ్ 4) చంద్రశేఖర్ ఆజాద్



27. 1905 లో 'సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ' అనే సంస్థను స్థాపించింది ఎవరు?
1) గోపాలకృష్ణ గోఖలే 2) తిలక్
3) భగత్‌సింగ్ 4) సురేంద్రనాథ్ బెనర్జీ

28. గోపాలకృష్ణ గోఖలేను 'భారతదేశపు వజ్రం'గా పేర్కొన్నది ఎవరు?
1) గాంధీజీ 2) తిలక్
3) దాదాభాయ్ నౌరోజీ 4) కె.ఎం. పణిక్కర్

29. 1905 లో అతివాదం తలెత్తడానికి కారణం కాని అంతర్జాతీయ సంఘటన ఏది?
1) ఇటలీ అబిసీనియా చేతిలో ఓడిపోవడం
2) రష్యా జపాన్ చేతిలో ఓడిపోవడం
3) రష్యాలో శూన్యవాదం తలెత్తడం
4) 1905 లో కర్జన్ బెంగాల్ విభజన చేయడం

30. 1858 విక్టోరియా మహారాణి ప్రకటనను భారతదేశంలో మానవ హక్కుల మాగ్నా కార్టాగా పేర్కొన్నది ఎవరు?
1) ఫిరోజ్ షా మెహతా 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) గోపాలకృష్ణ గోఖలే 4) దాదాభాయ్ నౌరోజీ

31. 'దేశ భక్తుల్లో రాజు'గా పేరొందిన జాతీయ నాయకుడు ఎవరు?
1) తిలక్ 2) లాలాలజపతిరాయ్
3) బిపిన్ చంద్రపాల్ 4) భగత్‌సింగ్

32. అమెరికా నుంచి హోంరూల్ ఉద్యమాన్ని నడిపిన నాయకుడు ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) బాలగంగాధర తిలక్
3) బిపిన్ చంద్రపాల్ 4) దర్శి చెంచయ్య

33. 1906 లో కలకత్తాలో శివాజీ ఉత్సవాలను రాజకీయ పండుగగా నిర్వహించిన వ్యక్తి ఎవరు?
1) బిపిన్ చంద్రపాల్ 2) అరవిందో ఘోష్
3) బాలగంగాధర తిలక్ 4) ఎవరూ కాదు

34. వందేమాతరం (ఉర్దూ), పీపుల్ (ఆంగ్లం) పత్రికలను నిర్వహించింది ఎవరు?
1) బాలగంగాధర తిలక్ 2) బిపిన్ చంద్రపాల్
3) లాలాలజపతిరాయ్ 4) శిశిర్‌కుమార్ ఘోష్

35. భారతదేశ పారిశ్రామికాభివృద్ధికి 'పైసా ఫండ్' ఏర్పాటు చేసింది ఎవరు?
1) బాలగంగాధర తిలక్ 2) గోఖలే
3) లాలాలజపతిరాయ్ 4) సుభాష్ చంద్రబోస్

36. మాజినీ (ఇటలీ)ని తన రాజకీయ గురువుగా పేర్కొన్న అతివాద నాయకుడు ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) బిపిన్ చంద్రపాల్
3) తిలక్ 4) లాలా హరదయాళ్

37. 'మనపై పడే ప్రతీ దెబ్బ ఆంగ్లేయులు స్వయంగా నిర్మించుకుంటున్న శవపేటికలోకి దిగుతున్న ఒక్కొక్క మేకు' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) ఆంధ్ర కేసరి 2) పంజాబ్ కేసరి
3) మైసూర్ పులి 4) లోకమాన్య

38. సర్వెంట్స్ ఆఫ్ పీపుల్ సొసైటీని 1921 లో స్థాపించిన నాయకుడు ఎవరు?
1) మదన్ మోహన్ మాలవీయ
2) లాలాలజపతిరాయ్
3) అరవిందో ఘోష్ 4) గోపాలకృష్ణ గోఖలే

39. న్యూ ఇండియా అనే ఆంగ్ల వార పత్రికను స్థాపించింది ఎవరు?
1) అనిబిసెంట్ 2) బిపిన్ చంద్రపాల్
3) అరవిందో ఘోష్ 4) అంబేడ్కర్

40. పాండిచ్చేరి యోగిగా పేరొందిన అతివాది ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) బాలగంగాధర తిలక్

41. వందేమాతర ఉద్యమ కాలంలో 'అమర్‌సోనార్ బంగ్లా' గీతాన్ని రచించింది ఎవరు?
1) బంకించంద్ర ఛటర్జీ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) లాలాలజపతిరాయ్

42. ఇండియన్ నేషనలిజం అనే గ్రంథ రచయిత ఎవరు?
1) తిలక్ 2) అరవిందుడు
3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) బిపిన్ చంద్రపాల్

43. వందేమాతర ఉద్యమ కాలంలో నెలకొల్పిన బెంగాల్ జాతీయ కళాశాల తొలి ప్రిన్సిపాల్ ఎవరు?
1) సుభాష్ చంద్రబోస్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) రాస్‌బిహారీ బోస్

44. ఏ రోజును జాతీయ సంతాప దినంగా పాటిస్తారు?
1) 1905 అక్టోబరు 6 2) 1905 అక్టోబరు 16
3) 1919 ఏప్రిల్ 6 4) 1909 ఏప్రిల్ 16

45. భారతదేశంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1853 2) 1883 3) 1886 4) 1892

46. భారత జాతీయ కాంగ్రెస్ తొలి నామం?
1) ఇండియన్ యూనియన్
2) ఇండియన్ అసోసియేషన్
3) ఇండియన్ నేషనల్ యూనియన్
4) ఇండియన్ నేషనల్ లీగ్

47. 1909 నాటి అలీపూర్ బాంబు కేసులో అరెస్టయిన అరవిందో ఘోష్‌ను నిర్దోషిగా నిరూపించింది ఎవరు?
1) చిత్తరంజన్ దాస్ 2) మోతీలాల్ నెహ్రూ
3) జవహర్‌లాల్ నెహ్రూ 4) తేజ్‌బహదూర్ సప్రూ

48. ది లైఫ్ డివైన్, సావిత్రి గ్రంథాలను రచించింది ఎవరు?
1) అరవిందుడు 2) రవీంద్రుడు
3) తిలక్ 4) సుబ్రహ్మణ్య భారతి

49. ఢిల్లీలో స్వదేశీ/ వందేమాతర ఉద్యమానికి నాయకత్వం వహించిన వ్యక్తి ఎవరు?
1) తిలక్ 2) జోగేష్ చంద్ర ఛటర్జీ
3) సయ్యద్ హైదర్‌రజా 4) మోతీలాల్ నెహ్రూ

50. 1905 జులై 19 న బెంగాల్ విభజన జరిగింది. ఇది ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది
1) 1905 అక్టోబరు 16 2) 1906 అక్టోబరు 16
3) 1905 ఏప్రిల్ 6 4) 1906 ఏప్రిల్ 6

51. 1905 లో బెనారస్‌లో జరిగిన మొట్టమొదటి భారత పరిశ్రమల సమావేశానికి అధ్యక్షత వహించింది ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) ఎన్.ఎం. లోఖాండే
3) రమేష్‌చంద్ర దత్ 4) దాదాభాయ్ నౌరోజీ

జవాబులు

1-2	10-2	19-2	28-2	37-2	46-3
2-1	11-3	20-3	29-4	38-2	47-1
3-4	12-3	21-2	30-2	39-2	48-1
4-2	13-2	22-3	31-1	40-3	49-3
5-2	14-3	23-4	32-1	41-2	50-1
6-1	15-4	24-1	33-3	42-4	51-3.
7-3	16-3	25-4	34-3	43-3	
8-4	17-4	26-1	35-1	44-2	
9-3	18-1	27-1	36-1	45-3	

- Reddi Guruswamy

Q: Sir, I want to improve myself in good English. Please tell me the essay writing skill (is there any tricks).

A: First, plan your essay. That is, write down all the points you wish to include in your essay. Look at all the points carefully. If you find two or more points of the same kind, put them all together at one place, and renumber all the points. Then prepare a rough copy of the essay you want.

★ **Remember:** It should begin with an introduction of the topic. Suppose you are writing an essay on 'Corruption in India'. You begin with the definition of corruption, write how many forms of corruption can be there. In the next paragraph, explain each form of corruption. Then in the next para, write about the type of corruption that is most prevalent in India. In each paragraph, give specific examples of corruption of each type in India. Discuss them thoroughly. Then in the next paragraph, suggest the ways and means of eradicating corruption in India. Mention further, how long it will take to root out corruption in India. The last para is the concluding para, where you summarize the points you have discussed in detail. This is how you go about writing an essay. It, however, needs a lot of practice.

Pillalamarri Ashok

Q: Sir, where should we use "due to, owing to, because of"?

A: In the present-day English, you can use all of them anywhere you like, including at the beginning of a sentence.

Eg: Due to heavy rain, the college has been closed = Owing to heavy rain the college has been closed = Because of heavy rain, the college has been closed.

ప్రతిభ SPOKEN ENGLISH 954

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to: pratibhadesk@eenadu.net



Writer

- M. Suresan

I would rather die than...



- T. Parshuram, Karimnagar

Q: Sir, kindly explain about would and over. I can't understand both of them how to use.

A: Please note that explain is not followed by about. It is just 'explain'.

Uses of would:

1) In indirect speech, mostly would is used as the past form of will.

Eg: He said, 'I will come'. Indirect speech: He said that he would come.

2) 'Would' in the question form expresses a formal and polite request (విన్నపం).

Eg: Would you lend me your pen please?

3) 'Would' is sometimes used with the meaning of wish (కోరిక).

Eg: I would he were here now. (= I wish he were....).

4) 'Would' sometimes expresses a preference (ఒకదానికంటే ఇంకొకదాన్ని ఎక్కువ ఇష్టపడటం).

Eg: I would rather die than tell a lie.

5) 'Would' is used for unreal situations (ప్రస్తుతం అసాధ్యమైనవి).

Eg: I would like to visit America. (not possible right now).

6) It expresses an improbable (ఇప్పుడు జరగని) condition:

Eg: If he came here now, I would be happy. (No chance of his coming here now, and no chance of my feeling happy)

7) 'Would' with 'not' means refusal to do something.

Eg: I would never do that in my life (ఎప్పటికీ చేయను).

- Sanjeev Naddunuri

Q: Sir please say in English -
వాళ్లు మా అందరినీ ఔట్ చేశారు.

A: They got / had all of us out.

'స్పోకెన్ ఇంగ్లిష్' పాత సంచికల కోసం చూడండి..

www.eenadupratibha.net

- Eswar

Q: Sir can we use 'as' after words like elected, considered, called and, appointed?

Ex: Eswar was appointed as CEO.

A: Usually 'as' is not used after, appoint, call, consider, elect and promote. However, nowadays, as is being used after 'appoint, elect and promote'. Strictly speaking it is wrong. The proper sentence is, 'Eswar was appointed CEO'.

Q: Sir can we use gerund after verbs like enjoy, admit, deny, stop, appreciate, regret, avoid and consider?

A: Enjoy, admit, deny and stop - these verbs are usually followed by either a noun or an '-ing' form (gerund).

Eg: I enjoyed the trip (noun).

★ I enjoyed spending (gerund) time with my friend. So is the case with admit, deny and stop.

Eg: a) He admitted his mistake (noun) / He admitted committing (gerund) the crime.

b) He denied participation (noun) in the party. He denied participating (gerund) in the crime. Sometimes 'deny' is followed by a clause beginning with 'that'.

Eg: He denied that he had stolen the book.

c) He has stopped his morning walks (noun). He has stopped taking (gerund) walking in the mornings.

★ Same is the case with appreciate, regret, avoid, and consider.



- Ashok Pyarasani

Q: Sir, why don't we use " to" in this sentence I am going to home?

A: That is a matter of usage (వాడుక). Usage is more powerful than grammar. Not using 'to' before home is a matter of usage.

Should conveys an...

- Madhusudhan, Chintalapudi

Q: Sir, please let me know the difference between similar and identical. How to use them?

A: If two or more things resemble one another in shape, and not necessarily in size, they are similar. Identical means being similar and of the same size exactly. If a child is similar to either of its parents, it resembles them, but they may not be the same size. Identical means that they are the same appearance, and the same size.

Q: Sir, please explain the following
1) How to use should and could?
2) What is the difference between urge and ask?

A: 1) Should is used i) as the future from the past (direct speech 'shall' becomes 'should' in indirect speech, sometimes would), especially in indirect speech, ii) it conveys an order/ duty/ necessity.

Eg: a) You should do it immediately (Order).

b) I should be at office by 10 (Duty).

c) I should be at the station by 10, or I will miss the train (Necessity).

d) It conveys probability too. **Eg:** He should be knowing about it (probably he knows about it).

✪ ***COULD*** is i) the past form of can. It means being able to do something in the past.

Eg: He could help me (He had the ability to help me. (But he might or might not have helped me).

Eg: I thought that he could help me.

ii) It is used in indirect speech too, in place of can.

Eg: He said, 'I think he can help her'. **Indirect speech:** He said that he could help her.

iii) 'Could' expresses for probability.

Eg: He could be dangerous (= it is probable that he will cause danger).

iv) 'Could' in the question form expresses the politest form of request.

Eg: Could you please help me?

2) Urge = Ask very strongly. 'Urge' means encourage too. 'Ask' means simply telling somebody to do something.

Vocabulary

1. Appropriate = proper/ suitable (సరైన).

Eg: The title is appropriate for the movie

✪ Appropriate X Improper/ inappropriate (అనుచితమైన).

Eg: His behaviour at the dinner was very inappropriate.

2. Discriminate = a) recognize the difference between (తేడా కనిపెట్టడం).

Eg: Pets can discriminate between their owners and others.

b) Treat people unjustly on the basis of their religion, sex etc. (మతం, లింగ భేదం లాంటి అంశాలను బట్టి వివక్ష చూపించడం).

Eg: Present employment policies still discriminate against women.


✪ Discriminate X Impartiality/ justice. (నిష్పక్షపాతం/ న్యాయం)

3. Tenant = A person who takes land on lease or a house for rent (కౌలుదారుడు/ అద్దెకున్నవాళ్లు).

Eg: The tenant of the house is refusing to vacate the house.

✪ Tenant X Landlord / owner. (భూస్వామి/ సొంతదారు)

4. Sensible = Wise. (తెలివైన)



Eg: Her decision not to marry him is a sensible one.

✪ Sensible X Foolish.

Eg: His decision to give up the job is foolish.

5. Prestigious = Causing respect and admiration / having high status (ప్రతిష్టాత్మకమైన)

Eg: My friend holds a prestigious post in the government.

✪ Prestigious X insignificant (ప్రాముఖ్యం లేని, / modesty (నిరాడంబరత/ తక్కువైన).

Eg: His earnings are insignificant.

సాధనలేకుండా విజయాన్ని కోరుకోవడం, ఎండమావిలో నీటికై ఆశించడమే
– గాంధీజీ

హాయ్! బుజ్జీ!!

జతను పట్టుకోండి

ఇక్కడున్న తెలుగు పదాల జంట పదాల్ని గడుల్లో రాయగలరా?

1. ఇరుగూ
2. తాడో
3. చదువూ
4. ఊరూ
5. అందం
6. చీకూ

- ఎ. శోభాదేవి, హైదరాబాద్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

● Prison = చెరసాల ● ఆది = మొదలు

నవ్వుల జల్లులు!

టీచర్: రవీ! ఒక నోట్‌బుక్‌లో చేతి రాత బాగుంది. మరో దాంట్లో అక్షరాలన్నీ అర్థం కాకుండా ఉన్నాయేం?
రవి: మా అన్న కన్నా మా అక్క బాగా రాస్తుంది టీచర్!
- పి.వి.రమణకుమార్, చిలకలూరిపేట

బిట్టు: నాకు వంద రూపాయలు దొరికాయోచ్...
చింటు: ఆ వంద నాదే...
బిట్టు: నాకు దొరికింది రెండు యాభై రూపాయల నోట్లు...
చింటు: అవునా! నా నోటు కింద పడినప్పుడు రెండు ముక్కలై ఉంటుందిరా!
- బి.రామారావు, నిజామాబాద్

అక్షరాలా బొమ్మ



చిలిపి ప్రశ్న

బస్సులో టిక్కెట్టు లేకుండా ప్రయాణించేదెవరు?
- వాడపర్తి, నవచరణ్ రాయుడు, గొల్లలవలస

ఏమిటిది?

ЯOOD

పదాల అమరికను బట్టి వచ్చే పదబంధాన్ని కనిపెట్టగలరా?

ఇటలీ

విదేశం... విశేషం!

అందమైన నగరాలూ... నోరూరించే పిజ్జాలూ!



పిజ్జాలంటే మనకెంతో ఇష్టం కదా! మరి పిజ్జాలు ఎక్కడ పుట్టాయో తెలుసా? ఇటలీలో. అంతేకాదు ఇటలీలో మరెన్నో ప్రత్యేకతలున్నాయి. అవేంటో చదివేద్దాం రండి!

దేశం: ఇటలీ
రాజధాని: రోమ్
జనాభా: 6,05,99,936
విస్తీర్ణం: 3,01,338 చదరపు కిలోమీటర్లు
భాష: ఇటాలియన్
కరెన్సీ: యూరో



■ ఇటలీ... ఐరోపాలోని ఓ ప్రముఖ దేశం. మధ్యధరా సముద్రపు మధ్యభాగంలో ఉంటుందిది. ఫ్రాన్స్, స్విట్జర్లాండ్, ఆస్ట్రియా, స్లొవేనియా, సాన్ మారినో, వాటికన్ సిటీ దేశాల సరిహద్దుల్ని పంచుకుంటుందీ దేశం.

■ ఇటలీ అనేపేరు ఇటాలియా నుంచి వచ్చింది. దీనర్థం 'పశువుల నేల'.



జెండా: ఆకుపచ్చ రంగు దేశంలోని మైదానాలకు, పర్వతాలకు గుర్తు. తెలుపు ఆల్ప్ పర్వతాలపై ఉన్న పొగ మంచుకూ ఎరుపు రంగు ఇటాలియన్ స్వాతంత్ర్య పోరాటాలకు సూచికలు.







■ రోమ్, నప్లెస్, మిలాన్ ఈ దేశంలోని అందమైన నగరాలు. పీసా, వెనిస్ అందమైన నగరాలకు పెట్టింది పేరు. ఇక్కడి 'లీనింగ్ టవర్ ఆఫ్ పీసా' గొప్ప పర్యాటక ప్రాంతం.

■ ఈ దేశ రాజధాని రోమ్ నగరాన్ని క్రీస్తు పూర్వం 753లో కనుగొన్నారు.

■ దీనికి 'బెల్ పెసె' అని పేరు. దీనర్థం అందమైన దేశం.

■ ఇటలీ మొత్తంలో మూడు వేలకుపైగా మ్యూజియాలుంటాయి.

■ ఇక్కడ ఎలివేటర్ల సంఖ్య చాలా ఎక్కువ. అందుకే అత్యధికంగా ఎలివేటర్లు ఉన్న దేశంగా గిన్నిస్ రికార్డు ఉంది.

■ ప్రపంచం మొత్తంలో ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ల సంఖ్య ఇక్కడే ఎక్కువ.

■ ఈ దేశంలో 17 సంఖ్యను దురదృష్ట సంఖ్యగా భావిస్తారు. అందుకే హోటళ్లలో, పెద్ద భవంతుల్లో ఈ నెంబరు కనిపించదు.

■ వెనిస్‌లో దాదాపు 400 పాదచారుల వంతెనలున్నాయి.

■ ప్రపంచంలోనే పురాతనమైన విశ్వవిద్యాలయాల్లో ఒకటైన రోమ్ విశ్వవిద్యాలయాన్ని 1303లో ఏర్పాటు చేశారు.

■ మనకు జ్వరం వచ్చినప్పుడు పరీక్షించే 'థర్మామీటర్' తెలుసుగా. ఆ పరికరాన్ని కనిపెట్టింది ఈ దేశానికి చెందినవారే. దీంతో పాటు పియానో, వయోలిన్, టెలిఫోన్ వంటివీ కనిపెట్టారు.

■ పర్యాటకులు ఎక్కువగా సందర్శించే దేశాల్లో ఇటలీ అయిదో దేశం. ఏటా అయిదు కోట్ల మంది సందర్శిస్తారు.

■ ఇక్కడి 'లాట్స్‌చ్‌బెర్గ్ బెసె టన్నెల్' ప్రపంచంలోనే పొడవైన సొరంగాల్లో ఒకటి. స్విట్జర్లాండ్, ఇటలీలను కలుపుతూ ఉంటుంది. దీని నిర్మాణానికే దాదాపు 17 ఏళ్ల సమయం పట్టిందట.


■ దేశం మొత్తంలో ఐదు భాగాల్లో నాలుగో వంతు పర్వతాలే ఉంటాయి. ప్రఖ్యాత ఆల్ప్ పర్వత శ్రేణి ఆస్ట్రియా నుంచి ఇటలీ మీదుగా వ్యాపించి ఉంది.

మేధావుల మెదడు పెద్దదా?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: సామాన్యులకన్నా మేధావుల మెదడు బరువుగా ఉంటుందా?
- సీఏ పద్మనాభరావు, విజయనగరం

జవాబు: మెదడు బరువు, పరిమాణం మాత్రమే మేధావులవడానికి కారణమని చెప్పలేం. దీని పరిమాణం ఎక్కువగా ఉన్న డాల్ఫిన్లు, తిమింగలాలు చాలా తెలివిగలవి. కాని మెదడు పరిమాణం తక్కువగా ఉండే కాకులూ తెలివైనవే. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ వంటి మేధావుల మెదడు పరిమాణాన్ని కొలిచారు. కాని వారి మెదడు పరిమాణం, బరువుకు; వారి తెలివికి ఎలాంటి సంబంధం కనిపించలేదు. ఒక అధ్యయనంలో ఐన్‌స్టీన్ మెదడులో మామూలుగా ఉండాల్సిన వాటికన్నా గ్లియల్ సెల్స్ ఎక్కువగా ఉన్నాయని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. మెదడులో నాడీ కణాలకన్నా ఈ గ్లియల్ సెల్స్ 90శాతం ఎక్కువగా ఉంటాయి. ఈ కణాలు ఒక వ్యక్తి మేధాసంపత్తికి, ఊహా శక్తికి మూలాలు.



ఇవి నాడీకణాలకు ఆధారంగా ఉంటాయి. వాటికి రక్షణ కల్పిస్తాయి. మరికొన్ని అధ్యయనాల వల్ల తెలిసిందేమంటే మేధావులకు నాడీ సంబంధ అనుసంధానాలు చాలా పొడవుగా, మెదడులోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చాలా దూరంలో కలిపి ఉంటాయి. కానీ మెదడుకు సంబంధించిన ఏ ఒక్క ధర్మం వల్లనో వారు తెలివైనవారయ్యారన్న విషయం ఇంత వరకు తేలలేదు. నిరంతర కృషి, పట్టుదల, కష్టపడి పనిచేసేతత్వం కూడా ఒక వ్యక్తి యొక్క మేధా సంపత్తిని నిర్ధరిస్తాయి. వాటి కోసం బరువైన పెద్ద మెదడు ఉండాల్సిన అవసరం లేదు.
- ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్

జవాబులు: **జతను పట్టుకోండి:** 1. పొరుగూ 2. పేడో 3. సంధ్యా 4. వాడా 5. చందం 6. చింతా **ఏమిటిది:** Back door **చిలిపిప్రశ్న:** డ్రైవరు, కండక్టరు!



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు

'భూకబ్జాదారులను వదిలేద్దాం' అనే ఆలోచన వద్దు

కాశినాయన న్యూస్‌టుడే: అక్కెంగుండ్ల, సావిశెట్టి పొలంలో పేదలకు భూములిచ్చి, భూకబ్జాదారులను వదిలేద్దాం అనే ఆలోచనను రాజంపేట ఆర్డీవో ఉపసంహరించుకోవాలని సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు తెలిపారు. శనివారం మండల కేంద్రం నరసాపురంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు ఆరు బృందాలతో విచారణ చేపట్టారని అందులో కొన్నింటికి పాక్షికంగా సర్వే కూడా చేయించారన్నారు. భూమి గలవారు తమ వద్ద ఉన్న ఆధారాలతో పొలం దగ్గర ఉండాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారన్నారు. ఎవరూ పొలం వద్దకు రావడంలేదని చెప్పారు. గ్రామ స్థాయి రెవెన్యూ అధికారులు ఇష్టం వచ్చిన పేర్లు నమోదు చేసుకున్నారని వాపోయారు. అసైన్‌మెంట్ కమిటీలో పట్టాలు పొందిన వారు పొలంలో చాలా తక్కువ శాతం కనిపిస్తున్నారని తెలిపారు. బినామీ భూస్వాములే ఎక్కువగా కనిపిస్తున్నారని అన్నారు. ఈ విచారణకు వివిధ గ్రామాల ప్రజలు, ప్రజాసంఘాలు పూర్తిగా సహకరిస్తున్నాయని తెలిపారు. ఈ సహకారంతో కచ్చితమైన సర్వే నిర్వహించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్మికసంఘం కార్యదర్శి అన్వేష్, కేవీపీఎస్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

కడపలో ముఖ్యమంత్రి చంద్రబాబు

★ కాసేపు తెదేపా నేతలతో ముచ్చట


★ వెంటనే నంద్యాలకు వెళ్లిన సీఎం

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శనివారం కడప విమానాశ్రయానికి వచ్చారు. నంద్యాల ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రత్యేక విమానంలో తిరుపతి నుంచి కడప నగరానికి సుమారు అరగంట ఆలస్యంగా 10.02 గంటలకు వచ్చారు. ఆయనకు తెలుగుదేశం పార్టీ నాయకులు పుత్తా నర్సింహారెడ్డి, హరిప్రసాద్, పుట్టా సుధాకర్‌యాదవ్, ఆరీఫుల్లా తదితరులు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. వారితో పాటుగా కలెక్టర్ బాబూరావునాయుడు, ఎస్పీ బాబూజీ, కడప ఆర్డీవో చిన్నరాముడు, కడప డీఎస్పీ మాసూంబాషాలు ఉన్నారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులతో ముఖ్యమంత్రి రెండు నిమిషాల పాటు మాట్లాడారు. నాయకులను భుజం తట్టి పలు సూచనలిచ్చారు. అనంతరం 10.16 నిమిషాలకు ప్రత్యేక హెలికాప్టర్‌లో నంద్యాలకు బయలుదేరారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాకను పురస్కరించుకుని భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.



ఎస్పీతో చర్చిస్తున్న పుత్తా నరసింహారెడ్డి, హరిప్రసాద్

ఫొటోగ్రాఫర్ల అవస్థలు: ముఖ్యమంత్రి పర్యటన నిమిత్తం జిల్లా పౌర సంబంధాల అధికారులు కడపలోని అన్ని పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ఫొటోగ్రాఫర్లకు ఆహ్వానం పలికారు. ప్రత్యేక వాహనంలో విమానాశ్రయానికి తీసుకెళ్లారు. అయితే అక్కడ ప్రవేశం కల్పించకపోవడంతో చెట్ల కింద, పుట్టకింద కూర్చోవాల్సి వచ్చింది. అదే సమయంలో ఫొటోగ్రాఫర్లు తలుపు సందుల్లో, గోడ లెక్కి ఫొటోలు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.



తలుపుసందుల్లో చిత్రాలు తీస్తున్న ఫొటోగ్రాఫర్లు

మైనారిటీ విద్యార్థులకు వరం ఉపకార వేతనం

★ ప్రతి విద్యార్థికి ఉపకార వేతనాలు సిద్ధం

★ జిల్లాకు ఇప్పటి వరకు రూ.13 కోట్లు మంజూరు



ఖాదర్ బాషా , జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి

కడప సంక్షేమం, న్యూస్‌టుడే: ముస్లిం, క్రైస్తవ, సిక్కు, బౌద్ధ, జైన, పార్శీ విద్యార్థులకు ఉపకార వేతనాలను అందించటానికి ప్రభుత్వం 2017-18లో తగినన్ని నిధులను విడుదల చేసింది. అల్పసంఖ్యాక వర్గాల వారి అభ్యున్నతి కోసం దాదాపుగా దరఖాస్తు చేసిన ప్రతి విద్యార్థికి ఉపకార వేతనం అందేలా జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల శాఖ చర్యలు చేపట్టింది. అల్పసంఖ్యాక విద్యార్థులకు ఉపకార వేతనాలను చెల్లించటానికి ప్రతి మూడు నెలలకోసారి ప్రభుత్వం నిధులను విడుదల చేస్తుంది. 2017-18 విద్యా సంవత్సరంలో మొదటి త్రైమాసికానికి రూ. 8.91 కోట్లు, రెండో త్రైమాసికంలో రూ.12.81 కోట్లను మైనార్టీ విద్యార్థుల ఉపకార వేతనాల కోసం మంజూరు చేశారు. మైనార్టీ విద్యార్థులు ఉపకార వేతనాలకు దరఖాస్తులు సమర్పించటానికి గల గడువును పెంచినట్లు అధికారులు తెలిపారు.

ఉపకార వేతనాలు పొందటానికి కావాల్సిన అర్హతలు

విద్యార్థి బ్యాంకు పాసు పుస్తకం, స్టడీ సర్టిఫికెట్, ఆధార్ పత్రం, మత ధ్రువీకరణ పత్రం, విద్యార్థి సంరక్షకులు లేక తల్లిదండ్రుల సెల్ నెంబరు, విద్యార్థి ఫొటో, పాఠశాలలో చెల్లించిన ఫీజు రసీదు, నివాస ధ్రువీకరణ పత్రం, విద్యార్హతలకు సంబంధించిన ధ్రువపత్రాలను ఆన్‌లైన్లో అల్పసంఖ్యాక వర్గాల శాఖ సూచించిన వెబ్‌సైటులో అప్‌లోడ్ చేయాలి. ఒకసారి ఈ పత్రాలు అప్‌లోడ్ అయిన తర్వాత వాటిలో తప్పులు ఉన్నట్లు గుర్తించినా సరిదిద్దటం కుదరదు. కాబట్టి అప్‌లోడ్ చేయటానికి ముందే అన్ని పత్రాలను జాగ్రత్తగా పరిశీలించుకోవాలి. కుటుంబ వార్షిక ఆదాయం రూ.2.50 లక్షలకు లోపు ఉండాలి. హెచ్‌టిపిపి //స్కాలర్‌షిప్స్.గావ్.ఇన్ అనే వెబ్‌సైటులో ఆన్‌లైన్లో ఉపకార వేతనాల దరఖాస్తులను అప్‌లోడ్ చేయాలి. అప్‌లోడ్ చేసిన దరఖాస్తుకు జతపరచిన పత్రాల నకళ్లను తీసుకోవాలి. దరఖాస్తుతో బాటు, ఈ నకళ్లను ఆ విద్యార్థులు చదువుతున్న పాఠశాలలో సంబంధిత విభాగానికి చెందిన అధికారులకు అందజేయాలి. జ్ఞానభూమి పోర్టల్ ద్వారా ఉపకార వేతనాల దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఇంకా అల్పసంఖ్యాక సంక్షేమ శాఖలో ప్రారంభించలేదు. కాబట్టి ఈ పాస్ విధానంలోనే మైనార్టీ విద్యార్థులు ఉపకారవేతనాల దరఖాస్తులను ఆన్‌లైన్లో అప్‌లోడ్ చేయాలి.

రూ.22 కోట్ల మేర ఉపకార వేతనాలు

2017-18 విద్యా సంవత్సరంలో తొలి త్రైమాసికానికి విద్యార్థుల ఖాతాలోకి నేరుగా రూ.2.57 కోట్లను జమ చేశారు. ఫీజు రీఎంబర్స్‌మెంటు కింద రూ.6.33 కోట్లను మైనార్టీ విద్యార్థులు చదువుతున్న విద్యా సంస్థలకు ఇచ్చారు. రెండో త్రైమాసికంలో విద్యార్థుల ఖాతాలోకి రూ.2.64 కోట్లు, విద్యా సంస్థల ఖాతాలోకి రూ.10.17 కోట్లు జమ చేశారు. జిల్లావ్యాప్తంగా 2017-18లో 14 వేల మంది మైనార్టీ విద్యార్థులు ఉపకార వేతనాలను పొందుతున్నారు. ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవటం నిరంతర ప్రక్రియ అని దీనికి నిర్ణీత గడువు లేదని మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులు తెలిపారు.

వెంటనే దరఖాస్తు చేసుకోవాలి : 'ఇప్పటి వరకు ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోని మైనార్టీ విద్యార్థులు వెంటనే ఈ పాస్ విధానంలో దరఖాస్తులు పంపండి. గతేడి ఉపకార వేతనాలను పొందిన ఇప్పటి వరకు రెన్యువల్ చేసుకోనివారు రెన్యువల్ చేసుకోవాలి. ఎంటీఎఫ్ (విద్యార్థుల ఖాతాలో జమ చేసే మొత్తం) కింద ఏ నెలకానెల విద్యార్థుల ఖాతాల్లోకి జమ చేస్తాం. దరఖాస్తులు చేయడంలో సందేహాలున్నా, ఉపకార వేతనాలు పొందటంలో సమస్యలు ఉన్నా నేరుగా జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయానికి వచ్చి నివృత్తి చేసుకోవచ్చు'

- ఖాదర్ బాషా, మైనార్టీ సంక్షేమశాఖ జిల్లా అధికారి

వాస్తవాల కోసం అధికారుల పల్లెనిద్ర

అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి ★ కలెక్టర్ బాబూరావు ఉద్బోధ





పల్లెనిద్రపై అధికారులతో సమీక్ష చేస్తున్న కలెక్టర్ బాబూరావు.. హాజరైన అధికారులు, ఆర్డీవోలు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: క్షేత్రస్థాయిలో జరిగే వాస్తవాలను తెలుసుకునేందుకు ప్రజల ఇబ్బందులను గుర్తించేందుకు ప్రతి అధికారి పల్లె నిద్ర చేయాలని జిల్లా కలెక్టర్ బాబూరావు నాయుడు ఆదేశించారు. దీంతో ప్రజలతో మరింతగా మమేకమై వారి అభివృద్ధికి గ్రామాల సమగ్రాభివృద్ధికి చేయూతనిచ్చినవారవుతారన్నారు. కలెక్టర్ కార్యాలయంలోని దృశ్య మాధ్యమ కేంద్రంలో శనివారం సాయంత్రం పల్లె నిద్రపై జిల్లా అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించి చేయాల్సిన పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తొలుత అధికారులంతా గ్రామంలోని అన్ని వీధులను తిరిగి పరిస్థితులపై అవగాహన కల్పించుకోవాలని అనంతరం పలు అంశాలపై ప్రజలకున్న అవగాహన, సంక్షేమ పథకాల తీరుపై పరిశీలించాలన్నారు. ఒక పల్లె నిద్ర వంద దపాలుగా గ్రామాన్ని పరిశీలించిన దానితో సమానమని జిల్లాలోని ఐదు వందల మంది అధికారులున్నారని ఐదు వందల గ్రామాలను పరిశీలిస్తే కచ్చితంగా ఆ గ్రామం అభివృద్ధి సాధిస్తుందని స్పష్టం చేశారు. అనంతరం పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో సీపీవో తిప్పేస్వామి, ఆర్డీవోలు చిన్నరాముడు, వీరబ్రహ్మం, దేవేంద్రరెడ్డి, డీపీవో సుబ్రమణ్యం, ఈడీ రామచంద్రారెడ్డి, జేడీ ఠాగూర్‌నాయక్ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీలక్ష్మి, డీఎస్‌వో విజయరాణి తదితర అధికారులు పాల్గొన్నారు.

దళిత గిరిజనుల కేసులపై సత్వరమే న్యాయం : జిల్లాలోని దళిత గిరిజనుల అట్రాసిటీ కేసులను సత్వరమే పరిష్కరించి బాధితులకు సకాలంలో న్యాయం చేయాలని కలెక్టర్ బాబూరావు సూచించారు. కలెక్టర్ కార్యాలయంలోని దృశ్యమాధ్యమ కేంద్రంలో శనివారం ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి సుమారు 194 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిపై విచారణ చేసి పరిష్కరించాలన్నారు. ఎస్పీ బాబూజీ మాట్లాడుతూ.. శాంతి భద్రతలు ఉన్నప్పుడే సమాజం అందరికీ ఫలాలు అందుతాయని, పోలీసు శాఖ అందుబాటులో ఉండి పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు గన్నెపాటి మల్లేష్, శివారెడ్డి, శ్రీనివాసులు, వేణుగోపాల్‌నాయక్, రామచంద్రుడు జిల్లాలో దళిత గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో జేసీ-2 శివారెడ్డి, ఆర్డీవోలు చిన్నరాముడు, వీరబ్రహ్మం, దేవేంద్రరెడ్డి, జిల్లా అధికారులు సరస్వతి, శ్రీలక్ష్మి, శైలజ, లలితాబాయి, డాక్టర్ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏడు మండలాల్లోనే వర్షం

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలోని ఏడు మండలాల్లో వర్షం కురిసింది. పెండ్లిమర్రిలో 3.2 మిల్లీమీటర్లు, మైలవరంలో 1.4, ముద్దనూరులో 9.2, కొండాపురంలో 15.4, దువ్వూరులో 3.2, రాజుపాలెంలో 5.0, తొండూరులో 2.4 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.

వినాయక చవితికి 50 ప్రత్యేక బస్సు సర్వీసులు

చిన్నచౌకు (కడప, న్యూస్‌టుడే): ఈ నెల 25న జరిగే వినాయక చవితి పండగ కోసం జిల్లా వ్యాప్తంగా ఎనిమిది డిపోల పరిధిలో 50 ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటు చేశామని ఆర్టీసీ డిప్యూటీ సీటీఎం కిశోర్ తెలిపారు. బెంగళూరుకు 30 బస్సులను నడుపుతున్నామని పేర్కొన్నారు. బెంగళూరుతో పాటు విజయవాడ, హైదరాబాదు, చెన్నై తదితర ప్రాంతాలకు కూడా ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపుతామని చెప్పారు. రద్దీ ఎక్కువగా ఉంటే మరిన్ని బస్సు సర్వీసులను ఏర్పాటు చేస్తామన్నారు. ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కల్పించామన్నారు. జిల్లా వ్యాప్తంగా బియ్యం కార్డులు ఉన్న వారు ఏడు లక్షల మంది ఉన్నారని చెప్పారు. 70 వేల మందికి వనితా కార్డులు ఇవ్వాలనే లక్ష్యం పెట్టుకున్నామని పేర్కొన్నారు. కేవలం వంద రూపాయలు చెల్లిస్తే ప్రయాణంలో నలుగురికి పది శాతం రాయితీ వస్తుందన్నారు. ఎక్స్‌ప్రెస్, తెలుగు-వెలుగు బస్సుల్లో మాత్రమే ప్రయాణించాలన్నారు. జిల్లాలోని అన్ని డిపోలు, ఏజెంట్ల వద్ద లభిస్తాయని చెప్పారు.

రాయచోటిలో బీసీ రాజకీయ సంకల్పయాత్ర

రాయచోటి, న్యూస్‌టుడే: విద్య, రాజకీయ పరంగా వెనుకబడుతున్న బీసీలను ఆదుకుని రాజ్యాంగం కల్పించిన హక్కులు అమలు చేయాలని బీసీ మహాసభ జాతీయ కన్వీనర్ అవ్వారు మల్లికార్జున డిమాండ్ చేశారు. బీసీ రాజకీయ సంకల్పయాత్రలో భాగంగా శనివారం రాయచోటికి చేరింది. స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని బీసీ వర్గాలకు సమకూరాల్సిన రాజకీయ, ఇతర సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. దేశ జనాభాలో 50 శాతం, రాష్ట్ర జనాభాలో 53 శాతం ఉన్న బీసీలకు రాజ్యాంగపరమైన హక్కులు ఉన్నప్పటికీ అమలుకు నోచుకోలేదన్నారు. దీనికి నేటి పాలక ప్రభుత్వాల అస్తవ్యస్త విధానాలే కారణమని ఆయన పేర్కొన్నారు. బీసీల్లో సామాజిక, రాజకీయ చైతన్యం తీసుకువచ్చేందుకే ఈ సంకల్పయాత్రను ప్రారంభించామన్నారు. జనాభా దామాషా పద్ధతిలో ప్రభుత్వాలు అమలు చేయకపోతే పోరాటం ద్వారా సాధించుకుంటామన్నారు. ఎన్నికల సమయంలో పాలకులు బీసీలను మభ్య పెట్టి గంపగుత్తగా ఓట్లు దండుకుంటున్నారని ఆరోపించారు. చట్టసభలలో బీసీలకు రిజర్వేషన్లు ఉండాలన్న ఆకాంక్ష బలపడుతోందన్న విషయాన్ని పార్టీలు గుర్తించాలన్నారు. బీసీల ఐక్యత, ఆత్మగౌరవం, ఆత్మాభిమానమే పెంచి 2019 సార్వత్రిక ఎన్నికలల్లో బీసీలు రాజకీయంగా బలపడేందుకు సమాయత్తం చేస్తామని చెప్పారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ గుణభూషణ్‌రెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో ఓబీసీ సంఘ రాయలసీమ అధ్యక్షుడు జి.కె మునెయ్య, బీసీ మహాసభ రాయచోటి అసెంబ్లీ కన్వీనర్ వీరబల్లి వెంకట్రమణ, కన్వీనర్ నరసింహులు, చేనేత ఐక్యవేదిక రాజంపేట పార్లమెంటు కన్వీనర్ రామాంజులు, రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ తుమ్మగుంజల రామాంజులు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీసీలకు న్యాయం చేయాలని కోరుతున్న బీసీ మహాసభ జాతీయ నాయకులు


గండి అంజన్న దర్శనార్థం తరలివచ్చిన భక్తజనం


స్వామి గర్భగుడిలో బత్తాయిపండ్లతో ప్రత్యేక అలంకరణ


ప్రత్యేక అలంకరణలో పూజలందుకొంటున్న గండి అంజన్న

పవనసుతుడా.. పాహిమాం

- గండిక్షేత్రం జనసంద్రం
- రూ.30 లక్షలు ఆదాయం

వేంపల్లె, చక్రాయపేట, న్యూస్‌టుడే : పవనపుత్రుడా.. . పాహిమాం... పాహిమాం... అంటూ రాయలసీమ నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తజనం ముక్తకంఠంతో వేడుకున్నారు. శ్రావణమాసం చివరి శనివారం సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో గండి అంజన్నను దర్శించుకున్నారు. ఉదయం నుంచి వాతావరణం మేఘాలు కమ్ముకొని చల్లగా ఉండడంతో గండికి భక్తులు వెల్లువలా వచ్చారు. కాలినడకన, ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్లు, జీపులు, బస్సులు, తదితర వాహనాల్లో క్షేత్రానికి తరలివచ్చారు. పాపఘ్ని నదిలో పుణ్యస్నానాలు చేసి, తలనీలాలు, ఇతర మొక్కులు తీర్చుకుని ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్నారు.

బత్తాయిపండ్ల అలంకరణ : గండి ఉత్సవాల్లో ఏదోఒక ప్రత్యేకత ఉండాలని భావించిన అర్చకులు శనివారం స్వామి గర్భగుడిని బత్తాయిపండ్లతో చూడముచ్చటగా అలంకరించారు. ఈ అలంకరణ కోసం తెదేపా జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసులురెడ్డి రూ.లక్ష వితరణగా ఇచ్చారు. అర్చకులు రాజా రమేష్ నేతృత్వంలో బెంగళూరు నుంచి రంగురంగుల పుష్పాలు తెప్పించి బత్తాయిపండ్లతో స్వామి వారి గర్భగుడిని అలంకరించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ వడ్లకుంట రాజారావు, అసిస్టెంట్ కమిషనర్ పట్టెం గురుప్రసాద్, పాలక మండలి సభ్యులు పసుపులేటి బాబు, వెంకటస్వామి, సుబ్బరాయుడు, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి, పట్టెం అశోక్, భాస్కర్, కుళ్లాయప్ప ఉత్సవాలను విజయవంతమయ్యేందుకు సహకరించారు.

వీఐపీ దర్శనానికి తప్పని నిరీక్షణ : శ్రావణమాస ఉత్సవాల ముగింపు రోజు అయిన శనివారం వీఐపీ దర్శనం కోసం క్యూలో నిల్చున్న వారు గంటల తరబడి నిరీక్షించారు. రూ.100 టిక్కెట్ తీసుకున్న భక్తులు 4 గంటలకు పైగా క్యూ లైన్లలో వేచి చూశారు. గతంలో ఎన్నడూ ఈ పరిస్థితి లేదు. పులివెందుల గ్రామీణ సీఐ రామకృష్ణుడు నేతృత్వంలో ఎస్.ఐ.లు చలపతి, నరేంద్రకుమార్, మధుసూదన్‌రెడ్డి విస్తృత బందోబస్తు నిర్వహించారు. శ్రావణమాస ఉత్సవాల సందర్భంగా పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. వేంపల్లె వైపు వచ్చే వాహనాలను వీరన్నగట్టుపల్లె క్రాసు వద్ద, చక్రాయపేట వైపు నుంచి వచ్చే వాహనాలను అద్దాలమర్రి క్రాసు వద్ద ఆపేశారు. అక్కడి నుంచి భక్తులు రెండు కిలో మీటర్ల మేర నడుచుకుంటూ వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.


రాయచోటి : అలంకరణలో ఆంజనేయుడు


అట్లూరు : కొండలో కల్యాణోత్సవాన్ని తిలకిస్తున్న భక్తులు

రూ.30 లక్షల రాబడి

గండి అంజన్న శ్రావణమాస ఉత్సవాల సందర్భంగా టిక్కెట్ల ద్వారా రూ.30 లక్షల మేర ఆలయానికి ఆదాయం సమకూరింది. ఉచిత దర్శనం లేకుండా అన్నింటా టిక్కెట్లే పెట్టడంతో ఆలయానికి పెద్దమొత్తంలో ఆదాయం సమకూరింది. మొదటి రెండు వారాలు కొంత ఆదాయం తక్కువైనా, మూడు, నాలుగు వారాల్లో భక్తుల టిక్కెట్ల ద్వారా రూ.20 లక్షలు మేర ఆదాయం వచ్చింది.

కల్యాణానికి తరలి వచ్చిన భక్తులు

అట్లూరు: పచ్చని చెట్ల మధ్య ఆహ్లాదకరమైన వాతావరణంలో కృష్ణుడు, రుక్మిణిసత్యభామల కళ్యాణానికి గోపాలస్వామి కొండకు భక్తులు బారులు దీరారు. శ్రావణమాసం చివరి శనివారం గోపాలస్వామి కొండలో వైభవంగా కళ్యాణం జరిగింది. ఈ ఉత్సవాలు చూసేందుకు భక్తులు పోటీపడ్డారు. కొండూరు వేణుగోపాల స్వామి ఆలయం నుంచి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుతో ఉత్సవంగా కొండకు తీసుకొచ్చారు. కృష్ణుడు, రుక్మిణిసత్యభామల కళ్యాణానికి ఆలయధర్మ కర్త నందగోపాల్ రెడ్డి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను సమర్పించారు. వేదపండితులు కళ్యాణాన్ని వైభవంగా జరిపారు. ఈ కళ్యాణానికి మహిళలు తలంబ్రాలతో వేసి దీవెనలు అందుకున్నారు. గోపాలస్వామికి వివిధ రకాల మొక్కులపై భక్తులు తలనీలాలు సమర్పించారు. కళ్యాణానికి తరలివచ్చిన భక్తులకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం కొండూరులో ఉత్సవ విగ్రహాలతో ఘనంగా ఊరేగింపు కార్యక్రమం జరిపారు.

దుమ్ము లేపిన ధరణికుమార్

- అర్ధ శతకాలతో రాణించిన జతిన్, శ్రీకర్
- అండర్-16 అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నీ


చిత్తూరు × కృష్ణ జట్ల మధ్య ఆట


158 పరుగులతో రాణించిన ధరణికుమార్


నాలుగు వికెట్లతో రాణించిన సుభాని

కడప క్రీడలు, న్యూస్‌టుడే: అండర్-16 అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా జిల్లా స్థానిక వైఎస్ఆర్ఆర్-ఏసీఏ స్టేడియంలో శనివారం నుంచి ప్రారంభమైన మ్యాచ్‌లో చిత్తూరు, కృష్ణ జట్లు తలపడుతున్నాయి. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ప్రారంభించిన చిత్తూరు జట్టు 105.5 ఓవర్లలో 249 పరుగులకు ఆలౌట్ అయింది. చిత్తూరు జట్టు బ్యాటింగ్‌లో అచ్యుతానంద 24 పరుగులు (2 ఫోర్లు), ధరణికుమార్ 158 పరుగులు (27 ఫోర్లు, 1 సిక్స్) నాటౌట్‌గా నిలిచాడు. కృష్ణ జట్టు బౌలింగ్‌లో సుభాని నాలుగు వికెట్లు, హర్ష, పృథ్వీ, మనాస్ చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన కృష్ణ జట్టు మొదటిరోజు ఆట ముగిసే సమయానికి 3 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా తొమ్మిది పరుగులు చేసింది.

ఆధిక్యం దిశగా తూర్పుగోదావరి : అలాగే కేఎస్ఆర్ఎం మైదానంలో జరుగుతున్న మరో మ్యాచ్‌లో పశ్చిమ గోదావరి మరియు తూర్పుగోదావరి జట్లు ఢీకొంటున్నాయి. టాస్ ఓడి బ్యాటింగ్ ప్రారంభించిన పశ్చిమగోదావరి జట్టు కేవలం 48.2 ఓవర్లలోనే 64 పరుగులకు ఆలౌట్ అయింది. పశ్చిమగోదావరి జట్టులో శశాంక్ ఒక్కడే 33 పరుగులు (5 ఫోర్లు) చేశాడు. తూర్పు గోదావరి జట్టు బౌలింగ్‌లో సందేశ్ 30 పరుగులు ఇచ్చి 4 వికెట్లు, సూర్యచైతన్య 11 పరుగులు ఇచ్చి 2 వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన తూర్పుగోదావరి జట్టు మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 45 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 108 పరుగులు చేసింది. దీంతో మొదటి రోజు తూర్పుగోదావరి జట్టుకి 44 పరుగుల ఆధిక్యం సాధించింది. బ్యాటింగ్‌లో తూర్పుగోదావరి జట్టు సూర్యచైతన్య 46 పరుగులు (7 ఫోర్లు) నాటౌట్, పాండురంగరాజు 26 పరుగులు (6 ఫోర్లు), కునాల్ సింగ్ 20 పరుగులు (3 ఫోర్లు, 1 సిక్స్) చేశారు. పశ్చిమగోదావరి జట్టు బౌలింగ్‌లో సత్యదేవ 21 పరుగులు ఇచ్చి 1 వికెట్, జాన్ రిచర్డ్స్ 12 పరుగులు ఇచ్చి 1 వికెట్ తీశారు.

ఆల్ రౌండ్ ప్రతిభతో అదరగొట్టిన సుభాని : స్థానిక కేవోఆర్ఎం మైదానంలో జరుగుతున్న మరో మ్యాచ్‌లో విశాఖపట్నం మరియు నెల్లూరు జట్లు తలపడుతున్నాయి. టాస్ ఓడి బ్యాటింగ్ ప్రారంభించిన నెల్లూరు జట్టు 68.5 ఓవర్లలో 180 పరుగకు ఆలౌట్ అయింది. నెల్లూరు జట్టు బ్యాటింగ్‌లో జతిన్ భరద్వాజ్ 59 పరుగుల (8 ఫోర్లు), ఫర్హాత్ ఖాదరి 35 (4 ఫోర్లు) పరుగులు, రోహన్ పవన్‌కుమార్ 32 పరుగులతో రాణించారు. విశాఖపట్నం జట్టు బౌలింగ్‌లో శ్రీకర్ సాయిరెడ్డి 57 పరుగులు ఇచ్చి 5 వికెట్లు, భార్గవ్ 49 పరుగులు ఇచ్చి 4 వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన విశాఖపట్నం జట్టు మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 22 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 88 పరుగులు చేసింది. విశాఖపట్నం బ్యాటింగ్‌లో నితీష్ 51 పరుగుల (10 ఫోర్లు, 1 సిక్స్)తో రాణించాడు. నెల్లూరు జట్టు బౌలింగ్‌లో మాధవ్ ఆరు పరుగులు ఇచ్చి ఒక వికెట్, ప్రసాద్ 13 పరుగులు ఇచ్చి ఒక వికెట్ తీశారు.